WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం, డిసెంబర్ 5, 2024 | సంపుటి - 21 | సంచిక 77 | వెల - 7 | పేజీలు -12 + 12


Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

# అక్కడ అసలేం జరుగుతోంది?

## మొన్న మేడారం అడవుల్లో సుడిగాలుల బీభత్సం

## నేడు ములుగు కేంద్ర బిందువుగా భూకంపం

- భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 5.0గా నమోదు
- ప్రకృతి వైపరీత్యమా... మానవ తప్పిదమా
- భయాందోళనలో అటవీ గ్రామాల ప్రజలు




4

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):

దట్టమైన అడవులు.. పక్కనే ప్రవహించే గోదావరినది.. తెలంగాణ-చత్తీస్‌ఘడ్ రాష్ట్రానికి సరిహద్దులో ఉన్న జిల్లా అది.. అయితే గత మూడు మాసాలుగా ఆ జిల్లాలో ఏం జరుగుతుందో అంతుచిక్కని ప్రశ్నగానే మిగిలిపోతుంది. గత కొంత కాలంగా రాష్ట్ర వ్యాప్తంగా సంచలనాలకు కేంద్రబిందువైంది. రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న ములుగు జిల్లా ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. సోషల్ మీడియా నుంచి మొదలు పత్రికలు, న్యూస్ చానల్స్‌లో ఈ జిల్లా గురించే చర్చ జరుగుతోంది. అసలు ఆ జిల్లాలో ఏం జరుగుతుందనే వాదనలు వినిపిస్తున్నాయి. బుధవారం ఉదయం 7.27 గంటల సమయంలో ఒక్కసారిగా భూమి కంపించింది. ములుగు జిల్లా అటవీ ప్రాంతమే కేంద్ర బిందువుగా భూకంపం చోటు చేసుకున్నట్టుగా అధికారులు నిర్ధారించడం సంచలనంగా మారింది. ఈ భూకంపం ప్రభావం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, చత్తీస్‌ఘడ్, మహారాష్ట్రలో కూడా ప్రకంపనలు వచ్చినట్లుగా తెలుస్తోంది. భూకంప తీవ్రత రిక్టర్ స్కేట్ పై 5.0గా నమోదైనట్లుగా ప్రాథమికంగా తెలిసింది.

# రాజకీయ దురుద్దేశంతో ఫిర్యాదు

- నా ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే తప్పుడు కేసులు
- తగిన సాక్ష్యాధారాలు సేకరించకుండానే ఎఫ్ఐఆర్ నమోదు
- హైకోర్టులో హరీశ్‌రావు క్వాష్ పిటిషన్



హైదరాబాద్, డిసెంబర్ 4 (నినాదం):

పంజాగుట్ట పోలీస్? స్టేషన్?లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలంటూ హరీశ్?రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. రాజకీయ దురుద్దేశంతో చేసిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారని, ఈ కేసులో పోలీసులు తదుపరి దర్యాప్తు చేపట్టకుండా, అరెస్ట్ చేయకుండా ఆదేశాలు జారీ చేయాలని పిటిషన్‌లో కోరారు. సిద్దిపేటకు చెందిన చక్రధర్ గౌడ్ పంజాగుట్టలోని నాగార్జున సర్కిల్‌లో కార్యాలయం తీసుకొన్నారు.

## గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీగా దాన కిశోర్

హైదరాబాద్, నినాదం:



రాష్ట్ర గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీగా దాన కిశోర్ నియమితులయ్యారు. ఇప్పటివరకు ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్న బుర్రా వెంకటేశం వీఆర్ఎస్ తీసుకోవడంతో ఖాళీ అయిన స్థానంలో దాన కిశోర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటికే పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శిగా, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీగా కిశోర్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

# అప్పులు దాటి.. అభివృద్ధి బాట..

## ఆర్థిక క్రమశిక్షణకు పెద్దపీట

- తెచ్చిన అప్పులు రూ.52118 కోట్లు
- వడ్డీలు, కిస్తీల చెల్లింపులకు రూ. 64516 కోట్లు
- ప్రతిష్టాత్మక పథకాలకు రూ.61,194 కోట్లు

రూ. కోట్లలో..

| | |
|---|---|
| 1 రైతు భరోసా | 7,625 |
| 2 రైతు రుమాఫీ | 20,617 |
| 3 చేయూత | 11,382 |
| 4 రాజీవ్ ఆరోగ్య శ్రీ | 890 |
| మహాలక్ష్మి 442 కింద 5 LPG సబ్సిడీ | |
| 6 గృహ జ్యోతి (200 యూనిట్ల ఉచిత శక్తి) | 1,234 |
| 7 పవర్ సబ్సిడీ | 11,141 |
| 8 రైతులకు బీమా | 1,514 |
| 9 బియ్యం సబ్సిడీ | 1,647 |
| 10 స్కాలర్‌షిప్‌లు & డైట్ | 1,016 |
| 11 RTC | 1,375 |
| 12 కల్యాణలక్ష్మి / షాదీ ముబారక్ | 2,311 |
| మొత్తం | 61,194 |

> రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దేందుకు తొలి ఏడాది నుంచి ప్రజా ప్రభుత్వం ప్రయత్నాలు మొదలు పెట్టింది. అప్పులతో అతలాకుతలమైన రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు ఆర్థికంగా క్రమశిక్షణను పాటిస్తోంది..

హైదరాబాద్ బ్యూరో, నినాదం:

2014 నుంచి 2023 వరకు పదేండ్లలో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం దాదాపు రూ.7 లక్షల కోట్లు అప్పులు చేసింది. వాటికి చెల్లించాల్సిన వడ్డీలు, కిస్తీలన్నీ కొత్తగా చేపట్టే అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలకు అవరోధాలుగా మారాయి. వాటిని అధిగమించి ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలను అమలు చేసేందుకు ప్రజా ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపింది. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే బీఆర్ఎస్ పదేండ్ల పాలనలోని ఆర్థిక స్థితిగతులపై అసెంబ్లీలోనే శ్వేతపత్రం విడుదల చేశారు.

**ఇష్టారాజ్యంగా అప్పుల జోలికి వెళ్లకుండా..**

గత ప్రభుత్వం చేసినట్లుగా ఇష్టారాజ్యంగా అప్పుల జోలికి వెళ్లకుండా నియంత్రణ పాటించింది. బడ్జెట్ పరిమితులకు లోబడి మార్కెట్ రుణాలు తీసుకొని ప్రణాళిక ప్రణాళికేతర ఖర్చులకు సరిపడేలా సర్దుబాటు విధానం అనుసరించింది.

**ఫస్ట్ తారీఖున జీతాలు**

ప్రభుత్వ ఉద్యోగులకు నెలలో ఎప్పుడు జీతాలు పడుతాయో తెలియని పరిస్థితి నుంచి.. ఫస్ట్ తారీఖున జీతాలు వేసే పద్ధతిని పునరుద్ధరించింది. గత ప్రభుత్వం బకాయి పెట్టిన దాదాపు లక్ష కోట్ల బిల్లులను క్రమపద్ధతిలో చెల్లించే విధానం అనుసరించింది.

2లో..



## తెలంగాణ పునరుజ్జీవమే

# నా లక్ష్యం

## పదేళ్ల పాలనను ప్రజలు బేరీజు వేసుకోవాలి

### ప్రశాంతతపై బీఆర్ఎస్ కుట్రలు

- నిరుద్యోగుల పోరాటాన్ని అపహాస్యం చేశారు
- యువత అభివృద్ధికై ప్రభుత్వ అడుగులు
- ఏడాదిలోనే 54 వేలకు పైగా ఉద్యోగాలు
- యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు
- రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తుకై కాంగ్రెస్ ఆరాటం
- యువ వికాసం సభలో సిఎం రేవంత్ రెడ్డి
- గ్రూప్-4 అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేత

పెద్దపల్లి, డిసెంబర్ 4 (నినాదం):

అన్ని వర్గాల ప్రజలు, నిరుద్యోగులు పోరాడి సాధించుకున్న తెలంగాణను పదేళ్లు పాలించిన స్వార్ధ పాలకులు నాశనం చేశారని, ఆ తెలంగాణ పునరుజ్జీవమే తన లక్ష్యమని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రజలంతా గడచిన పదేళ్ల పాలనను తమ ఏడాది పాలనను బేరీజు వేసుకోవాలని ఆయన కోరారు. ఉద్యోగ నియామకాలే ప్రధాన ధ్యేయంగా నిరుద్యోగులు ప్రాణాలొడ్డి పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకుంటే బిఆర్ఎస్ పాలకులు వారిని అపహాస్యం చేసి పదేండ్ల పాలనలో ఉద్యోగ కల్పన చేయలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగుల అభ్యున్నతికై కాంగ్రెస్ కృషి చేస్తుందని స్పష్టం చేశారు. 2లో..



## హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్

### ఏషియా పసిఫిక్ జోన్లో రెండో సెంటర్

తెలంగాణ ప్రభుత్వం దిగ్గజ సంస్థ గూగుల్ కంపెనీతో కీలక ఒప్పందం చేసుకుంది. తెలంగాణలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు గూగుల్ ముందుకొచ్చింది. దేశంలోనే మొట్టమొదటి గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్‌ని హైదరాబాద్‌లో నెలకొల్పేందుకు గూగుల్ కంపెనీ నిర్ణయం తీసుకుంది.

- తెలంగాణలో పెట్టుబడులకు కుదిరిన ఒప్పందం
- గూగుల్‌తో సీఎం రేవంత్ రెడ్డి కీలక ఒప్పందం
- సీఎం రేవంత్ నివాసంలో కంపెనీ ప్రతినిధి బృందం భేటీ
- డిజిటల్ స్కిల్ డెవలప్‌మెంట్‌లో తెలంగాణ ముందంజ
- గూగుల్ ముందుకు రావటం చాలా ఆనందంగా ఉంది
- ఐటీ, ఐటీ ఇంజనీరింగ్ సర్వీసెస్ హైదరాబాద్ మేటి
- ప్రపంచ వ్యాప్తంగా అభివృద్ధికి కేంద్రంగా హైదరాబాద్
- సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి

2లో..

హైదరాబాద్ బ్యూరో, నినాదం:

హైదరాబాద్ నగరంలో స్థాపించే సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ప్రపంచంలోనే అయిదవది కాగా, ఏషియా పసిఫిక్ జోన్లో టోక్యో తర్వాత ఏర్పాటు చేస్తున్న రెండో సెంటర్ కావడం విశేషం గూగుల్ సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ అనేది ప్రత్యేకమైన అంతర్జాతీయ సైబర్ సెక్యూరిటీ హబ్ . ఈ సేఫ్టీ సెంటర్ అధునాతన భద్రతతో పాటు ఆన్‌లైన్ సేఫ్టీ ఉత్పత్తులను అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

## నిర్మల్ జిల్లా కేంద్రంలో ఏసీబీ దాడులు

### నిర్మల్ జిల్లా కేంద్రంలో ఏసీబీ దాడులు ఏసీబీకి చిక్కిన మరో అధికారి

నిర్మల్, (నినాదం):

ఉమ్మడి అదిలాబాద్ లో ఏసీబీ దాడులు ఉద్యోగులకు కామన్ అయిపోయింది. నిర్మల్ జిల్లా కేంద్రంలోనే ఎన్నో దాడులు జరిగినప్పటికీ ఏ ఒక్క ఉద్యోగి చలనం లేనట్టుగా ఉంది. వరుస దాడులు జరుగుతున్నప్పటికి ఉద్యోగులలో భయం లేకుండా పోయిందని మరొకసారి రుజువైంది. నిర్మల్ జిల్లాలో సరిగ్గా ఏడాది వ్యవధిలో ఏడు ఏసీబీ కేసులు నమోదైన విషయం మరువకముందే బుధవారం మరొక ఎనిమిదో కేసు నమోదు కావడం గమనార్హం.నిర్మల్ జిల్లా కేంద్రంలోని బైల్ బజార్ వద్ద గల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో బుధవారం ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. రూ.7వేలు లంచం తీసుకుంటుండగా మార్కెట్ కమిటీ వ్యవసాయ శాఖ ఏడీ శ్రీనివాస్ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. కొత్త లైసెన్స్ రెన్యువల్ కు పదివేల రూపాయలు లంచం డిమాండ్ చేయగా, ఏడు వేల రూపాయలకు బేరం కుదుర్చుకున్నారని, ఇవాళ రూ.7 వేలను కార్యాలయంలో ఏడీ శ్రీనివాస్ కు బాధితుడు వెంకట్ ఇస్తుండగా ఏసీబీ అధికారులు దాడులు చేసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. నిర్మల్ జిల్లాలో ఏసీబీ అధికారుల వరుస దాడులతో అధికారుల గుండెల్లో దడ పుట్టిస్తుంది.

## నిలువునా మోసం చేసిన రేవంత్

### కేసీఆర్ ఇచ్చిన నోటిఫికేషన్లకు కాంగ్రెస్ పబ్లిసిటీ : మాజీ మంత్రి కేటీఆర్

హైదరాబాద్, నినాదం:

గతంలో కేసీఆర్ ఇచ్చిన నోటిఫికేసన్లను కాంగ్రెస్ ప్రభుత్వం పబ్లిసిటీ చేసుకుంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఏడాది కాలంలో యువతకు లభించింది వికాసం కాదని విలాపమే అని అన్నారు. ఎన్నికల ముందు మాయమాటలు చెప్పి యువతను నిలువునా కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లు తామే ఇచ్చినట్లుగా కాంగ్రెస్ పబ్లిసిటీ చేసుకుంటుందని కేటీఆర్ మండిపడ్డారు.

# వీడిన ఉత్కంఠ..

- మహారాష్ట్ర సీఎంగా దేవేంద్ర ఫడ్నవీస్
- అధికారికంగా ప్రకటించిన మహారాష్ట్ర బీజేపీ చీఫ్
- నేడు సీఎంతో పాటు ఇద్దరు ఉప ముఖ్యమంత్రుల ప్రమాణం



ముంబయి, నినాదం:

మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటుపై గత కొంతకాలంగా నెలకొన్న ప్రతిష్టంభనకు ఎట్టకేలకు తెర పడిరది. మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రిగా బీజేపీ సీనియర్ నేత దేవేంద్ర ఫడణవీస్ గురువారం ప్రమాణస్వీకారం చేయనున్నారు. బుధవారం జరిగిన బీజేపీ కోర్ కమిటీ సమావేశంలో మహారాష్ట్ర సీఎంగా ఫడణవీస్ పేరును ఖరారు చేశారు.

2లో..

# తెలంగాణ పునరుజ్జీవమే నా లక్ష్యం



మొదటిపేజీ తరువాయి

తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి తమ కృషి చేస్తుంటే రాష్ట్ర ప్రశాంతతను దెబ్బతీయడానికి టిఆర్ఎస్ కుట్ర చేస్తున్నదని ఆయన అన్నారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా అభివృద్ధి ఆగే ప్రసక్తే లేదన్నారు. తెలంగాణలో ప్రభుత్వం ఏర్పడిన వెంటనే నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత తమకే దక్కుతుందని స్పష్టం చేశారు. పెద్దపల్లిలో బుధవారం ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా యువ వికాసం సభను నిర్వహించగా ముఖ్యమంత్రి ఈ సభలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా.., కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలపై ప్రత్యేక స్టాల్స్ ను సభ వద్ద ఏర్పాటు చేశారు. ఈ స్టాల్స్ లో ఆపరేషన్ గరుడ, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, డీ.ఈ.ఈ.టి, ఏ.ఎల్.ఈ.ఏ.పి, టాస్క్, ఎన్.ఎస్.ఐ.సి, న్యాక్, టామ్ కామ్, యువజన క్రీడ శాఖ, సింగరేణి సంస్థ ద్వారా కూడా స్టాల్ ఏర్పాటు చేయగా, ముఖ్య మంత్రి పరిశీలించారు. అలాగే రూ. 1024 కోట్ల 90 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ప్రారంభోత్సవాల అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని ఎందరో నిరుద్యోగులు పోరాటం చేసి సాధించుకున్నారని, వారి ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని అవకాశాలను నిరుద్యోగులకు చేరువ చేస్తుందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే 54 వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించామని, అలాగే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి యువకుల్లో వృత్తి నైపుణ్యతను పెంపొందించే చర్యలకు శ్రీకారం చుట్టామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో, ఉద్యోగాల ఊసే లేకుండా పరిపాలించిందని, తాము ఉద్యోగాలు ఇస్తుంటే యువకులను రెచ్చగొట్టేలా బీఆర్ఎస్ వ్యవహరించిందన్నారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి తన ధ్యేయమని, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ.. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. సోషల్ మీడియాలో తమ ప్రభుత్వంపై ఎన్నో దుష్ప్రచారాలు సాగిస్తున్నారని, తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకం వాటికి సమాధానమన్నారు.ఈ కార్యక్రమంలోనే గ్రూప్-4 ద్వారా ఎంపికైన అభ్యర్థులకు యువ వికాసం సభా వేదికపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. కాంగ్రెస్ పాలనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, పదేళ్ల పాలనను.. ఏడాది పాలనను పోల్చి చూడాలని విజ్ఞప్తి చేస్తున్నామని సీఎం రేవంత్ కోరారు. ప్రతిపక్షాల చేస్తున్న విష ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోనే అత్యధికంగా వడ్లు పండిస్తున్న జిల్లా పెద్దపల్లి అని అన్నారు. ఏడాదిలో 55 వేల ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. మోదీ సీఎం, పీఎంగా ఉంటూ గుజరాత్‌లో ఏడాదిలో 55 వేల ఉద్యోగాలు ఇచ్చారా అని ప్రశ్నించారు. ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నియామక పత్రాలు ఇచ్చామని అన్నారు. ఉద్యోగాలపై మాట్లాడాలని మోదీ, కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కు సవాల్ విసిరారు. వడ్లు పండించమని చెప్పామని, అందుకే మద్దతు ధర, బోనస్ ఇస్తున్నామని చెప్పారు.

చాలా ఏళ్ల తర్వాత ఆడబిడ్డల కళ్లలో సంతోషం చూశానని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తామని పేర్కొన్నారు. కోటి మంది ఆడబిడ్డలు ఓటేస్తే మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. శాతవాహన వర్సిటీకి ఇంజినీరింగ్, లా కాలేజీలు మంజూరు చేస్తామని ప్రకటించారు. సీఎం వెంట ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంఛార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటి పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాల్, ప్రభుత్వ విప్ లు ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు రాష్ట్ర స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల చిరకాల వాంఛ నెరవేర్చుకున్నాం

**- ఎమ్మెల్యే విజయ రమణారావు.**

పెద్దపల్లి నియోజకవర్గ ప్రజల చిరకాల వాంఛ నెరవేర్చుకున్నామని ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. యువ వికాస విజయోత్సవ సభ లో

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా మాటడుతూ సిరుల సింగరేణి..వెలుగులు జిమ్ముతున్న ఎన్ టి .పి. సి.. వెలుగులు పంచుతున్న టిటిపి రైతులకు అండగా నిలుస్తున్న ఎరువుల కర్మాగారం..మానేరు నదుల సంగమం..అష్ట దిక్కులా శివలింగాలతో వెలిసిన మంత్రాలయ మంథని.. రాముడు నడియాడిన రామగిరి ఖిల్లా.. ఓదెల మల్లన్న డమరుకం నాదంతో..రైస్ ఇండస్ట్రీ తో అన్నపూర్ణగా ఉన్న పెద్దపల్లి.. రాష్ట్రానికి తాగునీరు సాగునీరు అందిస్తున్న శ్రీపాద ఎల్లంపల్లి.. రాష్ట్రానికే కీలకంగా నిలుస్తుందని పెద్దపల్లి విజయ రమణారావు అన్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 461 కోట్లతో పలు అభివృద్ధి పనులు మంజూరు చేసారు.ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేరుస్తూ పెద్దపల్లి జిల్లాలో ఆర్టీసీ బస్సు డిపో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.దీనికి సంబంధించి బస్టాండ్ సమీపంలో నాలుగు ఎకరాల 31 గుంటల భూమిని ఆర్టీసీకి కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గత సంవత్సర కాలంలో 9 మంది ప్రమాదాలలో చనిపోయారని,

ప్రమాదాల నివారణకు పెద్ద కాల్వల నుంచి అప్పన్న పేట వరకు 4 లైన్ల బైపాస్ రోడ్డు 82 కోట్లతో నిర్మాణం చేపట్టారని తెలిపారు.ప్రజలకు భద్రత మెరుగుపరిచే దిశగా పెద్దపల్లి పట్టణంలో మహిళా పోలీస్ స్టేషన్, రూరల్ పోలీస్ స్టేషన్, ఎలిగేడు మంజూరు చేశామని తెలిపారు.100 కోట్లతో ప్రతిష్టాత్మకంగా ఇండియా సమీకృత విద్యాలయాల నిర్మాణం చేపట్టారని తెలిపారు.

పెద్దపల్లి పట్టణంలో 5 కోట్లతో గ్రంథాలయ భవనం, 5 కోట్లతో ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మాణం,పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఉన్న 50 పడకల ఆసుపత్రిని 51 కోట్లతో 100 పడకలకు అపగ్రేడేషన్ చేశామని తెలిపారు. ఓదెల మండలం రూప్ నారాయణపేట నుంచి జమ్మికుంట వరకు మానేరు నదిపై 80 కోట్లతో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం,25 కోట్లతో కాల్వ శ్రీరాంపూర్ నుంచి పోత్కపల్లి వరకు, 7 కోట్లతో పి.డబ్ల్యూ.డి రోడ్డు నుంచి వెన్నంపల్లి వరకు, 6 కోట్లతో గర్రెపల్లి నుంచి ఎలిగేడు, 12 కోట్లతో సుగ్లంపల్లి నుంచి దూళి కట్ట వరకు రోడ్డు విస్తరణ పనులు చేపడుతామని అన్నారు.

జూలపల్లి మండలంలో హుస్సేన్ మియా వాగుపై ఐదు కోట్లతో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం,గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యం వహించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పనులు పూర్తి చేసి మౌలిక వసతుల కల్పనకు 10 కోట్ల మంజూరు కావడంతో పూర్తి చేస్తామని ఆయన చెప్పారు.20 కోట్లతో పెద్దపల్లి నియోజకవర్గం లోని గ్రామీణ ప్రాంతాల్లో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం,

3 కోట్ల 15 లక్షలతో తహసిల్దార్ కార్యాలయం, జడ్పీ కాంప్లెక్స్ నిర్మాణం,గతంలో నిర్లక్ష్యం వహించిన మున్సిపల్ పురపాలక భవనాన్ని ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పనులు వేగవంతం చేసి నేడు ప్రారంభిస్తున్నామని అన్నారు.

2 కోట్లతో బాలికల జూనియర్ కళాశాల, 3 కోట్ల 25 లక్షలతో కాల్వ శ్రీరాంపూర్ కేజీబీవి అభివృద్ధి,పెద్దపల్లి లో పెరుగుతున్న ట్రాఫిక్ నేపథ్యంలో నూతన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ మంజూరు చేశామని తెలిపారు.



### అభివృద్ధి పనులకు వర్చువల్ గా ఓపెనింగ్

585 కోట్ల 90 లక్షలతో రోడ్లు భవనాల శాఖ ద్వారా పెద్దపల్లి జిల్లాలో 16 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు. 76 కోట్ల 29 లక్షలతో పంచాయతీ రాజ్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన.6 కోట్ల 45 లక్షలతో పెద్దపల్లిలో నిర్మించిన నూతన పురపాలక కార్యాలయం ప్రారంభం. 51 కోట్లతో పెద్దపల్లి ఆసుపత్రి 100 పడకలకు అపగ్రేడేషన్.

26 కోట్లతో రామగుండంలో నర్సింగ్ కళాశాల నిర్మాణం.
2 కోట్ల 45 లక్షలతో గుంజ పడుగులో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం.
22 కోట్లతో మంథనిలో నూతనంగా 50 పడకల ఆసుపత్రి నిర్మాణం.
9 కోట్ల 54 లక్షలతో పెద్దపల్లి జిల్లాలో సబ్ స్టేషన్ నిర్మాణం.
23 కోట్లతో రామగుండం నియోజకవర్గంలో సింగరేణి ద్వారా చేపట్టిన అభివృద్ధి పనుల ప్రారంభం.
100 కోట్లతో పెద్దపల్లిలో యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాల నిర్మాణం.
100 కోట్లతో రామగుండంలో యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాల నిర్మాణం.
5 కోట్ల 25 లక్షలతో పెద్దపల్లిలో బాలికల జూనియర్ కళాశాల. శ్రీరాం పూర్ కేజీబీవి అభివృద్ధి,
9 కోట్ల 97 లక్షలతో గోదావరిఖని లోని పీజీ కళాశాల అకాడమిక్ బ్లాక్ పనులకు శంకుస్థాపన.
7 కోట్లతో రామగిరి ఖిల్లా, మంథని టెంపుల్ సర్క్యూట్ అభివృద్ధి.
పెద్దపల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్. మహిళా పోలీస్ స్టేషన్, రూరల్ పోలీస్ స్టేషన్, ఎలిగేడు పోలీస్ స్టేషన్, పెద్దపల్లి బస్ డిపో మంజూరు.

## రాజకీయ దురుద్దేశంతో ఫిర్యాదు

ఆయన ఇచ్చిన ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఈ నెల 1వ తేదీన పోలీసులు 120(బి), 386, 409,506 సెక్షన్ల కింద, అలాగే రెడ్?విత్?? 34, ఐటీ యాక్ట్? కింద కేసు నమోదు చేశారు.ఈ నేపథ్యంలో పోలీసులు తప్పుడు కేసు నమోదు చేశారని హరీశ్?రావు తన పిటిషన్‌లో పేర్కొన్నారు. గత రెండు దశాబ్దాలుగా రాజకీయంగా కీలకంగా వ్యవహరించడంతోపాటు 2014 నుంచి 2023 వరకు రాష్ట్ర ప్రభుత్వంలో కీలక పాత్ర పోషించారని పిటిషనర్ తరఫు న్యాయవాది పిటిషన్‌లో పేర్కొన్నారు. రాజకీయ కక్ష్యల కారణంగానే హరీశ్?రావుపై ఫిర్యాదు చేశారని, పోలీసులు కూడా తగిన సాక్ష్యాధారాలు సేకరించకుండానే ఎఫ్ఐఆర్ నమోదు చేశారని పిటిషన్‌లో పేర్కొన్నారు. పోలీసులు తదుపరి చర్యలు తీసుకోకుండా, అరెస్ట్ చేయకుండా స్టే విధించాలని మధ్యంతర అప్లికేషన్‌లో కోరారు. 2021 మార్చిలో పంజాగుట్ట నాగార్జున సర్కిల్‌లో ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్?ను ఏర్పాటు చేశానని హరీశ్?రావుపై ఫిర్యాదు చేసిన గదగోని చక్రధర్?గౌడ్ చెప్పారు. ఈ నేపథ్యంలో రైతులను సేంద్రీయ వ్యవసాయం వైపునకు మళ్లించే దిశగా ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ఏర్పాటు చేశానని తెలిపారు. గతేడాది కూడా రైతు కుటుంబాలకు చెందిన 150 మంది వితంతులకు రూ.లక్ష చొప్పున నగదును పంపిణీ చేశానని తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యేతో సహా ఏ ఇతర నేతలను ఆహ్వానించలేదని చెప్పారు. ఇలాంటి సేవా కార్యక్రమాలతో తనకు మంచి పేరు వస్తుందనే స్థానిక ఎమ్మెల్యే అప్పటి మంత్రి అయిన హరీశ్?రావు తనపై కక్ష పెంచుకున్నారని గదగోని చక్రధర్?గౌడ్ వెల్లడిరచారు. అప్పటి నుంచి హరీశ్?రావు, అయన అనుచరుల నుంచి బెదిరింపులు ప్రారంభమయ్యాయని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు ఆపకపోతే చంపేస్తామని బెదిరించారని వివరించారు. ఎన్నికల సమయంలో తనతోపాటు తన కుటుంబసభ్యులు, మిత్రుల కదలికలపై కూడా నిఘా ఉంచారని, తమ ఫోన్లను సైతం ట్యాపింగ్? చేశారని ఫిర్యాదులో వివరించారు.

## వీడిన ఉత్కంఠ..

అనంతరం ముంబయిలోని విధాన్ భవన్‌లో బీజేపీ శాసనసభాపక్ష సమావేశం జరిగింది.ఈ భేటీలో ఫడణవీస్‌ను బీజేపీ ఎమ్మెల్యేలు తమ శాసనసభాపక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి కేంద్ర పరిశీలకులుగా కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్, గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపాణీ హాజరయ్యారు. బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌తో ఏక్?నాథ్ శిందే, దేవేంద్ర ఫడణవీస్, అజిత్ పవార్? భేటీ కానున్నారు. గర్నర్?ను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా కోరనున్నారు. గురువారం ఆజాద్ మైదానంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగనుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహా ఎన్?డీఏ కీలక నేతలు దీనికి హాజరుకానున్నారు. సీఎంగా ఫడణవీస్‌తో పాటు శివసేన నేత ఏక్‌నాథ్ శిందే , ఎన్?సీపీ నేత అజిత్ పవార్ ఉప ముఖ్యమంత్రులుగా ప్రమాణస్వీకారం చేస్తారని ప్రచారం జరుగుతోంది. దీనిపై ఇంకా అధికారిక ప్రకటన రాలేదు. రానున్న రోజుల్లో మనకు కొన్ని అనుకూల అంశాలతో పాటు ప్రతికూల అంశాలు కూడా ఉంటాయని దేవేంద్ర ఫడణవీస్ తెలిపారు. అయితే రాష్ట్ర, దేశ ప్రయోజనాల కోసం కలిసి పని చేసి అనుకున్న లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. మహారాష్ట్ర బీజేపీ శాసనసభా పక్ష నేతగా ఎన్నికైన తర్వాత ఫడ్నవీస్? ఈ మేరకు పేర్కొన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో 288 సీట్లకు గాను బీజేపీ 132 స్థానాల్లో విజయం సాధించింది. ఆ రాష్ట్రంలో బీజేపీ అత్యుత్తమ ప్రదర్శన ఇదే. మహాయుతి కూటమి మొత్తంగా 230 స్థానాలు సొంతం చేసుకుంది. అయితే, ఆ తర్వాత ప్రభుత్వ ఏర్పాటుపై కూటమిలో కొన్నిరోజుల పాటు ప్రతిష్టంభన నెలకొంది. సీఎం ఎంపిక, శాఖల కేటాయింపులపై బీజేపీ, శివసేన, ఎన్సీపీ మధ్య అనేక చర్చలు జరిగాయి. ఎట్టకేలకు ఆ చర్చలు కొలిక్కి వచ్చాయి. మహారాష్ట్ర సీఎంగా ఫడణవీస్ ప్రమాణస్వీకారం చేయనుండటం ఇది మూడోసారి. అంతకుముందు ఫడణవీస్ 2014 నుంచి 2019 వరకు సీఎంగా వ్యవహరించారు. 2019లో రెండోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసినప్పటికీ- నాటి రాజకీయ పరిస్థితుల కారణంగా 5 రోజులకే రాజీనామా చేయాల్సి వచ్చింది. సీఎం పదవి, శాఖల కేటాయింపుపై మహాయుతి కూటమి మధ్య గత కొంతకాలంగా ప్రతిష్టంభన నెలకొంది. ఉప ముఖ్యమంత్రి పదవి తనకు వద్దని, హోంశాఖను కేటాయించాలని శిందే పట్టుబట్టినట్లు వార్తలు వచ్చాయి. ఈ క్రమంలోనే మహారాష్ట్ర పరిస్థితులను పర్యవేక్షించడానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీని పరిశీలకులుగా బీజేపీ అధిష్ఠానం నియమించింది. అయితే ఎన్డీఏ నేత రామ్‌దాస్ అథవాలే తాజాగా ఏక్‌నాథ్ శిందేతో చర్చలు జరిపినట్లు సమాచారం. డిప్యూటీ సీఎం పదవికి అంగీకరించాలని ఆయనకు నచ్చజెప్పినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. ఇందుకు శిందే కూడా సుముఖత వ్యక్తంచేసినట్లు తెలుస్తోంది.

## హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్

మొదటిపేజీ తరువాయి

అత్యాధునిక పరిశోధన, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత భద్రత, సైబర్ సెక్యూరిటీ నిపుణులు, రీసెర్చర్లకు ఈ సేఫ్టీ సెంటర్ సహకార వేదికగా మారనుంది. భారతదేశంలో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించి, ఉపాధి పెంచడం, సైబర్ సెక్యూరిటీ సామర్థ్యాలు పెంపొందించాలన్న లక్ష్యంతో ఈ సేఫ్టీ సెంటర్ పని చేస్తుంది. ఇప్పటికి ప్రపంచ వ్యాప్తంగా భారీ సంఖ్యలో ఉద్యోగులున్న గూగుల్ సంస్థ అతిపెద్ద కార్యాలయాన్ని హైదరాబాద్ లో నిర్మిస్తోందని తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. ఈ ఏడాది అక్టోబర్ 3న జరిగిన గూగుల్ ఫర్ ఇండియా 2024 కాన్క్లేవ్‌లోనే సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు ఆ కంపెనీ ప్రకటించింది. అప్పటి నుంచి జీఎస్ఈసీని తమ రాష్ట్రంలోనే నెలకొల్పాలని, గూగుల్ పెట్టుబడులను ఆహ్వానించేందుకు దేశంలోని పలు రాష్ట్రాలు పోటీ పడ్డాయి. కానీ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనలో భాగంగా గూగుల్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. దాంతో హైదరాబాద్‌లో ఈ అత్యాధునిక సెంటర్ ఏర్పాటుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపింది. ఈ సేఫ్టీ సెంటర్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు గూగుల్ ముందుకు రావటం చాలా ఆనందంగా, గర్వంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గూగుల్ సంస్థతో తెలంగాణ ప్రభుత్వ భాగస్వామ్య ఒప్పందం చేసుకోవటంతో హైదరాబాద్ మరోసారి ప్రపంచంలో మేటీ ఐటీ, ఇన్నోవేషన్ హబ్‌గా అందరి దృష్టిని ఆకర్షిస్తుందన్నారు. గూగుల్ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ రాయల్ హాన్సెన్ అధ్వర్యంలోని కంపెనీ ప్రతినిధి బృందం బుధవారం జూబ్లీహిల్స్ లోని నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో భేటీ అయ్యారు. డిజిటల్ స్కిల్ డెవలప్‌మెంట్‌లో తెలంగాణ ముందంజలో ఉందని ఈ సందర్భంగా హాన్సెన్ అన్నారు. 'ప్రపంచ వ్యాప్తంగా ఐటీ, ఐటీ ఇంజనీరింగ్ సర్వీసెస్ అభివృద్ధికి హైదరాబాద్ కేంద్రంగా ఉంది. ఇప్పటికే ప్రపంచంలో అయిదు ఫేమస్ టెక్ కంపెనీలు గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్, ఆపిల్, ఫేస్‌బుక్ ఇక్కడే ఉన్నాయి. ఇప్పుడు సేఫ్టీ సెంటర్ ద్వారా స్థాయిలో సైబర్ సేఫ్టీ సమస్యలను వేగంఆ పరిష్కరించే వీలుంటుంది. ఈ సెంటర్ ఏర్పాటుతో వేల సంఖ్యలో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని' చెప్పారు. హైదరాబాద్ లో భారతదేశంలోనే మొట్టమొదటి గూగుల్



సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ను స్థాపించేందుకు సీఎం రేవంత్ రెడ్డిని గూగుల్ సీఐఓ కలిశారు. ఆసియా పసిఫిక్ రీజియన్‌లో టోక్యో తర్వాత ఏర్పాటు చేసే సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ హైదరాబాద్ లో స్థాపించడం గమనార్హం. ఈ సెంటర్ అధునాతన భద్రత, ఆన్లైన్ భద్రత ఉత్పత్తులను అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇటీవల యూఎస్ఏ లోని గూగుల్ ప్రధాన కార్యాలయాన్ని సీఎం రేవంత్ రెడ్డి సందర్శించిన సందర్భంగా అక్కడ గూగుల్ సమస్త ప్రతినిధులతో పలు అంశాలను సీఎం రేవంత్ రెడ్డి చర్చించారు. హైదరాబాద్ నగరంలో జిఎస్ఈసిని ఏర్పాటు చేసేందుకు, గూగుల్ ముందుకు రావడం తనకు గర్వంగా ఉందంటూ సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా అన్నారు. గూగుల్ తో జరిగిన ఒప్పందంతో డిజిటల్ భద్రతను మరింత పటిష్ఠం చేసేందుకు అవకాశం ఉంటుందని, సైబర్ సెక్యూరిటీ కార్యక్రమాలలో హైదరాబాద్ అగ్రగామిగా నిలుస్తుందని సీఎం రేవంత్ అన్నారు. ఈ సందర్భంగా హాన్సెన్ మాట్లాడుతూ.. డిజిటల్ స్కిల్ డెవలప్‌మెంట్‌లో తెలంగాణ ముందంజలో ఉందని అన్నారు. 'ప్రపంచ వ్యాప్తంగా ఐటీ, ఐటీ ఇంజనీరింగ్ సర్వీసెస్ అభివృద్ధికి హైదరాబాద్ కేంద్రంగా ఉంది. ఇప్పటికే ప్రపంచంలో పేరొందిన అయిదు టెక్ కంపెనీలు గూగుల్, మైక్రోసాఫ్ట్, ఆపిల్, అమెజాన్, ఫేస్‌బుక్ ఇక్కడే ఉన్నాయి. ఇప్పుడు సేఫ్టీ సెంటర్ ద్వారా స్థాయిలో సైబర్ సేఫ్టీ సమస్యలను వేగంఆ పరిష్కరించే వీలుంటుందని అభిప్రాయపడ్డారు.



## నిలువునా మోసం చేసిన రేవంత్

55, 143 ఉద్యోగాలు భర్తీ చేసినట్లు కాంగ్రెస్ బడాయి మాటలు చెబుతుందని విమర్శించారు. ఏడాదిలో కాంగ్రెస్ భర్తీ చేసింది కేవలం 12,527 ఉద్యోగాలు మాత్రమే అని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లకు ఉద్యోగ నియమాక పత్రాలు ఇస్తూ గొప్పలు చెబుతున్నారని అన్నారు. ఇచ్చిన హామీలు మరిచి.. నిరుద్యోగ యువతను మోసం చేయాలని చూస్తే కాంగ్రెస్ కు అధోగతే అని హెచ్చరించారు. కాంగ్రెస్ యువతకు, నిరుద్యోగులకు ఇచ్చిన ప్రతి హామీని గుర్తు చేస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. జాబ్ క్యాలెండర్ జాడ లేదు.. 2 లక్షల ఉద్యోగాల ఊసు లేదని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ నోటిఫికేషన్లు ఇచ్చి పరీక్షలు నిర్వహించి ఉద్యోగాలు ఇచ్చింది 12,527 మాత్రమే అని తెలిపారు. కాంగ్రెస్ ఇంకా 1,87,473 ఉద్యోగాలు తెలంగాణ నిరుద్యోగులకు బాకీ ఉందని వివరించారు. ఏరు దాటాక తెప్ప తగిలేసినట్లు, అధికారం వచ్చాక కూడా అబద్దాలతో కాలం గడుపుతున్నారని విమర్శించారు. నిజం నిప్పులాంటిదని.. కాంగ్రెస్ మోసాలకు తెలంగాణ జవాబు చెబుతుందని స్పష్టం చేశారు. జాగో తెలంగాణ యువత అని పిలుపునిచ్చారు.

## అప్పులు దాటి.. అభివృద్ధి బాట

మొదటిపేజీ తరువాయి

గత ప్రభుత్వం ఇబ్బడి ముబ్బడిగా చేసిన అప్పులు తీర్చేందుకు ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యమిచ్చింది. అంటే అప్పు తెచ్చిన దానికంటే ఎక్కువగా రీపేమెంట్లు చేసి తెలంగాణ ప్రజలపై మోపిన రుణభారం తగ్గించింది.

■ 2023 డిసెంబర్ నుంచి 2024 నవంబర్ నెలాఖరు వరకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 52,118 కోట్లు అప్పులు తీసుకుంది.

■ ఇదే వ్యవధిలో రూ. 64,516 కోట్లు రీపేమెంట్లు (అసలు, వడ్డీలు కలిపి కిస్తీలు తిరిగి చెల్లింపులు) చేయటం గమనార్హం.

■ వీటికి తోడుగా ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అమలు చేసిన ప్రతిష్టాత్మక పథకాలకు రూ.61,194 కోట్లు ఖర్చు చేసింది. ఒకవైపు అప్పులను తీరుస్తూనే.. గ్యారంటీల అమలుకు ప్రభుత్వం పెద్దపీట వేసింది.

■ రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ పథకానికి అవసరమైన నిధులను సమీకరించటంలో ఆర్థిక శాఖ కీలక పాత్రను నిర్వర్తించింది. ఏక కాలంలో రైతులకు రూ.20617 కోట్ల రుణమాఫీ చేసి రికార్డు నెలకొల్పింది. రాష్ట్రంలోని 25.36 లక్షల రైతు కుటుంబాలను రుణ విముక్తులను చేసింది.

■ దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఒక్క ఏడాదిలోనే ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమం, అభివృద్ధికి దాదాపు రూ.57 వేల కోట్లు ఖర్చు చేసింది. రుణమాఫీతో పాటు రైతు భరోసా, పంటల బీమా, రైతు బీమా, పంట నష్ట పరిహారానికి, వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు, పంట ఉత్పత్తుల కొనుగోళ్లు, సన్న వడ్ల బోనస్‌కి భారీగా నిధులను ఖర్చు చేసింది.

■ రాష్ట్రంలో ఆగస్టు, సెప్టెంబర్లో కురిసిన భారీ వర్షాల కారణంగా నష్టపోయిన పంటలకు నష్ట పరిహారంతో పాటు బాధితులకు సాయం అందించేందుకు రూ.260 కోట్లు కేటాయించింది.

■ అప్పులను తీరుస్తూనే మొదటి ఏడాదిలోనే ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం గ్యారంటీ అమలుకు శ్రీకారం చుట్టింది. మహాలక్ష్మి, గృహజ్యోతి తోపాటు యువ వికాసాన్ని అమలు చేసింది.

■ గతంలో నిర్లక్ష్యానికి గురైన నిరుద్యోగులకు ఉద్యోగాలపై భరోసాను కల్పించింది. తొలి ఏడాదిలోనే వార్షిక జాబ్ క్యాలెండర్ విడుదల చేసింది. 54520 ప్రభుత్వ ఉద్యోగాల రిక్రూట్మెంట్ పూర్తి చేసి.. ఎంపికైన అభ్యర్థులకు నియామక ప్రక్రియను పూర్తి చేయటం విశేషం.

■ వీటితో పాటు చేయూత, రాజీవ్ ఆరోగ్య శ్రీ, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రూ.500కి గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల లోపు ఉచిత గృహ విద్యుత్తు, వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు, బియ్యం సబ్సిడీ, స్కాలర్షిప్ లు, డైట్ ఛార్జీల పెంపు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలన్నింటికీ రూ.61,194 కోట్లు ఖర్చు చేసింది.

■ బీసీ, మైనారిటీలకు, ఎస్సీ, ఎస్టీ సంక్షేమానికి నవంబర్ నాటికే దాదాపు రూ.9888 కోట్లు ఖర్చు చేసింది.

# అక్కడ అసలేం జరుగుతోంది...?

- మొన్న మేడారం అడవుల్లో సుడిగాలుల భీభత్సం
- నేడు ములుగు కేంద్ర బిందువుగా భూకంపం
- భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 5.0గా నమోదు
- ప్రకృతి వైపరీత్యమా...మానవ తప్పిదమా
- భయాందోళనలో అటవీ గ్రామాల ప్రజలు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):**

దట్టమైన అడవులు.. పక్కనే ప్రవహించే గోదావరినది.. తెలంగాణ-చత్తీస్‌ఘడ్ రాష్ట్రానికి సరిహద్దులో ఉన్న జిల్లా అది.. అయితే గత మూడు మాసాలుగా ఆ జిల్లాలో ఏం జరుగుతుందో అంతుచిక్కని ప్రశ్నగానే మిగిలిపోతుంది. గత కొంత కాలంగా రాష్ట్ర వ్యాప్తంగా సంచలనాలకు కేంద్రబిందువైంది. రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న ములుగు జిల్లా ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. సోషల్ మీడియా నుంచి మొదలు పత్రికలు, న్యూస్ చానల్స్‌లో ఈ జిల్లా గురించే చర్చ జరుగుతోంది. అసలు ఆ జిల్లాలో ఏం జరుగుతుందనే వాదనలు వినిపిస్తున్నాయి. బుధవారం ఉదయం 7.27 గంటల సమయంలో ఒక్కసారిగా భూమి కంపించింది. ములుగు జిల్లా అటవీ ప్రాంతమే కేంద్ర బిందువుగా భూకంపం చోటు చేసుకున్నట్టుగా అధికారులు నిర్ధారించడం సంచలనంగా మారింది. ఈ భూకంపం ప్రభావం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, చత్తీస్‌ఘడ్, మహారాష్ట్రలో కూడా ప్రకంపనలు వచ్చినట్లుగా తెలుస్తోంది. భూకంప తీవ్రత రిక్టర్ స్కేట్ పై 5.0గా నమోదైనట్లుగా ప్రాథమికంగా తెలిసింది.



### మూడు మాసాల క్రితం...

సరిగ్గా మూడు మాసాల క్రితం అంటే సెప్టెంబర్ 4న ములుగు జిల్లా మేడారం అటవీ ప్రాంతంలో కనివిని ఎరుగని రీతిలో ప్రకృతి వైపరీత్యం జరిగిన విషయం అందరికి తెలిసిందే. బీకరగాలుల సృష్టించిన బీభత్సం నుంచి ఇంకా తేరుకోకముందే మళ్లీ అదే ప్రాంతం భూకంపానికి కేంద్ర బిందువుగా మారడం ఆశ్యర్యానికి గురి చేస్తోంది. సెప్టెంబర్ 4న గాలుల బీభత్సం కారణంగా 334 హెక్టర్‌లలో వేలాది వృక్షాలు నేలకొరిగాయి. దట్టమైన అటవీ ప్రాంతం సుడిగాలి తీవ్రతకు మైదానంలా మారిపోయింది. కూకటి వేళ్లతో కొన్ని వృక్షాలు పెకిలించబడగా మరికొన్ని చెట్లు బీకర గాలులకు చీల్చుకుపోయాయి. దేశంలోనే అత్యంత అరుదైన ఘటనగా అటవీ శాఖ అధికారులు ప్రకటించిన విషయం విధితమే. అయితే సరిగ్గా మూడు మాసాల తర్వాత తాజాగా డిసెంబర్ 04న వచ్చిన భూకంపం కూడా ఇదే ప్రాంతం నుంచే సంభవించిందని సిస్మోలాజికల్ విభాగం నిర్ధారించడం గమనార్హం.

### మేడారం అడవుల్లోనే ప్రకృతి ప్రళయం...


సెప్టెంబర్ మాసంలో మేడారం అడవుల్లో ప్రకృతి ప్రళయం సృష్టించగా మూడు మాసాల తర్వాత మళ్లీ భూకంపం రావడం సంచలనంగా మారింది. ప్రకృతి ప్రళయం తర్వాత భూకంపం రావడంతో అసలు అడవుల్లో ఏం జరుగుతుందోననే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ముఖ్యంగా ములుగు జిల్లా కేంద్ర బిందువుగా ఎందుకు మారిందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇప్పటి వరకు మేడారం అడవుల్లో జరిగిన ప్రకృతి ప్రళయంపై ఇటు అటవీ శాఖ అధికారులు, అటు శాస్త్రవేత్తలు ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. ఈ క్రమంలో మళ్లీ భూ ప్రకంపనలు రావడంతో అటవీ ప్రాంతాల్లో ప్రజలు ఏం జరుగుతోందనే భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

### ప్రకృతి వైపరీత్యమా...మానవ తప్పిదమా...


ములుగు జిల్లా మేడారం అడవులు కేంద్ర బిందువుగా జరుగుతున్న సంఘటనలు అందరికి అంతుచిక్కని ప్రశ్నలుగా మిగిలిపోతున్నాయి. ప్రకృతి వైపరీత్యాలతోనే ఈ సంఘటనలు జరుగుతున్నాయా లేక ఏదైనా మానవ తప్పిదాలు ఉన్నాయా అనే అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. మూడు మాసాల క్రితం మేడారం అడవుల్లో ప్రకృతి ప్రళయం సృష్టించగా తాజాగా అదే ప్రాంతం భూకంపానికి కేంద్ర బిందువుగా మారినట్లు అధికారులు నిర్ధారించడం చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా ప్రతి ఏటా ప్రకృతి వైపరీత్యాలు చోటు చేసుకోవడం జరుగుతుంది. కానీ ఒకే చోటు కేంద్ర బిందువుగా మారి బీకర గాలులతోప్రళయం సృష్టించడం, అటుతర్వాత భూ ప్రకంపనలు రావడం భయాందోళనలకు గురి చేస్తోంది. పర్యావరణ పరిరక్షలో మానవ తప్పిదాలు ఉన్నాయని, అలాంటి సమయంలో ఇలాంటి ప్రళయాలు వస్తాయనే అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

### గోదావరి పరివాహక ప్రాంతాల్లో..

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో భూ ప్రకంపనలు చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. గోదావరి పరివాహక జిల్లాల్లో మాత్రమే ఈ భూకంపం సంభవించిందని సమాచారం. రెండు




సెకన్ల పాటు భూకంపం సంభవించినట్టుగా ఆయా ప్రాంతాల్లోని స్థానికులు చెప్తున్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వరకు ప్రవహిస్తున్న గోదావరి తీరంలోనే స్వల్పంగా భూమి కంపించింది. సింగరేణి గనులు విస్తరించిన ఏరియాల్లో కూడా భూమిలో ప్రకంపనలు చోటు చేసుకున్నట్టు, ఒక్కసారిగా భూమిలో కదలికలు చోటు చేసుకోవడంతో ఇండ్లలో ఉన్న వారంతా కూడా బయటకు వచ్చారు. ఇదంతా సోషల్ మీడియా వేదికగా వైరల్ అవుతున్నాయి. దట్టమైన అటవీ ప్రాంతాలున్న పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెంతో పాటు సమీప జిల్లాల్లో భూమి కంపించిది. దీంతో ఏజెన్సీ గ్రామాల ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.



## పుష్ప2తో దేశమంతా ఊగిపోతోంది..ఎందుకీ క్రేజ్?

**సంపాదకీయం**

సినిమా అత్యంత ప్రభావవంతమైన మాధ్యమం. ప్రాధమికంగా ఇది వినోద ప్రధానమైనది. కానీ, దేశ రాజకీయ, సామాజిక, ఆర్థిక పరిస్థితులకు సినిమా అద్దం పడుతుంది. ఒక దేశ సంస్కృతి, ప్రజల జీవన పరిస్థితులకు దర్పణం. కాలానికి అనుగుణంగా, ప్రేక్షకుల అంచనాలకు తగ్గట్టుగా సినిమాలు రూపొందుతాయి. అన్ని రంగాల మాదిరిగానే సినీ రంగంలో కూడా జనరేషనల్ షిఫ్ట్ ఉంటుంది. దానిని అందుకున్న వారే విజయవంతమవుతారు. ఇప్పటి వరకు మనం రెండు రకాల సినిమాలను చూశాం. అవి వాస్తవిక చిత్రాలు, కాల్పనిక చిత్రాలు. వీటినే ఆర్ట్ సినిమా, కమర్షియల్ సినిమా అని అంటుంటాం. ఇక, ప్రపంచానికి ఇండియన్ సినిమా అంటే బాలీవుడ్. కానీ ఇప్పుడు ఆ చిత్ర పరిశ్రమ ప్రతిష్ట మసకబారుతోంది. దానికి కారణం దక్షిణాది సినిమాల ప్రభావం. భారీ తనంలో హిందీ సిని మా తక్కువేమీ కాదు..కానీ ప్రేక్షకులను మెప్పించటంలో విఫలమవుతున్నాయి. ఏడాదికి ఒకటి రెండు మినహా ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోతున్నాయి. కాగా, తాజాగా ప్రేక్షకుల ముందుకు వస్తున్న తెలుగు సినిమా పుష్ప2పై దేశ వ్యాప్తంగా ఊహకందని అంచనాలు నెలకొన్నాయి. దక్షిణాది రాష్ట్రాలే కాదు.. బీహార్ సహా యావత్ ఉత్తర భారతదేశం అల్లు అర్జున్ సినిమా కోసం ఆసక్తిగా ఎదురు చూస్తోంది. హిందీ వెర్షన్ అడ్వాన్స్ బుకింగ్‌లో 24 గంటల్లోనే లక్ష టికెట్స్ అమ్ముడయ్యాయంటేనే దీని క్రేజ్ ఏమిటో అర్థమవుతోంది. తెలుగు రాష్టాల్లో అయితే బుకింగ్ ఓపెన్ అయిన గంటలోనే ఫస్ట్‌డే టికెట్స్ మొత్తం అమ్ముడయ్యాయి. ఇలా తెలుగు రాష్టాల్లో నే కాదు సౌత్ నార్త్ ఓవర్సీస్ లో ఏ సెంటర్ చూసినా పుష్ప 2 రికార్డులు ఇపుడు హాట్ టాపిక్. 670 కోట్లకు పైగా థియేట్రికల్ బిజినెస్ అయింది. ఆడియో రైట్స్, డిజిటల్ రైట్స్, ఓటిటి రూపంలో 400 కోట్లు వచ్చినట్టు ఇండస్ట్రీ టాక్. ఇప్పటి వరకు ఏ తెలుగు సినిమా కూడా ఈ రేంజ్ లో బిజినెస్ చేయలేదు . దాదాపు 1060 కోట్ల బిజినెస్ తో సరికొత్త ట్రెండ్‌ని సెట్ చేస్తోంది. సుమారు 12 వేల 500పైగా థియేటర్లలో విడుదలకాబోతంది. ప్రపంచ వ్యాప్తంగా మొదటి రోజే దాదాపు 55 వేల వేల షోస్ పడుతున్న మొట్టమొదటి తెలుగు సినిమా పుష్ప 2 కావడం విశేషం. 80 దేశాల్లో ఆరు భాష ల్లో ఈ సినిమా రిలీజ్ కానుంది. ఫస్ట్ డే కలెక్షన్ ప్రపంచ వ్యాప్తంగా 250` 270 కోట్లు ఉంటుందని బాక్సాఫీస్ పండితుల అంచనా.

ఈ నెల 5న 'పుష్ప'రాజ్ థియేటర్స్‌లో అడుగుపెడుతున్నాడు. పుష్పతో పాన్ ఇండియా ఇమేజ్ సొంతం చేసుకున్న అల్లు అర్జున్ ఆ చిత్రం ద్వారా జాతీయ ఉత్తమ నటుడు అవార్డు కూడా గెలుచు కున్నారు. ఆ తరంలో ఎన్టీఆర్, ఏఎన్నార్, శోభన్ బాబు, చిరంజీవి, ఈ తరంలో ఏ తెలుగ హీరో ఆ అవార్డు దక్కించుకోలే కపోవటం గమనార్హం. పుష్ప రాజ్ పాత్ర ద్వారా అల్లు అర్జున్‌కు వచ్చిన క్రేజ్ ఇప్పుడు ఈ సినిమాకు ఈ స్థాయిలో రెస్పాన్స్ రావటానికి ఒక కారణం. అలాగే బాలీవుడ్ సినిమాల పట్ల ఉత్తారాది ప్రేక్షకులలో నెలకొన్న స్తబ్ధత మరో కారణం. .నిజానికి ఈ క్రేజ్ ఊహించనిదేమీ కాదు. చేతిలో చిల్లిగవ్వ లేని దశనుంచి వ్యవస్థను శాసించే స్థాయికి ఎదిగే పాత్ర పుష్ప రాజ్ . సహజంగా ఇలాంటి రోల్స్‌లో ప్రేక్షకులను ఆకట్టుకునే హీరోయిక్ అండ్ ఎమోషనల్ కంటెంట్ పుష్కలంగా ఉంటుంది. సగటు సినిమా అభిమాని కోరుకునేది ఇదే. ఇలాంటి పాత్రలు..సినిమాలు ఇప్పుడు బాలీవుడ్ లో కరువయ్యాయి. వాటి కోసం ప్రేక్షలు మొహం వాచిపోయి ఉన్నారు. ఈ గ్యాప్ ని దక్షిణాది సినిమా బర్తీ చేస్తోంది. అందుకే భాషా బేధం లేకుండా ఉత్తరాది వారు కూడా వాటిని ఆదరిస్తున్నారు. టైగర్ ష్రాఫ్, అక్షయ్ కుమార్ వంటి మాస్ హీరోలు యాక్షన్, రొమాన్స్‌తో అలరించినా .. వారి పాత్రల్లో సగటు భారతీయ సినిమా హీరో పడే కష్టాలు, కన్నీళ్లు కనిపించవు. దీనికి భిన్నంగా పుష్పలో అల్లు అర్జున్, కేజీఎఫ్ లో యష్ ధరించిన పాత్రలను చూడవచ్చు. వారు ప్రేక్షకుడిని సరిగ్గా ఎక్కడ కొట్టాలో అక్కడ కొట్టారు. ఆయా పాత్రలు రోజువారీ ప్రేక్షకులు తమను తాము చూసుకునేలా ఉంటాయి. పుష్ప: ది రైజ్‌లో, అల్లు అర్జున్ సెల్ఫ్ మేడ్ క్యారెక్టర్ అటువంటిదే. అతని అక్రమార్జన, తిరుగుబాటు వైఖరి, లోతైన భావోద్వేగం 'రాగ్స్ టు రిచ్స్' ఫార్ములాకు తిరిగి జీవం పోసాయి. పుష్ప 2 దీనిని నెక్స్ట్ లెవెల్‌కు తీసుకువెళుతుందని హామీ ఇచ్చింది.

## ఇక పిల్లాడికి పెళ్లవుతుందా?


### మారుతున్న అమ్మాయిల ఆలోచనలు

ఎనబయ్యో దశకం వరకు మగపిల్లలకి పెళ్లి కావాలంటే కనీసం ప్రభుత్వ ఉద్యోగమో, టీచరు లేదా బ్యాంక్ జాబో ఉండాల్సిన పరిస్థితి. దాంతో పాటూ అబ్బాయిల వైపు నుంచి కట్నకానుకల డిమాండ్స్ ఎలాగూ ఉంటాయి. అదే తొంబైల తర్వాత గాలి అమెరికా వైపుకు వీయడం మొదలు పెట్టింది. అమ్మాయిల ఆలోచనల్లో ఇండియాలోనే ఉండే పెద్ద ఉద్యోగం వాడికంటే అమెరికా భర్త
అయితే బాగుంటుందని కోరుకోవడం ఎక్కువయ్యింది. దాంతో ఎన్నారై మ్యాచ్‌లకు గిరాకీ పెరిగింది. కట్నాలు కూడా దానికి తగ్గట్టే ఉండేవి. క్రమంగా రోజులు మారుతూ వచ్చాయి. గల్లీకొ పిల్లడు అమెరికాలో ఉండడం వల్ల, కేవలం ఎన్నారై స్టాటస్ కాకుండా, అబ్బాయికి ఆస్తిపాస్తులుం టేనే పెళ్లికి రెడీ అంటున్నారు అమ్మాయిలు. అబ్బాయిల సంఖ్య పెరిగి, అమ్మాయిల సంఖ్య తగ్గడంతో కట్నాల డిమాండ్స్ కూడా తగ్గుతూ వచ్చాయి. 'మంచి అమ్మాయి దొరికితే చాలు.. కట్నాలక్కర్లేద'నే రోజులు వచ్చాయి. దాంతో అమ్మాయిలకే డిమాండ్ పెరిగింది. కట్నాలు డిమాండ్ చేసే అబ్బాయిలు తగ్గారు. తెలియని వాళ్లకి ఇది ఆశ్చర్యంగా అనిపించవచ్చు. కానీ, అబ్బాయిల పెళ్లిళ్ల కోసం వధువుని వెతుక్కుంటూ మ్యాట్రిమోనీ సైట్లల్లో తొంగిచూసే తల్లిదండ్రు లకి కళ్లు బయర్లు కమ్ముతున్నాయి. తమ కొడుకు అమెరికాలో హెచ్ 1 బి మీద ఉంటూ ఉద్యోగం చేసుకుంటున్నాడని చెబితే చాలు అమ్మాయిలు క్యూ కడతారు అనుకునే వాళ్లకి చుక్కెదురవుతోం ది. కేవలం అమెరికా ఉద్యోగం సరిపోదంటున్నారు అమ్మాయిలు. ఫ్యామిలీ ఫైనాన్షియల్ స్టాటస్ లోనూ, చదువులోనూ, అందచందాల్లోనూ జస్ట్ యావరేజ్ అనిపించే అమ్మాయిలు అమెరికాలోనూ, ఇండియాలోనూ సొంత ఇళ్లు ఉండాలంటున్నారు. లేదా కనీసంలో కనీసం 10`15 ఎకరాల పొలమైనా ఉండాలట. ఈ తరహా అమ్మాయిల తల్లిదండ్రుల్లో చాలామందికి సొంత ఫ్లాట్ కూడా ఉండట్లేదన్నది ఇక్కడ కఠిన వాస్తవం. అబ్బాయిల తల్లిదండ్రులు నచ్చిన సంబంధం
కోసం ఒక ఏడాది కాలయాపన చేసి వెనక్కి వచ్చి చూస్తే ఈ రకం అమ్మాయిల్లో సగం మందికి పెళ్లిళ్లు కుదిరిపోతున్నాయి. అంటే వాళ్లకి కావాల్సిన వరులు దొరికేస్తున్నారని అనుకోవాలి.
ఇక కొద్దో గొప్పో ఆస్తి ఉండి, అందచందాలు కూడా ఉంటే ఇక ఆ అమ్మాయిల కోరికలు అన్నీ ఇన్నీ కావు. పదుల కోట్లల్లో ఆస్తులు, విల్లాలు, అమెరికాలో టాప్ యూనివెర్సిటీ బ్యాక్ గ్రౌండ్ ఉండి టాప్ లెవెల్లో జాబ్ ఉన్న అబ్బాయిలు మాత్రమే కాకుండా, కచ్చితంగా గ్రీన్ కార్డ్ వాళ్లు కావాలని కోరుకుంటు



న్నారు. ఆ రేంజ్ అబ్బాయిలు కూడా ఇలాంటి వాళ్ల కోసం వెతుక్కుని వచ్చి పోటీ పడి పెళ్లిళ్లు చేసుకుంటున్నారు. లవ్ మ్యారేజీలైతే ఓకే కానీ, పెద్దలు కుదిర్చిన పెళ్లి చేసుకోవాలంటే ఆ పెద్దలకి చుక్కలు కనిపిస్తున్నాయి. ఇక ఇప్పుడు పరిస్థితి మరీ కఠినంగా మారుతోంది. ట్రంప్
ప్రమాణస్వీకారం తర్వాత అమెరికాలో సీన్ మారుతోంది. హెచ్ 1 బి శాశ్వతంగా ఎత్తేస్తున్నాడని
టాక్. అలాగే టాప్ యూనివర్సిటీల్లో సీట్ పొంది మెరిట్లో పాసైన విద్యార్థులకి మాత్రం సత్వరం గ్రీన్ కార్డ్ ఇచ్చేస్తానంటున్నాడు. అంటే వాళ్లకి తప్ప ఎ`క్లాస్ అమ్మాయిలు దొరికే పరిస్థితి ఉండదు ఇండియన్ మ్యారేజ్ మార్కెట్లో. క ఇందాక చెప్పుకున్న యావరేజ్ అమ్మాయిల పరిస్థితి కూడా మారనుంది.

వాళ్ల కోరికలు తగ్గించుకోవాల్సిన పరిస్థితి రాబోతోంది. ఎన్నారై సంబంధాలే కావాలంటే కుదరదు. ఎందుకంటే హెచ్ 1 బి లేకపోతే ఎన్నారై పెళ్లికొడుకులే తగ్గిపోతారు కాబట్టి. ఉన్నంతలో ఇండియాలోనే పెద్ద ఉద్యోగం, మంచి సంపాదన ఉన్నవాళ్లని వెతుక్కోవచ్చు. అమ్మాయిల్లో ఈ కాంప్రమైజ్ వల్ల అబ్బాయిలకి పెళ్ళిళ్లు ఈజీగా అవుతాయా అంటే చెప్పలేం. ఎందుకంటే మారిన సినారియోలో ఇండియాలో నిరుద్యోగులు పెరిగే అవకాశాలున్నాయి. కొద్దో గొప్పో ఉద్యోగాలుంటేనే పరిస్థితి కష్టంగా ఉంటే, ఇక ఉద్యోగం లేని అబ్బాయిల్ని చేసుకునేదెవరు? ఆస్తులుంటే కాస్త పర్వాలేదనుకోవాలి. అందుకే ఈ పరిస్థితిని దాటాలంటే అమెరికాని వదిలేసి మరో దేశాన్ని వెతుక్కోవాలేమో భారతీయ యువకులు. అలా అనుకుందామనుకున్నా అమెరికా
తర్వాత డిమాండ్ ఉన్న దేశం కెనెడా. అక్కడ జాబ్ మార్కెట్ అమెరికా అంత స్ట్రాంగ్ కాదు. ఆ తర్వాత యూకే. అది ఆల్రెడీ ఇబ్బందుల్లో ఉంది. అసలక్కడ చదివిన ఏ భారతీయుడైనా తిరిగి ఇంటికొస్తున్నాడే తప్ప అక్కడ జాబ్ పొందడం చాలా కష్టంగా ఉంది. ఇక మిగిలింది ఆస్ట్రేలియా. అక్కడ కూడా జాబ్ వీసాలు కఠినమయ్యాయి. మరి ఎప్పటికప్పుడు పెరిగిపోతున్న భారతీయ యువ జనాభాకి ప్రపంచంలో మంచి చోటెక్కడ అనేది ప్రశ్న. దీనికి కాలమే సమాధానం చెప్పాలి.



## మళ్లీ భూకంపం వచ్చే అవకాశం

**: నిపుణులు**

హైదరాబాద్ :

తెలుగు రాష్ట్రాల్లో బుధవారం ఉదయం భూ ప్రకంపనలు భయాందోళనలకు గురిచేశాయి. ములుగు కేంద్రంగా వచ్చిన ఈ భూకంపం ప్రభావంతో దాదాపు 225 కి.మీ. వ్యాసార్థంతో భూమి 5 సెకండ్ల దాకా కంపించింది. ఈ నేపథ్యంలో భూ ప్రకంపనలకు గల కారణాలపై ఎన్‌జీఆర్‌ఐ శాస్త్రవేత్తలు స్పందించారు. భూకంప తీవ్రత 6 వరకు ఎలాంటి ప్రమాదం లేదని ఎన్‌జీఆర్‌ఐ సైంటిస్ట్ డాక్టర్ శేఖర్ తెలిపారు. గోదావరి పరివాహక ప్రాంతాల్లో భూ ప్రకంపనలు కామన్ అని చెప్పారు. మళ్లీ భూ ప్రకంపలు వచ్చే అవకాశాలు ఉన్నాయని వెల్లడిరచారు. అయితే తమ అంచనా ప్రకారం భూ ప్రకంపనల తీవ్రత 6కు మించకపోవచ్చని అభిప్రాయపడ్డారు. 1969లో భద్రాచలంలో అత్యధికంగా 5.7 తీవ్రతతో నమోదైందని తెలిపారు. భూప్రకంపనలతో భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. కాగా, గోదావరి పరివాహక ప్రాంతంలో భూ ప్రకంపనలు వచ్చాయని ఎన్‌జీఆర్‌ఐ డైరెక్టర్ తెలిపారు. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పైనే ఎక్కువ ప్రభావం ఉందని పేర్కొన్నారు. నది పరివాహక ప్రాంతాల నుంచి 300 కి.మీ.వరకు భూకంప ప్రభావం ఉంటుందని అన్నారు. అందువల్లే హైదరాబాద్‌లో భూమి కంపించిందని వివరించారు. మళ్లీ భూ ప్రకంపనలు వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. పాత భవనాలు, పగుళ్లు వచ్చిన భవనాలను ఖాళీ చేయడం మంచిదని సూచించారు

## ఏపీ ప్రజలకు సంక్రాంతి కానుక ఇదే..

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు మరో భారీ శుభవార్త చెప్పనున్నారు. సంక్రాంతి కానుకగా మరో సంచలన పథకాన్ని అమలు చేయబోతున్నట్లు తెలుస్తోంది. గతంలో చంద్రబాబు సీఎంగా ఉన్న ప్రతి సారీ సంక్రాంతి వచ్చిందంటే చాలు రాష్ట్ర ప్రజలకు ఏదో ఒక రూపంలో కానుకలు అందించేవారు. అయితే ఈ సారి భారీ మెజారిటీతో అధికారం చేపట్టిన కూటమి మరికొద్ది రోజుల్లో రానున్న సంక్రాంతికి ఎటువంటి కానుకలు ఇవ్వనుందో అని ప్రజలలో లోనూ ఆసక్తి నెలకొంది.కొన్ని రోజులుగా రాష్ట్ర ప్రజలు కూటమి మేనిఫెస్టోలో ఉన్న వాటిని ఎప్పుడెప్పుడు అమలు చేస్తారా అని ఎదురు చూస్తున్నారు. తాజాగా సీఎం చంద్రబాబు దీపావళి కానుకగా ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేశారు.ఈ తరుణంలో వచ్చే సంక్రాంతికి ఏ పథకాన్ని సీఎం చంద్రబాబు సర్కార్ అమలు చేయబోతోందోనని ప్రజలు వేయి కళ్లతో చూస్తున్నారు. అయితే గతంలో కూటమి సర్కార్ ఆగస్టు 15వ తేదీ నుంచి రాష్ట్రంలోని ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అమలు చేస్తుందనే ప్రచారం జరిగింది. అయితే ప్రభుత్వం దీనికి సంబంధించి ఎలాంటి అప్డేట్ ఇవ్వలేదు. తాజాగా ఈ పథకాన్ని సంక్రాంతి కానుకగా రాష్ట్రంలో అమలు చేస్తే మహిళలకు మేలు జరిగే అవకాశం ఉన్నందున ప్రభుత్వం ఈ పథకాన్ని సంక్రాంతి నుంచి ప్రారంభించే యోచనలో ఉన్నట్లు సమాచారం. అయితే ఈ పథకానికి సంబంధించి ప్రభుత్వం ఇప్పటి వరకు ఎటువంటి ప్రకటన చేయలేదు.మరోవైపు ఈ పథకానికి సం బంధించి ప్రభుత్వం ఇప్పటికే పక్క రాష్టాలైన కర్ణాటక, తెలంగాణలో ప్రత్యేక బృందాల ద్వారా అధ్యయనం చేసి డీటెయిల్డ్ రిపోర్ట్ తయారు చేసినట్లు తెలుస్తోంది. ఈ పథకాన్ని అమలు చేయడా నికి కావాల్సిన విధి విధానాలు, ఏ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించాలి, ఆర్టీసీపై పడే భారం, రాష్ట్ర ఖజానాపై పడే భారాలపై అధికారులు నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి అందించినట్లు సమాచారం.రాష్ట్రంలోని పలువురు మంత్రులు ఇది వరకే ఈ పథకాన్ని త్వరలోనే ప్రారంభిస్తామని వెల్లడిరచారు. త్వరలోనే ఈ పథకానికి కావాల్సిన, అవసరమైన నిధులు, కేటాయిం చాల్సిన బస్సులు వంటి వాటిపై ఆర్టీసీ అధికారులతో ప్రభుత్వం చర్చలు జరిపే అవకాశం ఉంది. అయితే సంక్రాంతికి కూటమి సర్కార్.. ఉచిత బస్సు పథకం మే కాకుండా తల్లికి వందనం, 18 ఏళ్లు నిండిన మహిళలకు రూ.1,500 ఆర్థిక సాయం పథకాల్లో ఏదో ఒకదానిని అమలు చేసే అవకాశం ఉంది. ఈ



పథకాల అమలుపై ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. వీలైనంత త్వరగా ప్రభుత్వం వీటిని అమలు చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఎందుకంటే ఈ పథకాలు అమలోకి వస్తే రాష్ట్ర ప్రజలకు భారీ లబ్ది చేకూరనుంది.

# భక్తులకు అడిగినన్ని లడ్డూలు

## శ్రీవారి లడ్డూ పంపిణీపై టీటీడీ కీలక నిర్ణయం

**అమరావతి :** కలియుగ దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వరుడి దర్శనానికి నిత్యం వేల సంఖ్యలో భక్తులు తరలివస్తుంటారు. శ్రీవారి దర్శనం అనంతరం భక్తులు తమకు ఎంతో ప్రియమైన లడ్డూలు కొనుగోలు చేస్తారు. శ్రీవారి భక్తులకు అడిగినన్ని లడ్డూలు ఇచ్చేందుకు టీటీడీ చర్యలు చేపట్టింది. ఈ మేరకు అదనంగా లడ్డూల తయారీకి అవసరమైన పోటు సిబ్బంది నియమించేందుకు సిద్ధమైంది. టీటీడీ ప్రస్తుతం రోజుకు 3.5 లక్షల చిన్న లడ్డూలు, ఆరు వేల పెద్ద లడ్డూలు, 3,500 వడలు తయారు చేస్తుంటారు. తిరుమలతోపాటు తిరుపతి, హైదరాబాద్, బెంగళూరు, చెన్నైలోని ఆలయాల్లో లడ్డూ ప్రసాదాన్ని విక్రయిస్తున్నారు. తిరుమల శ్రీవారి దర్శనం చేసుకున్న భక్తులకు ఒక లడ్డూను ఉచితంగా అందిస్తారు. రోజుకు సుమారు 70 వేల మంది శ్రీవారిని దర్శించుకుంటున్నారు. అంటే 70 వేల ఉచిత లడ్డూలు భక్తులకు అందిస్తారు. భక్తులు తమ బంధువులు, స్నేహితుల కోసం అదనంగా లడ్డూలు కొనుగోలు చేస్తారు. దర్శనానికి వెళ్లకుండా లడ్డూలు కొనుగోలు చేయాలనుకునే భక్తులకు ఆధార్ కార్డుపై రెండు లడ్డూలను రూ. 50లకు విక్రయిస్తారు. వారాంతాలు, ప్రత్యేక రోజుల్లో తిరుమల లడ్డూలకు అధిక డిమాండ్ ఉంటుంది. లడ్డూలకు భక్తుల నుంచి ఉన్న డిమాండ్ ఆధారంగా అదనంగా లడ్డూలు తయారీ చేయాలని టీటీడీ ప్రత్యేక చర్యలు చెప్పట్టింది. డిమాండ్ ఆధారంగా 50 వేల చిన్న లడ్డూలు తయారీకి టీటీడీ సిద్ధం అవుతుంది. దీంతో పాటు 4 వేల పెద్ద లడ్డూలు, 3500 వడలు తయారు చేయాలని టీటీడీ యోచిస్తుంది. వీటని దృష్టిలో ఉంచుకుని పోటు సిబ్బందికి అదనంగా మరో 74 మంది శ్రీవైష్ణవులతోపాటు మరో పది మంది శ్రీవైష్ణవులు కానివారిని నియమించాలని టీటీడీ నిర్ణయించింది. తిరుమల శ్రీవారి హుండీ ఆదాయం మరోసారి రూ.100 కోట్ల మార్క్ దాటింది. వరుసగా 33వ నెల రూ.100 కోట్ల మార్క్ దాటినట్లు టీటీడీ ప్రకటించింది. ని

నవంబర్ నెలలో స్వామివారి హుండీ ఆదాయం రూ.111 కోట్లు వచ్చినట్లు పేర్కొంది. ఈ ఏడాది 11 నెలల్లో హుండీ ద్వారా రూ.1,253 కోట్లి ఆదాయం వచ్చినట్లు తెలిపింది. నిత్యం శ్రీవారి వేల సంఖ్యలో భక్తులు దర్శించుకుంటారు. దర్శనం అనంతరం తమకు తగిన విధంగా హుండీ కానుకలు సమర్పించుకుంటారు. స్వామివారికి నిత్యం మూడు కోట్ల నుంచి ఐదు కోట్ల వరకు హుండీ ఆదాయం వస్తుంటుంది. దీంతో నెలకు రూ.100 కోట్లు పైగా శ్రీవారి హుండీ ఆదాయం లభిస్తుంది. ఏడాదికి హుండీ ద్వారా సుమారు రూ.1300 కోట్ల ఆదాయం వస్తుందని టీటీడీ లెక్కలు చెబుతున్నాయి. కరోనా సమయంలో శ్రీవారి హుండీ ఆదాయం కాస్త తగ్గింది. 2022 మార్చి నెల నుంచి ప్రతి నెలా హుండీ ఆదాయం రూ. 100 కోట్ల మార్క్ ను దదాటుతోంది. ఈ ఏడాది జనవరిలో తిరుమల శ్రీవారి హుండీ ఆదాయం రూ.116 కోట్లు, ఫిబ్రవరిలో రూ.112 కోట్లు, మార్చిలో రూ.118 కోట్లు, ఏప్రిల్ లో రూ.101 కోట్లు, మేలో రూ.108 కోట్లు, జూన్ నెలలో రూ.114 కోట్లు, జులైలో రూ. 125 కోట్లు, ఆగస్టులో రూ.126 కోట్లు, సెప్టెంబర్ లో రూ.114 కోట్లు, అక్టోబర్ లో రూ.127 కోట్లు, నవంబర్ నెలలో రూ.111 కోట్ల హుండీ ఆదాయం వచ్చినట్లు టీటీడీ ప్రకటించింది. డిసెంబర్ నెల హుండీ ఆదాయంతో కలిపితే రూ.1350 కోట్ల పైగా ఆదాయం సమకూరే అవకాశాలు ఉందని తెలుస్తోంది.

# వరద నష్టం పై కేంద్ర బృందం పరిశీలన

- జిల్లాలో వరద నష్టం ఎక్కువగానే జరిగిందని బృందం అంచనా
- జరిగిన రాష్టాన్ని బృందం సభ్యులకు క్లుప్తంగా వివరించిన జిల్లా కలెక్టర్
- కేంద్రం బృందం పర్యటించడంతో సహాయం అందుతుందని వరద ముంపు గ్రామాల ప్రజల ఎదురుచూపులు



**కోదాడ, డిసెంబర్ 4 (నినాదం న్యూస్):** వరద నష్టం పై కేంద్ర బృందం బుధవారం కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గంలో పర్యటించింది. కేంద్ర విపత్తు నిర్వహణ అంచనా నిపుణుల బృందాం ఏ ప్రదీప్ కుమార్ నేతృత్వంలో కోదాడ మండలంలోని తొగ్గరాయి, హుజూర్నగర్ నియోజకవర్గం లోని బూరుగడ్డ, చౌటపల్లి ,మఠంపల్లి ప్రాంతాలలో వరదల వల్ల కొట్టుకుపోయిన ట్యాంకులను, రోడ్లను బృందం సభ్యులు పరిశీలించారు. హుజూర్నగర్ నందు బూరుగడ్డ గ్రామంలో గల నల్లచెరువు ట్యాంకును, చౌటపల్లిలోని ఊర చెరువు ట్యాంకులు ,మఠంపల్లి లోని మామిళ్ళ చెరువును బృందం పరిశీలించారు. వరదల వల్ల జరిగిన నష్టాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ సభ్యులకు వివరించారు. బూరుగడ్డ లోని నల్లచెరువు తెగిపోవడం వలన 1570 ఎకరాలలో పంట నష్టం సంభవించిందని సుమారు 360 ఎకరాలు వరదల వల్ల కొట్టుకుపోయాయని అగ్రికల్చరల్ ఏవో వివరించారు. సెప్టెంబర్ లలో వచ్చిన భారీ వర్షాల వల్ల వచ్చిన వరదలతో జరిగిన పంట నష్టం గురించి రోడ్లు ,ఇరిగేషన్ ట్యాంకులు, నీట మునిగిన గృహాల గురించి వరదల వల్ల చనిపోయిన పశువులు ,ప్రాణా నష్టం, ఆస్తి నష్టం గురించి కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ బృందానికి వివరించారు. జరిగిన నష్టాన్ని ప్రత్యక్షంగా చూసిన సభ్యులు సూర్యాపేట జిల్లాలో వరదల వల్ల ప్రజలకు ఎక్కువ నష్టం వాటిల్లిందని అలాగే రైతులకు అనుబంధ శాఖలైన ఇరిగేషన్, పంచాయతీ రాజ్, ఆర్అండ్‌బి, అగ్రికల్చర్ ,హార్టికల్చర్లలో నష్టం జరిగినట్టు బృందం అంచనా వేశారు. పూర్తి నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పిస్తామని జరిగిన నష్టానికి ఎంత పరిహారం అవసరమో నివేదిస్తామని తెలిపారు. నిపుణుల బృందంలో పవన్ స్వరూప్ మినిస్ట్రీ ఆఫ్ రోడ్స్ అండ్ ట్రాన్స్పోర్ట్ శివ చిదంబరం, సీనియర్ సైంటిస్ట్ కనుగొ చీఫ్ సైంటిస్ట్ అజయ్ చౌరస్య, చీఫ్ సైంటిస్ట్ కె విజయ కుమార్, ఈఎన్సీ ఇరిగేషన్ షేక్ ఇమామ్, పంచాయతీరాజ్ ఎస్ఎం సుభాని, అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ రచన, అర్బన్ సెక్టార్ సభ్యులు శాఖల వారీగా కోదాడ హుజూర్నగర్ లో పర్యటించారు. గత సెప్టెంబర్ లో వరద బీభత్సం నుండి ఇంకా తేరుకొని గ్రామాల ప్రజలు ఆ భయానక సంఘటన నుండి ఇప్పుడిప్పుడే బయటపడుతున్నారు. కేంద్ర బృందం సభ్యులు వరద ముంపు గ్రామాలలో పర్యటించడంతో కేంద్ర ప్రభుత్వం ద్వారా భారీ సహాయం అందుతుందని ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఈ పర్యటనలో ఆర్ అండ్ బి ఈ సీతారామయ్య,ఆర్డీవో కోదాడ సూర్యనారాయణ, ఆర్డిఓ హుజూర్నగర్ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఇరిగేషన్ డి ఈ రామకిషోర్, ఆర్ అండ్ బి డి పవన్, తాసిల్దార్ లు పద్మ, నాగేందర్ స్వామి అధికారుల సిబ్బంది పాల్గొన్నారు.

OFFICE OF THE RECOVERY OFFICER - I/II
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT1)
3rd Floor, Triveni Complex Abids, Hyderabad 500001

DEMAND NOTICE

NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.

RC/210/2024 25-11-2024

UNION BANK OF INDIA
Versus
M/S. ENKAY AUTO INDUSTRY SHAIK

To
**(CD 1) M/S. ENKAY AUTO INDUSTRY SHAIK NAYEEMULLAH MASTHAN** Represented By Its Proprietor Mr. Shaik Nayeemullah, S/o. Shaik Masthan, Aged 62 Years, # 15-1-411/3, Shop.no. 3, Feelkhana, Begum Bazar, Hyderabad, Telangana-
**(CD 2) MR. SHAIK NAYEEMULLAIAH,** S/o Shaik Masthan, Aged 62 Years, # 6-1-140/A, Street No.9, Beside Apartments, Sai Kiran Padmarao Nagar, Secunderabad, Hyderabad,telangana-500001
**(CD 3) MRS. TABASSUM ARA,** W/o Shaik Nayeemullaiah, Aged 49 Years, # 6-1-140/A, Street No.9, Beside Sai Kiran Apartments, Padmarao Nagar, Secunderabad, Hyderabad,telangana-500001

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT 1) in **OA/344/2023** an amount of **Rs 2944611.18 (Rupees Twenty Nine Lakhs Forty Four Thousands Six Hundred Eleven And Paise Eighteen Only)** along with pendentellite and future interest @ 13 % Simple Interest Yearly w.e.f. 14/11/2023 till realization and costs of **Rs 92005 (Rupees Ninety Two Thousands Five Only)** has become due against you (Jointly and severally Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **23-12-2024** at 10:30 a.m. for further proceedings.
5. In addition to the sum aforesaid, you will also be liable to pay:
(a) Such interests as is payable for the period commencing immediately after this notice of the certificate / execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.
Given under my hand and the seal of the Tribunal, on this date **25-11-2024**

Recovery Officer
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT1)

జప్తుచేయబడిన కార్ల ఇ-వేలం
**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,** హోమ్ లోన్ సెంటర్-గన్‌ఫౌండ్రీ
మొదటి అంతస్తు, ఎస్‌బిఐ గన్‌ఫౌండ్రీ బ్రాంచ్, అబిడ్స్, హైదరాబాద్-500001.

ఫోన్: 040-24761306, ఫ్యాక్స్: 040-24761307, ఇ-మెయిల్: sbi.20994@sbi.co.in, క్రింద తెలిపిన మా రుణగ్రహీతల కార్లను "ఎక్కడ ఎలా ఉన్నదో అది అలానే" నిబంధనపై ఇ-వేలము వేయుట కొరకు ఇ-కొటేషన్లు కోరుతున్నారు. సదరు రుణగ్రహీతలు EMI's తిరిగి చెల్లించుటలో విఫలమైనందున బ్యాంకు వారు కార్లను జప్తుచేసినారు మరియు వాటిని 12.12.2024న ఆన్‌లైన్ ద్వారా వేలం వేయడం జరుగుతుంది.


| క్ర. సం. | రుణగ్రహీతల పేరు, ఖాతా నం.లు & బ్రాంచ్ పేరు | కార్ల వివరణ, రిజిస్ట్రేషన్ నంబు./ మోడల్/తిరిగిన కి.మీ.ల దూరం | రిజర్వు ధర & ధరావత్తు | వేలము సమయము | సంప్రదించు వివరములు |
|---|---|---|---|---|---|
| 1 | శ్రీ పల్లె సంపత్ గౌడ్ ఖాతా నెం. 42543968595 బ్రాంచ్: ఈది బజార్ (08026) | HARRIER - XZA + 2L RDRK BSVI-PH2 / TG080007-2023 / Diesel / 16203 KM | రూ. 19,50,000/- & రూ. 1,95,000/- | ఉ.11.30 గం. నుండి మ. 12.00 గం.ల వరకు | ఎస్ఎం అసోసియేట్స్ 7995635289 |

**ఇ-వేలము యొక్క నియమనిబంధనలు : 1)** పైన తెలిపిన ఇ-వేలమును "ఏది ఎక్కడ ఎలా ఉన్నదో అది అలానే పద్ధతిన" "ఆన్‌లైన్" ద్వారా నిర్వహించబడును. సదరు వేలమును బ్యాంకు వారి ఆమోదిత సర్వీసు ప్రొవైడరు M/s. సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ధరణి కృష్ణ (9948182222) వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com ద్వారా వేలము నిర్వహించబడును. ఆన్‌లైన్ ఇ-వేలము బిడ్ ఫారమ్ (అనుబంధం-2, అనుబంధం-3), డిక్లరేషన్, ఆన్‌లైన్ వేలం అమ్మకం యొక్క సాధారణ నిబంధనలు మరియు షరతులు కలిగిన ఇ-వేలము టెండరు డాక్యుమెంట్ https://www.bankeauctions.com నందు లభించును. **2)** అధీకృత అధికారికి తెలిసిన సమాచారం ప్రకారము చరాస్తులపై ఎటువంటి తాకట్టు రుణభారములు లేవు అయినప్పటికీ ఔత్సాహిక బిడ్డర్లు వేలమునకు ఉంచిన చరాస్తి/ల యొక్క టైటిల్, తాకట్టు రుణభారములకు సంబంధించి బిడ్ దాఖలుకు పూర్వమే చరాస్తులకు ప్రభావితమగు క్లయిములు/ హక్కులు/ బకాయిలపై వారంతట వారే క్షుణ్ణంగా విచారించుకొనవలెను. ఇందుకు సంబంధించి ఇ-వేలము ప్రకటనపై బ్యాంక్ వారు ఎటువంటి హామీలకు కట్టుబడరని గమనించగలరు లేదా ఎటువంటి వినతులకు తావులేదు. బ్యాంక్‌కు తెలిసి లేక తెలియక ప్రస్తుతమున్న మరియు భవిష్యత్ తాకట్టు రుణభారములన్నింటితో చరాస్తి అమ్మబడును. అయినప్పటికీ ఏవైనా థర్డ్ పార్టీ క్లయిములు/ హక్కులు/ బకాయిలపై అధీకృత అధికారి/ సెక్యూర్డ్ క్రెడిటార్ బాధ్యత వహించరు. **3)** రిజర్వు ధరలో బయానా మొత్తాన్ని **AGM SBI, హోమ్ లోన్ సెంటర్-గన్‌ఫౌండ్రీ వారి పేరున డిమాండ్ డ్రాఫ్ట్ లేదా SBI చెక్ ద్వారా మాత్రమే తేది: 10.12.2024న సా॥ 5.00గం॥లలోగా** చెల్లించవలెను. విజయవంతమైన బిడ్డరు మిగిలిన మొత్తమును పైన తెలియజేయబడిన ఖాతాకు అదే రోజున అమ్మకం ధరపై జీఎస్‌టీతో పాటు మిగిలిన మొత్తాన్ని వేలము ముగిసిన వెంటనే చెల్లించవలెను. లేనిచో ఇప్పటికే చెల్లించిన బయానాను జప్తు చేసుకొనబడును మరియు సదరు చరాస్తిని తిరిగి వేలం వేయుటకు బ్యాంక్‌కు పూర్తి స్వేచ్ఛ కలిగియుండును. **4)** సదరు అమ్మకము బ్యాంకు వారు సూచించిన రూల్స్/ నిబంధనలకు లోబడి అంతేగాక ముందస్తుగా ఎటువంటి కారణం తెలుపకుండా అన్నియు/ ఏదైనా ఆఫర్లను స్వీకరించుట లేదా నిరాకరించుటకు బ్యాంకుకు పూర్తి హక్కు కలదు. **5)** పూర్తి బిడ్డు మొత్తం చెల్లించిన తరువాత ఆర్‌టిఏలో ఫ్రెష్ ఆర్‌సి కి దరఖాస్తు చేయడం ద్వారా గెలుపొందిన బిడ్డరుకు ఆర్‌సి ఇవ్వబడును. అయితే వెంటనే అమ్మకం సర్టిఫికెట్ ఇవ్వబడును. **6) తేది: 09.12.2024 నుంచి 10.12.2024 వరకు** ఎస్‌బిఐ, ఎట్ ప్రెమిసెస్, ఆర్‌పి రోడ్, ప్యాట్నీ సెంటర్, సికింద్రాబాద్-500003 వద్ద కార్లు ప్రదర్శించబడును. **7)** రూ. 5,00,000/- లకు ఎగువన గల రిజర్వుధర కొరకు బిడ్ పెంపుదల రూ. 5,000/- ఉంటుంది. **8)** వేలము యొక్క సమయం ఒక గంట సమయముతో ప్రతి 5 నిమిషములకు ఒకసారి అపరిమితంగా పొడిగించబడును. **9)** పాల్గొనుటకు వినతి పత్రము/ కెవైసి పత్రములు/ ధరావత్తు చెల్లింపు రుజువు పత్రములు మొ॥నవి దాఖలు/ అప్‌లోడింగ్ కొరకు **తేది మరియు సమయం: 10.12.2024న సా.గం 5.00ల లోగా.**

**తేది: 04.12.2024** సం/- అధీకృత అధికారి

# ఢిల్లీ సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు

## సంభల్‌కు బయల్దేరిన రాహుల్, ప్రియాంక గాంధీ - అడ్డుకున్న పోలీసులు



**న్యూఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీ సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని సంభల్ లో న్యాయస్థానం ఆదేశాల మేరకు ఓ ప్రార్థనా మందిరంలో సర్వే చేస్తుండగా అల్లర్లు చెలరేగిన విషయం తెలిసిందే. ఈ అల్లర్లలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఆయన సోదరి ప్రియాంక గాంధీ వాద్రా బుధవారం సంభల్‌కు బయల్దేరారు. అయితే, వారిని ఘాజీపూర్ సరిహద్దు వద్ద పోలీసులు అడ్డుకున్నారు. బారికేడ్లను వారి వాహనాలకు అడ్డుపెట్టారు. సంభల్ వెళ్లేందుకు అనుమతి నిరాకరించారు. దీంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. పోలీసుల తీరుపై కాంగ్రెస్ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బారికేడ్లను ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. రాహుల్ కారు దిగి పోలీసులతో మాట్లాడినప్పటికీ వారు ఎలాంటి అనుమతీ ఇవ్వలేదు. చేసేదేమీ లేక రాహుల్, ప్రియాంక సరిహద్దు వద్దే వెనక్కి తిరిగారు. ఢిల్లీకి బయల్దేరారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ.. మేము సంభల్‌కు వెళ్లాలనుకున్నాం.. కానీ పోలీసులు అడ్డుకున్నారని చెప్పారు. 'సంభల్ వెళ్లేందుకు పోలీసులు మమ్మల్ని అనుమతించడం లేదు. అక్కడికి వెళ్ళడం నా హక్కు. కానీ వారు నన్ను అడ్డుకుంటున్నారు. సంభల్ వెళ్లి అక్కడి పరిస్థితుల గురించి తెలుసుకోవాలనుకుంటున్నాం. అక్కడ ఏం జరుగుతోందో చూడాలనుకుంటున్నాం. కానీ మమ్మల్ని అక్కడికి వెళ్లకుండా అడుగడుగునా అడ్డుకుంటున్నారు' అంటూ రాహుల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సంభల్‌కు వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడంపై ప్రియాంక గాంధీ స్పందించారు. రాహుల్ గాంధీ ప్రతిపక్ష నేత అని, ఆయనకు రాజ్యాంగపరమైన హక్కులు ఉన్నాయన్నారు.

**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
ఇంతకముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
MANAPPURAM HOME FINANCE LTD.
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, యూనిట్ 301 - 315, 3వ అంతస్తు, ఎ వింగ్, కనకియా వాల్ స్ట్రీట్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093, సంప్రదించు నెం. 022-68194000/022 - 66211000. బ్రాంచ్: వరంగల్

**అమ్మకం సహిత వేలం ప్రకటన**

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 క్రింద క్ర.సం. 1లో పేర్కొన్న రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులకు మేము ఈ అమ్మకపు నోటీసును జారీ చేస్తున్నాము, ఈ తేదీ నుండి 30 రోజులలోపు క్రింద పేర్కొనబడినట్లుగా వారి రుణ బాధ్యతను క్లియర్ చేయమని సలహా ఇస్తున్నాము. విఫలమైనచో బకాయిలను వసూలు చేసుకొనుటకు దిగువ తెలిపిన తేదీన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002లోని రూల్ 8లోని సబ్ రూల్ 6లోని సెక్షన్ 13(4) యొక్క నిబంధనల ప్రకారం ఈ క్రింద తెలపబడిన సెక్యూర్డ్ ఆస్తిని బహిరంగ వేలం ద్వారా విక్రయించబడును. క్ర.సం. 1లో పేర్కొన్న రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులకు సదరు చట్టము క్రింద వేలం నోటీసుగా కూడా ఇవ్వబడుతున్నది.

| క్ర. సం. | రుణ ఖాతా నెంబర్ | రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత/ల & హామీదారు/ల పేరు | స్థిరాస్తి వివరణ | స్వాధీనత తేది | రావల్సిన బకాయి మొత్తం రూ.లలో | రిజర్వు ధర మరియు బయానా మొత్తం రూ.లలో | ఆస్తి తనిఖీ తేది | వేలం తేది & సమయం |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | MLAP007 2003643 | నాసని అవంతిక & నాసని సూర్యచిరన్ | జి.పి. ఇం.నెం. 1-11/1, పులకుర్తి గ్రామం, దామెర మండలం, హన్మకొండ జిల్లా, వరంగల్, హనుమాన్ ఆలయం, తెలంగాణ, పిన్- 506342. | 04-11-2024 | 864438 | 2214216 & 553554 | 10-12-2024 | 05-01-2025న మ.3.00 గం.ల వరకు |

**వేలం ప్రదేశం:** మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, బిల్డింగ్ నెం: 1-8-525/ఎ, సాయి ఆర్కేడ్, బస్టాండ్ రోడ్ హనుమకొండ, వరంగల్, పిన్: 506001.
**నియమ నిబంధనలు:** (1) వేలంలో పాల్గొనేందుకు, కాగోరు బిడ్డర్లు "మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున డిడి ద్వారా బయానా నగదును డిపాజిట్ చేయాలి. (2) విజయవంతమైన బిడ్డర్ డిపాజిట్ చేసిన బయానాను మినహాయించి అతని/ఆమె పేరున నిర్ణయించబడిన అమ్మకము పై వెంటనే బిడ్ మొత్తంలో 25% చెల్లించాలి, మిగిలిన అమ్మకపు ధరను అమ్మకం తెలియజేసిన తేదీ నుండి 15 రోజులలోపు చెల్లించాలి. (3) విజయవంతమైన బిడ్డరు చెల్లింపులను అమలు చేయడంలో విఫలమైనట్లయితే లేదా ఏదైనా పద్ధతిలో అమ్మకపు నిబంధనలకు కట్టుబడి ఉండటంలో విఫలమైతే, ఇంతకముందు డిపాజిట్ చేసిన మొత్తం జప్తు చేయబడుతుంది మరియు అతను/ఆమె సదరు జప్తు చేసిన మొత్తంపై ఎటువంటి క్లెయిమును కలిగి ఉండరు. (4) ఏదైనా కారణం చేత, బహిరంగ వేలం రోజున, రిజర్వు ధర కార్యరూపం దాల్చకపోతే, అప్పుడు ఆ తర్వాత అనుకూలమైన తేదీన సంబంధిత ఆస్తితో లావాదేవీ చేయుటకు రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత/లు, హామీదారు/లు మరియు సాధారణ ప్రజలకు ఎటువంటి తదుపరి నోటీసు ఇవ్వకుండా టెండర్/ప్రైవేట్ ఒప్పందాన్ని పిలిచే హక్కు అధీకృత అధికారికి ఉంటుంది. (5) అమ్మకం "ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన ఉంటుంది, ఆసక్తి గల వ్యక్తులు ఆస్తిని ప్రభావితం చేసే ఆస్తి యొక్క టైటిల్ మరియు ప్రభుత్వం/ సెమీ ప్రభుత్వం డిపార్ట్‌మెంట్ నుండి క్లెయిమ్‌లు/బకాయిల ఏవైనా ఉంటే వాటి గురించి వారి స్వంత స్వతంత్ర విచారణలు జరుపుకోవాలి. ఈ ఆస్తులపై చెల్లించాల్సిన మరియు బకాయి ఉన్న ఏవైనా చట్టబద్ధమైన లేదా ఇతర బకాయిలను కొనుగోలుదారులు/బిడ్డర్లు మాత్రమే భరించాలి. ఆస్తిని బదిలీ చేయడానికి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు, బదిలీ రుసుము మొదలైన వాటితో కలుపుకొని అన్ని రకాల ఖర్చులు కొనుగోలుదారు మాత్రమే భరించాలి మరియు కంపెనీ ఏ విధంగానూ బాధ్యత వహించదు. (6) అధీకృత అధికారి అతని విచక్షణ మేరకు ఎటువంటి నోటీసు లేకుండా ఈ ప్రకటన / అమ్మకం యొక్క నిబంధనలు మరియు షరతులను జోడించడం లేదా తొలగించడం వంటి వాటికి ఎలాంటి కారణం లేకుండా అన్ని లేదా ఏవైనా బిడ్‌లను అంగీకరించడానికి లేదా తిరస్కరించడానికి లేదా వేలాన్ని వాయిదా వేయడానికి / రద్దు చేయడానికి హక్కును కలిగి ఉన్నారు. (7) బయానా మొత్తాన్ని చెల్లించడానికి కాగోరు బిడ్డరు వేలం తేది కంటే ముందుగా కార్యాలయ వేళలల్లో కంపెనీచే నిర్వహించబడిన ఆస్తి పత్రాల కాపీలను ధృవీకరించవచ్చును. (8) ఇది పైన తెలిపిన ఆస్తిని విక్రయించే ఆఫర్ కాదని గమనించగలరు. కానీ వేలం/బిడ్డింగ్‌లో పాల్గొనడం ద్వారా కొనుగోలు చేయడానికి ఆఫర్ చేయడానికి సాధారణ ప్రజలకు ఆహ్వానం మాత్రమే.

తేదీ: 05.12.2024, ప్రదేశం: వరంగల్ సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

## కొల్లాం జిల్లాలో రోడ్డు ప్రమాదం : బస్సును ఢీకొట్టిన లారీ.. ఒకరి మృతి

**తిరువనంతపురం:** కేరళ రాష్ట్రం కొల్లాం జిల్లాలో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. శబరిమల భక్తులతో వెళ్తున్న బస్సును లారీ ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఒకరు ప్రాణాలు కోల్పోయారు. దజను మందికిపైగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం తెల్లవారుజామున 3:45 గంటల ప్రాంతంలో ఆర్యన్‌కావు గ్రామంలో ఈ ఘటన చోటు చేసుకుంది. అతి వేగంగా వెళ్తున్న లారీ.. బస్సును బలంగా ఢీ కొట్టింది. దీంతో బస్సు రోడ్డు పక్కన 40 అడుగుల లోతులోకి పడిపోయింది. ఈ ఘటనలో ఒకరు ప్రాణాలు కోల్పోయారు. మృతుడు సేలంకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఈ ప్రమాదంలో చిన్నారులు, వృద్ధులు సహా మొత్తం 16 మంది తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రుల్లో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.

## తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ



**తిరుమల:** తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఒక కంపార్టుమెంట్‌లో మాత్రమే వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులకు 8 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 60,301 మంది భక్తులు దర్శించుకోగా 20,222 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.32 ఆదాయం వచ్చిందన్నారు. తిరుచానూరు పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఏడో రోజు బుధవారం అమ్మవారు గోవర్ధనగిరిధారియైన శ్రీ కృష్ణుని అలంకారంలో సూర్యప్రభ వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. మంగళవాయిద్యాలు, భక్తుల కోలాటాల నడుమ అమ్మవారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించారు.

## తిరుమలలో ఇన్‌స్టాగ్రామ్ రీల్‌పై నెటిజన్ల ఫైర్

**తిరుమల:** తిరుమలకు వెళ్లే దారిలో అలిపిరి గేటు వద్ద ఓ యువతి చేసిన ఇన్‌స్టాగ్రామ్ రీల్ ఇప్పుడు భక్తులకు ఆగ్రహం తెప్పిస్తోంది. అల్లు అర్జున్, సుకుమార్ కాంబినేషన్‌లో వస్తున్న పుష్ప 2 సినిమాలోని కిస్సిక్ పాటకు ఓ యువతి అదిరిపోయే స్టెప్పులు వేస్తూ వీడియో చేసింది. ఆ వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేసింది. సదరు యువతి ఇన్‌స్టాలో పోస్టు చేసిన ఆ రీల్ వెంటనే వైరల్‌గా మారింది. కానీ అది కాస్త భక్తులకు ఆగ్రహాన్ని తెప్పిస్తోంది. వ్యూస్ కోసం శ్రీవారి సన్నిధిని కూడా వదలడం లేదని భక్తులు మండిపడుతున్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో వ్యూస్ కోసం ఇలా తిరుమలలో పిచ్చి పిచ్చి వీడియోలు, ఫ్రాంక్‌లు చేయడం ఎక్కువైపోయిందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొద్ది రోజుల క్రితం తమిళనాడుకు చెందిన ఓ ఇన్‌ఫ్లూయెన్సర్ శ్రీవారి క్యూలైన్లలో ఫ్రాంక్ వీడియో చేశాడు. ఆ తర్వాత మాఢ వీధుల్లో వైసీపీ నేత దివ్వెల మాధురి ఫొటోషూట్ చేయడం దుమారానికి దారి తీసింది. ఇక ఇటీవల తిరుమల మెట్ల మార్గంలో వెళ్తుండగా అదిగో చిరుత అంటూ బిగ్‌బాస్ ఫేమ్, సీరియల్ నటి ప్రియాంక జైన్ చేసిన ఫ్రాంక్ వీడియో కూడా వివాదాస్పదమైంది. ఇలా ఇటీవల ఇన్‌ఫ్లూయెన్సర్‌లు చేస్తున్న వీడియోలను భక్తులు గుర్తుచేసుకున్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని టీటీడీని విజ్ఞప్తి చేస్తున్నారు.

## చెక్‌పోస్టులలో ఏసీబీ అధికారుల తనిఖీలు

**హైదరాబాద్:** రాష్ట్రంలోని పలు చెక్‌పోస్టుల్లో ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. పలు చెక్‌పోస్టుల్లో 7 ఏసీబీ బృందాలు సోదాలు నిర్వహించాయి. లెక్కలు చూపని నగదును ఏసీబీ బృందాలు సీజ్ చేశాయి. విష్ణుపురం చెక్‌పోస్టులో రూ. 86,500, భోరజ్(ఆదిలాబాద్) చెక్‌పోస్టులో రూ. 62,500, అలంపూర్ చెక్‌పోస్టులో రూ. 29,200 సీజ్ చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ఈ చెక్‌పోస్టుల్లో అవినీతికి పాల్పడుతున్న అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఏసీబీ అధికారులు స్పష్టం చేశారు.

## రాష్ట్ర గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీగా దాన కిశోర్

హైదరాబాద్:రాష్ట్ర గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీగా దాన కిశోర్ నియమితులయ్యారు. ఇప్పటివరకు ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్న బుర్రా వెంకటేశం వీఆర్ఎస్ తీసుకోవడంతో ఖాళీ ఆయన స్థానంలో దాన కిశోర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటికే పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శిగా, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీగా దాన కిశోర్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

## మిద్దె కూలి ఒకే కుటుంబంలో ముగ్గురు మృతి

**అమరావతి:** ఏపీలోని అనంతపురం జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. బుధవారం తెల్లవారుజామున జిల్లాలోని కుందుర్పిలో కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఒక ఇంటిపై నీరు నిలిచి దెబ్బతింది. దీంతో బుధవారం ఉదయం మిద్దె ఒక్కసారిగా కుప్పకూలడంతో అందులో ఉన్న ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందారు. మృతులను గంగన్న, శ్రీదేవి, సంధ్యగా పోలీసులు గుర్తించారు. మృతదేహాలకు పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

## కూటమి ప్రభుత్వం వైఫల్యాలపై

# వైసీపీ పోరుబాట


- కార్యాచరణ ప్రకటించిన వైఎస్ జగన్
- రైతుల సమస్యలు, కరెంట్ ఛార్జీలపై పోరుబాట
- జనవరి 3న ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆందోళనలు
- డిసెంబర్ 11న రైతు సమస్యలపై ర్యాలీలు
- కలెక్టర్లకు విజ్ఞాపన పత్రాలు అందజేత
- ఆరు నెలల పాలనలో అన్నింటా విఫలమైన ప్రభుత్వం
- మాజీ సీఎం వైఎస్ జగన్ ఆరోపణ
- తాడేపల్లి వైసీపీకార్యాలయంలో నాయకులతో సమావేశం



**అమరావతి:** ఏపీలోని కూటమి ప్రభుత్వంపై వైసీపీ పోరాటానికి సిద్ధమైంది. ఆరు నెలల పాలనతో కూటమి సర్కార్ అన్ని విభాగాలలో వైఫల్యం చెందిందన్న ఏపీ మాజీ సీఎం, పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైసీపీ పోరుబాట కార్యాచరణను ప్రకటించారు. తాడేపల్లిలోని వైసీపీ ప్రధాన కార్యాలయంలో వైఎస్ జగన్ పార్టీ జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు, ప్రధాన కార్యదర్శులు, రీజనల్ కోఆర్డినేటర్లతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వైసీపీ పోరుబాట కార్యాచరణ వివరాలు వెల్లడించారు. రాష్ట్రంలోని రైతుల సమస్యలు, కరెంట్ ఛార్జీలు, ఫీజు రీయింబర్స్‌మెంట్?పై పోరాటం చేయాలని వైసీపీ శ్రేణులకు వైఎస్ జగన్ పిలుపునిచ్చారు. డిసెంబర్ 11న రైతు సమస్యలపై ర్యాలీలు, కలెక్టర్లకు విజ్ఞాపన పత్రాలు ఇవ్వనున్నారు. రూ.20 వేల పెట్టుబడి సహాయం, ధాన్యానికి మద్దతు ధర ఇవ్వాలని కూటమి సర్కార్ ను డిమాండ్ చేయనున్నారు. ఉచిత పంటల బీమా పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వస్తే కరెంట్ ఛార్జీలు పెంచనని హామీ ఇచ్చి.. కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు కరెంట్ ఛార్జీలు పెంచా రని జగన్ ఆరోపించారు. రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీల పెంపు తక్షణం ఉపసంహరించుకోవాలని జగన్ డిమాండ్ చేయనున్నారు. కరెంట్ ఛార్జీల పెంపు సమస్యపై సంబంధిత కార్యాలయాలకు ప్రజలతోపాటు ర్యాలీగా వెళ్లి విజ్ఞాపన పత్రాలు వైసీపీ అందించనుంది. జనవరి 3న ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన బకాయిలు ఇవ్వాలని విద్యార్థులతో కలిసి కలెక్టర్లకు వినతిపత్రాలు ఇచ్చే కార్యక్రమం

# వీడిన సస్పెన్షన్

## మహారాష్ట్ర సీఎంగా ఫడ్నవీస్




**ముంబై :** గత 11 రోజులుగా నెలకొన్న సస్పెన్స్‌కు తెరపడింది. మహారాష్ట్ర నూతన సీఎంగా బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీస్ ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బుధవారం మహాయుతి కూటమి నేతలు గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను కలవనున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, డిప్యూటీ సీఎంలు దేవేంద్ర ఫడ్నవీస్, అజిత్ పవార్ గవర్నర్‌ను కలిసి తమ అభ్యర్థనను వినిపించనున్నారు. ప్రభుత్వ ఏర్పాటు విషయంపై గవర్నర్‌కు వివరించనున్నారు. బుధవారం ఉదయం జరిగిన బీజేపీ కోర్ కమిటీ సమావేశంలో.. సీఎంగా ఫడ్నవీస్ పేరును ప్రతిపాదించగా.. ఏకగ్రీవంగా ఆమోదించారు. రేపు (డిసెంబర్ 5న) ముంబై ఆజాద్ మైదాన్‌లో ఆయన సీఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు బీజేపీ వర్గాలు వెల్లడించాయి. సీఎంతోపాటు ఇద్దరు ఉపముఖ్యమంత్రుల ప్రమాణ స్వీకారం ఉంటుందని స్పష్టం చేశాయి. అజిత్ పవార్‌తోపాటు ఏక్‌నాథ్ షిండే డిప్యూటీ సీఎంలుగా ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు సమాచారం. షిండేకు మరిన్ని కీలక పదవులు ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ఇక ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు అమిత్‌షా, జేపీ నడ్డా, రాజ్‌నాథ్ సింగ్ సహా పలువురు కేంద్ర మంత్రులు, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

# రాయలసీమలో భారీ వర్షాలు

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌ను తరచూ పలకరిస్తున్న అల్పపీడనాలు, అకాల వర్షాలతో తిరుమల గిరుల్లోని జలాశయాలు నిండుకుండల్లా మారిపోయాయి. నిన్న మొన్నటి వరకు నీటిని పొదుపుగా వాడుకోవాలని, ఓ దశలో తిరుపతి నుంచి తిరుమలకు నీటిని కూడా తరలించాల్సి వస్తుందని భావించినా ఇప్పుడా అవసరం లేకుండా పోయింది. ఫెంగల్ తుఫాన్ ఎఫెక్ట్‌తో తిరుమలలో గత మూడు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వానలకు పాపవినాశనం, ఆకాశగంగ, గోగర్భం, కుమారధార, పసుపుధార జలాశయాల్లో నీటిమట్టం పూర్తి స్థాయికి చేరుకుంది. ప్రస్తుత నీటి నిల్వలు తిరుమలకు 270 రోజుల తాగునీటి అవసరాలకు సరిపోతాయని టీటీడీ అధికారులు అంచనా వేస్తున్నారు. గోగర్భం డ్యామ్ పూర్తి స్థాయి నీటి మట్టానికి చేరుకుంది. మిగిలిన డ్యామ్‌లో 90శాతం నిండాయి. తిరుమల కొండలపై ఉన్న ఐదు డ్యామ్‌లలో ఉన్న నీటితో 270రోజుల పాటు తిరుమల నీటి అవసరాలు తీరుతాయి. ఈ వేసవిలో భక్తులకు నీటి కష్టాలు ఉండకపోవచ్చు.

# మణుగూరులో భూకంపం

**- నాలుగు సెకండ్ల పాటు కంపించిన భూమి - ఇళ్లలో నుంచి జనం పరుగులు**




**మణుగూరు డిసెంబర్ 4( నినాదం న్యూస్) :**
మణుగూరులో బుధవారం ఉదయం 7 గంటల 26 నిమిషాల నుంచి 29 నిమిషాల వరకు భూమి మూడు సెకండ్ల పాటు కనిపించింది. భూకంప తీవ్రత మణుగూరులో దాని ప్రభావం అధికంగా కనిపించింది. మణుగూరు ప్రాంతమంతా సింగరేణి ఏరియా కావడంతో బొగ్గు బావులు ఓపెన్ కాస్ట్ మైన్స్‌తో భూకంప తీవ్రత అధికంగా కనిపించినట్లు అధికారులు అంచనా వేశారు. ప్రజలు ఎవరి పనులు వాళ్ళు బిజీగా ఉండడంతో ఒక్కసారిగా భూకంపం రావడంతో ప్రజలు ఉరుకులు పరుగులతో భయభ్రాంతులకు గురయ్యారు. భూకంపం వచ్చిన సమయంలో ఇల్లు పెద్ద పెద్ద భవనాలు ఒక్కసారిగా వణికిపోవడంతో ప్రజలు ఇళ్లల్లో నుంచి బయటికి పరుగులు పెట్టారు. మణుగూరు ఓసి టు సింగరేణి మైన్స్ లో భూకంప తీవ్రతతో మైన్స్ పరిసర ప్రాంతాల్లో భూమి పగుళ్లకు ఏర్పడినట్లు సమాచారం. వాహనాల్లో ప్రయాణించే ప్రజలకు భూకంప తీవ్రతను గుర్తించలేకపోయారు. ఇళ్లలో ఉన్న ప్రజలు భూకంప తీవ్రతతో పెద్ద శబ్దం రావడంతో ప్రజలు బెంబేలెత్తి ఇళ్లలోంచి రోడ్లపైకి వచ్చి చేరారు. భూకంప తీవ్రత మరికొంత అధికంగా ఉండి ఉంటే మణుగూరు ప్రాంతంలో పక్కా బిల్డింగులు నేలమట్టిమయ్యే అవకాశం ఉండేదని అధికారులు అంచనా వేస్తున్నారు. మూడు సెకండ్ల పాటు భూమి కనిపించడంతో మణుగూరు ప్రాంతంలో అనేక బిల్డింగ్ లకు క్రాకులు ఏర్పడినట్లు సమాచారం. భూకంప తీవ్రతతో పట్టణ ప్రాంతాల్లో కంటే అటవీ ప్రాంతంలో ఎక్కువగా ఉన్నట్లు అటవీశాఖ అధికారులు వేసిన అంచనా ప్రకారం సమాచారం రూఢీ అవుతుంది. మణుగూరు ప్రాంతం అంతా సింగరేణి ఏరియా కావడంతో గతంలో తవ్వి తీసిన అండర్ మైన్స్ తో భూకంప తీవ్రంగా కనిపించినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. భూగర్భ ప్రాంతంలో బొగ్గునంత తవ్వి తీసివేశారు కానీ ఆ అండర్ మైన్స్ లో తగినంత ఇసుక నింపకపోవడంతో, భూమిలో శక్తి బలహీన పడటం వలన భూకంప ప్రభావం ఎక్కువగా ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. భూకంపాలు వలన మణుగూరు ఏరియాలో రానున్న కాలంలో పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉన్నట్లు పరిశీలకులు భావిస్తున్నారు. ఇప్పటికే మణుగూరు ప్రాంతంలో మూడంతస్తుల బిల్డింగ్ లకు పరిమిషన్ ఇవ్వకుండా రెండంతస్తుల బిల్డింగ్ తోనే సరిపుచ్చుకుంటున్నారు. మణుగూరు అశ్వాపురం ఏడుల బయ్యారం ఫారెస్ట్ రేంజ్ పరిధిలో అటవీ ప్రాంతంలో కొన్ని వందల చెట్లు కూలిపోయినట్లు సమాచారం. ఇంకా ఫారెస్ట్ అధికారులు అంచనాల వేసే కార్యక్రమంలో సర్వే నిర్వహిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.



## తెలుగుదేశం పార్టీతోనే బడుగు బలహీన వర్గాల సంక్షేమం

**- జోరుగా టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం**
**- టిడిపి మండల అధ్యక్షుడు రామారావు**

**కారేపల్లి డిసెంబర్4 నినాదం న్యూస్:**
బడుగు బలహీన వర్గాల సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని టిడిపి సింగరేణి మండల అధ్యక్షుడు పోలూరి రామారావు అన్నారు. బుధవారం సింగరేణి మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్‌లో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాలను ఉన్నత స్థితికి తెచ్చేందుకే స్వర్గీయ ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని తెలుగు ప్రజలకు రాజకీయాల పట్ల అవగాహన కలిగించి అన్ని వర్గాలకు నేనున్నాను అని భరోసా కల్పించిన మహానుభావుడు స్వర్గీయ ఎన్టీ రామారావు అని కొనియాడారు. టిడిపి సభ్యత్వ నమోదుకు గ్రామాలలో మంచి స్పందన లభిస్తోందన్నారు. జోరుగా సభ్యత నమోదు కార్యక్రమం సాగుతోందని ఉత్సాహంగా పార్టీలో చేరేందుకు కార్యకర్తలు ముందుకు వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దూళిపాళ్ల భాస్కరరావు, కర్నాటి సీతారాములు, వేములూరి కోటాచారి, ఆవుల అంజయ్య, మల్లెంపాటి శ్రీనివాసరావు, సాల్కిద్వాలి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని జన్మదిన వేడుకలు



**కారేపల్లి డిసెంబర్ 04 నినాదం న్యూస్**
కారేపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అమ్మ ఫౌండేషన్ తరపునా ఖమ్మం జిల్లా ప్రజలకు అనునిత్యం అండగా ఉంటూ కష్టసుఖాలలో తోడుగా ఖమ్మం జిల్లా ప్రజలతో అమ్మగా పిలవబడే మల్లు నందిని ఆయురారోగ్యాలతో ఉండాలని తెలుపుతూ వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, టౌన్ ప్రెసిడెంట్ పొలగాని శ్రీను, జిల్లా వాణిజ్య ఉపాధ్యక్షుడు సురేందర్ మనియార్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు తాజుద్దీన్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మేదరి టోనీ, మాజీ కో ఆప్షన్ ఎండి హనీఫ్, కిసాన్ సెల్ అధ్యక్షుడు కడియాల సుధాకర్, సొసైటీ డైరెక్టర్లు అడ్డగోడ ఐలయ్య, మైనార్టీ సెల్ నాయకులు మజీద్ పాషా, షబ్బీర్, శంషుద్దీన్, యాకుబ్ అలీ, షఫీ , చందావత్ వినోద్, ఆధర్ల రాములు, చందర్, సాయి, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ బాల మల్లేష్ ఆశయాలను కొనసాగిస్తాం



**అల్వాల్, డిసెంబర్ 4(నినాదం న్యూస్)**
కామ్రేడ్ బాల మల్లేష్ ఆశయాలను కొనసాగిస్తాం అని ఏఐటియుసి నేతలు అన్నారు. ఏఐటియుసి అల్వాల్ పట్టణ సమితి , మున్సిపల్ అల్వాల్ పట్టణ సమితి ఆధ్వర్యంలో బుధవారం అల్వాల్ మున్సిపల్ కార్యాలయం దగ్గర కామ్రేడ్ బాల్ మల్లేష్ సంతాప సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే రవిచంద్రన్ కార్మికులను ఉద్దేశించి ప్రసంగిస్తూ కామ్రేడ్ బాల్ మల్లేష్ విద్యార్థి దశ నుండి యువజన పార్టీ నుండి అంచలంచెలుగా ఎదిగి పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్నికై పార్టీకి మరి కార్మికుల ఉద్యమంలో నిరంతరం పోరాటం నిర్వహిస్తూ బడుగు బలహీన పీడిత పేద ప్రజలకు అండగా ఉంటూ తేదీ 30 వ తేదీన తన స్వగ్రాంలో అకాల మృతి చెందాడని, ఈ మృతి కార్మిక ఉద్యమానికి పార్టీకి తీరని లోటు అని నాయకులు అన్నారు. వీరి మృతికి శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం తెలియజేశారు. ఈ సంతాప సభలో అన్నగారిన వర్గాల హక్కుల పోరాట సమితి నాయకుడు సీఎల్. యాదగిరి ప్రసంగిస్తూ బాల మల్లేష్ విద్యార్థి దశ నుండి అంచెలం చెలుగా ఎదిగి రాష్ట్ర పార్టీ స్థాయికి ఎదగడం ఈ ప్రాంత ప్రజలకు గర్వకారణమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మేడ్చల్ జిల్లా సమితి నాయకుడు జి మహేందర్, డీఎన్ శేఖర్, సయ్యద్ కౌసర్, జల్లి తిరుపతి, కే శ్రీనివాస్, బిఐ శ్రీనివాస్, డి నాగేష్, పి పద్మారావు జి రాజు, కార్మికులు పాల్గొన్నారు.

## రోడ్డు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

**అల్వాల్, డిసెంబర్ 4 (నినాదం న్యూస్)**
కౌకుర్ భరత్ నగర్ కాలనీలలో రేషన్ షాప్ నుండి హనుమాన్ టెంపుల్ వరకు రోడ్డు మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి కాలనీవాసులతోపాటు ఎక్స్ వర్డ్ మెంబర్ శోభన్ బాబు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి దేవేందర్, శ్యామ్ రావు పాల్గొన్నారు.



# రాజీ మార్గమే రాజ మార్గం

**- 14న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి**
**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్ రాజగోపాల్**




**ఖమ్మం, డిసెంబర్ 04 (నినాదం న్యూస్):**
రాజీ మార్గమే రాజా మార్గమని, రాజీ పడదగ్గ కేసులలో రాజీ పడి సత్వర న్యాయం పొందాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ టి. రాజగోపాల్ అన్నారు. బుధవారం జిల్లా కోర్టులోని న్యాయ సేవాధికార సంస్థ హాల్లో ఈ నెల 14న చేపట్టబోయే జాతీయ లోక్ అదా లత్ నిర్వహణపై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ, లోక్ అదాలత్‌లను కక్షిదారులు సద్వినియోగం చేసుకోని త్వరితగతిన కేసులను పరిష్కరిం చుకోవాలని అన్నారు. రాజీ మార్గంలో కక్షిదా రులు లోక్ అదాలత్ లను సద్వినియోగం చేసుకొని తమ కేసులను శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్నారు. సుప్రీంకోర్టు, రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు ఈ నెల 14న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు తెలిపారు. కేసులను రాజీతో ముగించేందుకు ఇలాంటి లోక్ అదాలత్ లు ఉపయోగ పడతాయన్నారు. ఎలాంటి ఫీజు లేకుండా న్యాయ సేవా సంస్థ సహకారంతో కేసులను పూర్తి చేసుకోవచ్చని ఆయన తెలిపారు. కేసులు రాజీ చేసుకోవడం ద్వారా అప్పీలు చేసుకోవడం ఉండదని, కోర్టు చుట్టూ తిరిగితే సమయం, డబ్బు వృధా అవుతుందని, లోక్ అదాలత్ ద్వారా కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. గత లోక్ అదాలత్ ద్వారా జిల్లాలో 10712 కేసులు పరిష్కరించి, రాష్ట్రంలో 7వ స్థానంలో నిలిచామన్నారు. ఇప్పటి వరకు జిల్లాలోని వివిధ కోర్టుల్లో 6277 కేసులు గుర్తించామని, ఇంకా కేసులు గుర్తించి, గత లోక్ అదాలత్ కంటే ఎక్కువ కేసుల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ నెల 14న వివిధ కోర్టుల్లో లోక్ అదాలత్ ప్రత్యేక బెంచ్ లుఏర్పాటుచేస్తామన్నారు. క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంక్ రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులు, రోడ్డు ప్రమాదం, డ్రంక్ అండ్ డ్రైవ్, పెట్టి కేసులు, ఇతర రాజీపడ్డ దగిన కేసుల్లో కక్షిదా రులు రాజీ పడాలని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా రాజీ మార్గంలో కేసుల పరిష్కారంతో కక్షిదారుల మధ్య సుహృద్భావ వాతావరణం తో పాటు, గ్రామాల్లో ప్రశాంతత నెలకొంటు ందని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి చంద్రశేఖర రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు నెరేళ్ల శ్రీనివాసరావు, న్యాయమూర్తులు, న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాముల నిత్య అన్నదానం ప్రారంభించిన సీఐ, ఇమ్మడి

**కారేపల్లి డిసెంబర్04 నినాదం న్యూస్**



కారేపల్లిలోని సాయిబాబా ఆలయం వద్ద మకర జ్యోతి అయ్యప్ప స్వామి మాలదారుల నిత్య అన్నప్రసాద కార్యక్రమాన్ని సీఐ బి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావులు బుధవారం ప్రారంభించారు. ముందుగా గురు స్వాములు సిఐ తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు తిరుపతిరావులతో ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలం రోజులపాటు అత్యంత భక్తి శ్రద్ధలతో దీక్ష చేపట్టి మకర జ్యోతి మాలదారులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం మంచి నిర్ణయం అన్నారు. ఇతర స్వాములకు సైతం మధ్యాహ్న సమయంలో బిక్షకు అవకాశం కల్పించడం అభినందించదగ్గ విషయం అన్నారు.అనంతరం గురుస్వాములు శాలువాతో ఇరువురిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు తిరుమల రామాచార్యులు, గురు స్వాములు గౌడుగు శ్రీనివాస్, బాలకృష్ణ, బోళ్ల కొమరయ్య, సతీష్, గౌడుగు నాగేశ్వరరావు, తొగర శ్రీను తదితరులు పాల్గొన్నారు.



**కొలను హనుమంత రెడ్డి ఆధ్వర్యంలో జీడిమెట్లలో**

## ఘనంగా ప్రజాపాలన విజయోత్సవాలు

**- ముఖ్యఅతిథిగా హాజరైన కోఆర్డినేటర్ పన్యాల శ్రవణ్ కుమార్ రెడ్డి**



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 4 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ ప్రజాపాలన విజయోత్సవాల సంబరాలలో భాగంగా బుధవారం 132 డివిజన్ జీడిమెట్లలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజాపాలన విజయోత్సవాల సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాలకు కో -ఆర్డినేటర్ ఇంచార్జి డా. పన్యాల శ్రవణ్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ లతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు. అనంతరం శ్రవణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతు గడిచిన సంవత్సర కాలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేపట్టిన ఆరు గ్యారెంటీలలోని రైతుభరోసా, మహిళ ఉచిత బస్సు, గృహజ్యోతి వంటి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రానున్న కాలంలో మహాలక్ష్మి వంటి మిగితా గ్యారెంటిలను కుడా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రంగయ్య, మధుసూదన్ రెడ్డి, నర్సింగ్ రావు, సతీష్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు బేకు పవని, సుజాత యాదవ్, లక్ష్మి, నాగమణి, భవాని, లక్ష్మి యాదవ్, యువజన కాంగ్రెస్ నాయకులు, ఐఎన్‌టియుసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# భక్తి ప్రపత్తుల మధ్య అయ్యప్ప స్వాముల ఇరుముడి





**ఆళ్లపల్లి డిసెంబర్ 4 నినాదం న్యూస్**
మండల పరిధిలోని మర్కోడు రామాలయం సన్నిధిలో మంగళవారం రాత్రి అయ్యప్ప స్వాముల మహా పడిపూజ మహోత్సవం తెల్లవారుజామున ఉదయం ఇరుముడి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనుగోజు నటరాజు గురుస్వామి ఆధ్వర్యంలో హరి హరసుతుడైన అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవం స్వామివారికి వివిధ రకాల అభిషేకాలు తదితర కార్యక్రమాలు అంగరంగ వైభవోపేతంగా అయ్యప్ప స్వామి నిర్వహించారు. అయ్యప్ప దైవాభిషేక సన్నిధిలో భక్తులతో పులకరించిపోయింది. స్వామియే శరణమయ్యప్ప.. శరణం శరణం అయ్యప్ప స్వామి.. అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో భక్తుల గానామృతంతో భక్తి తన్మయత్వం వెల్లి విరిసింది గురు స్వాముల పాటల బృందం ఆధ్వర్యంలో అయ్యప్పల పాటలు ఏరువాకతో మర్కోడు ప్రాంతమంతా పులకరించిపోయింది. డప్పు దరువులతో, కంజార వాయిద్యాలు, తాళ్ల భజనలతో ఆ ప్రాంతమంతా దేవా దేవుడు అయ్యప్ప స్వామి నామస్మరణతో తన్మయం చెందింది. అయ్యప్ప నామస్మరణతో పాటు గణనాథుడు సాయిబాబా, నాగరాజు, శ్రీకృష్ణుడు, విష్ణుమూర్తి, అమ్మవారు, శ్రీ వెంకటేశ్వర స్వామి కుమారస్వామి తదితర ముక్కోటి దేవతల పాటలన్నీ వినులు విందు చేసి అందరిని భక్తి సాగరంలో పాటల బృందం ఆధ్వర్యంలో ముంచేత్తాయి. అయ్యప్ప స్వామి పడిపూజ భక్తులను ఆధ్యాత్మిక ఆనంద డోలికల్లో ముంచెత్తింది... అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమాన్ని గురు స్వామి అయ్యప్పల ఆధ్వర్యంలో శాస్త్రత్తముగా నిర్వహించారు. అయ్యప్ప భజన మండలి అయ్యప్ప స్వాములతో దాదాపు గంటలపాటు నిర్వహించిన గానామృతం అందరి మదిలో ఆధ్యాత్మ శక్తిని పెంపొందించాయి అంబరావే.. దుర్గంబరావే..శివతాండవం.. గరల కంట ..గౌరీ వెంట.. గోపాలకృష్ణరా.. ఓం శ్రీ సాయి శ్రీ సాయి.. గణపతి సోదరా.. తీగ నాగన్న ఉయ్యాలో అంటూ.. తదితరు ఎన్నో పాటలతో భక్తులు తన్మయత్వం చెందారు. అయ్యప్ప స్వాములు అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహానికి పాలాభిషేకం గంగాభిషేకం పన్నీరు అభిషేకం కనకా అభిషేకంతో పాటు నవరసాలతో కూడిన వివిధ రకాలతో ప్రత్యేక అభిషేకాలు పాలాభిషేకం అష్టోత్తర నామాలతో పూజా కార్యక్రమం నిర్వహించారు దైవానికి సమస్త అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ అయ్యప్ప పడిపూజ కార్యక్రమం సందర్భంగా.. వివిధ గ్రామాల నుంచి వచ్చిన అయ్యప్ప స్వాములు ప్రత్యేక భక్తి పాటలతో పడి పూజకు వచ్చిన భక్తులను అలరింప చేశారు అనంతరం పడిపూజ కార్యక్రమంలో భాగంగా.. ముఖ్య ఘటమైన అయ్యప్పస్వామి 18 మెట్లను పూలమాల లతో అలంకరించి అయ్యప్ప గణపతి కుమారస్వామి పటాలను పెట్టి స్వామివార్లకు పూజలు నిర్వహించి గురు స్వామి అయ్యప్ప స్వాములు అంతా..18. మెట్లపై కర్పూర హారతి బిల్లలను వెలిగించడంతో స్వాములు భక్తులు నుండి ఓం శ్రీ స్వామియే శరణమయ్యప్ప అంటూ నామస్మరణలతో ఆ ప్రాంతం అంతా మారుమ్రోగింది అయ్యప్ప స్వాములు శరణ ఘోషల మధ్య భజనలు కీర్తనలు పాటలు పాడారు ఈ పడిపూజ అనంతరం అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక ఉయ్యాలలో పవళింపు సేవతో భక్తి గీతాలపనతో ఈ కార్యక్రమం ముగిసింది. రామాలయం సన్నిధిలో బుధవారం 41 రోజులు అయ్యప్ప మాల ధరించి కఠినమైన దీక్షలను ఆచరించిన అయ్యప్ప మాలదారులు గురు స్వామి నటరాజు స్వామి ఆధ్వర్యంలో దీక్ష పూర్తయిన సందర్భంగా ఇరుముడి కట్టుకొని శబరిమల అయ్యప్ప స్వామి దర్శన భాగ్యం కోసం పయనమయ్యారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద తెల్లవారుజాము నుండే ప్రత్యేక పూజలు హారతులు శరణు ఘోషల మధ్య ఇరుముడి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.





## ప్రతిఒక్కరూ స్వయం కృషితో ఎదగాలి

**- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



**కూకట్ పల్లి, డిసెంబర్ 4 (నినాదం న్యూస్):** పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ స్వయంకృషితో ఎదగాలని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కెపిహెచ్బి కాలనీ డివిజన్ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆలయ చైర్మన్ కుమారస్వామి సహకారంతో సెల్ వెల్ ఫౌండేషన్ సీఎండీ సుబ్బారావు ఆధ్వర్యంలో మహిళలకు ఉచితంగా టైలరింగ్ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ ఈ తరగతుల ప్రారంభానికి స్థానిక కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య వర్ధంతి సందర్భంగా టైలరింగ్ శిక్షణ తరగతుల కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని అన్నారు. టైలరింగ్ లో శిక్షణ తరగతులు పూర్తి చేసుకున్నవారికి సెల్ వెల్ ఫౌండేషన్ వారు 125 మంది మహిళలకు ఉచితంగా మిషన్లు అందిస్తామన్నారు. తమ వంతుగా 25 మందికి మిషన్లు అందిస్తామనీ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గత సంవత్సరం శిక్షణ తరగతులు ఇప్పించి 5వేల మంది మహిళలకు టైలరింగ్ మిషన్లు అందించామని గుర్తు చేశారు. కుమారస్వామి ఆధ్వర్యంలో మంచి కార్యక్రమాలు చేపడతారని ఈ శిక్షణ కార్యక్రమంలో ఎలాంటి సహకారం కావాలన్నా తమ వంతు సహాయం చేస్తామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ బాబురావు, రాజేష్ రాయి, వాసవి కన్యక పరమేశ్వరి, సెల్వెల్ ఫౌండేషన్ చైర్మన్ సుబ్బారావు, ఉప్పల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా విజయోత్సవాలు



**అల్వాల్, డిసెంబర్ 4 (నినాదం న్యూస్)** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్న సందర్భంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ సన్నిధిలో ఘనంగా సుదర్శన హోమం నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల అనుసారంగా ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు పురస్కరించుకొని లోక కళ్యాణార్థం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం వేంకటేశ్వర స్వామి ఉత్సవ మూర్తులకు అభిషేకం, మూల మూర్తులకు ప్రత్యేక అలంకరణ సంకట విమోచన ఆంజనేయ స్వామి వారికి అలంకరణలు నిర్వహించినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి ఏ బి రవీంద్ర రెడ్డి తెలిపారు. ఇట్టి కార్యక్రమాన్ని పురస్కరించుకొని లోక కళ్యాణం కోసం సుదర్శన హోమంను ఆలయ ప్రధాన అర్చకులు ముడంబై వేంకట రమణా చార్యులు, అర్చకులు తులసి వెంకట రమణా చార్యులు భక్తుల సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్లు ఉమేష్ సింగ్, రామదాసు సంతోష్, ముదిరాజ్ మాజీ ధర్మకర్తలు సానాది శంకర్, గణేష్ కన్న రవీందర్, ఆలయ జూనియర్ అసిస్టెంట్ సంద్ర సుధాకర్, అర్చకులు వేణు గోపాల చార్యులు, భక్తులు వెంకటేష్ యాదవ్, సంపత్ గౌడ్,సనా ది శంకర్,రాజు, తోరణాల సంజయ్ గుప్తా, నాగరాజ్, దినేష్, గాంధీ అపర్ణ, రత్న మాల, రేఖ, సునీత, రాజేశ్వరి,రత్న మాణిక్యం, లలిత, దేవి, శ్రావణి పాల్గొన్నారు.

## జగద్గిరిగుట్టలో ప్రజా పాలన విజయోత్సవాలు

**- ఉత్సవాలలో పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేసిన నేతలు**



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 4 (నినాదం న్యూస్)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ ప్రజాపాలన విజయోత్సవాల సంబరాలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలలో భాగంగా 126 డివిజన్ జగద్గిరిగుట్ట బస్సు స్టాప్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న నేతలు పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులను నిత్యవసర సరుకులు అందజేశారు. తెలంగాణ ప్రజాపాలన విజయోత్సవాల సంబరాల కో-ఆర్డినేటర్ ఇంచార్జి డా. పన్యాల శ్రవణ్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి హాజరై అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వరమ్మ, డివిజన్ అధ్యక్షులు గణేష్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఐలయ్య, నరేందర్ రెడ్డి, రవి, శ్రీనివాస్ చారీ, బూచి రెడ్డి,పిల్లి ఆంజనేయులు, వేణు గౌడ్, భరత్, ఆర్.కే, రామకృష్ణ, అఖిల్, రత్నేశ్వర్, రాంబాబు, మహిళ కాంగ్రెస్ నాయకురాలు స్వాతి, అనితా రెడ్డి, సన పాల్గొన్నారు.

## మహిళా సంఘాలకు పెద్దపీట

**- ఎమ్మెల్యే కాలే యాదయ్య**







**చేవెళ్ళ డిసెంబర్ 04(నినాదం న్యూస్):** తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనా విజయోత్స వాలను పురస్కరించుకొని మంగళవారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం శంకరపల్లి మున్సిపల్ కార్యాలయంలో విజయోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొన్నారు అనంతరం మహిళా సంఘాల బ్యాంకు లింకేజీ రూ.1.95 కోట్ల చెక్కులు పంపిణీ చేశారు.పురపాలక సంఘం కోత్తగా కొనుగోలు చేసిన రెండు (2) స్వచ్ఛ ఆటోల ప్రారంభించారు. అనం తరం పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు అత్యధిక ప్రాథమికరిస్తుందని, మహిళా సంఘాలకు రుణాలను సద్వినియోగం చేసుకో వాలని అన్నారు. ప్రతి ఒక్క మహిళా సామాజికంగా ఆర్థికంగా రంగంలో రాణిం చాలని, తమ పిల్లలను బాగా చదివించి భవిష్యత్తులో ప్రయోజకులుగా తీర్చిదిద్దాలని అన్నారు. మహిళలు ఒంటికి పరిమితం కాకుండా పారిశ్రామిక రంగాలలో ముందుకు రావాలని దానికి కావలసినంత సహాయం ప్రభుత్వం చేస్తుందని, ఇలాంటి అవకాశాలను ప్రతి ఒక్క మహిళ సద్యోగం చేసుకొని ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్,మునిసిపల్ కమీషనర్, వైస్ చైర్ పర్సన్, కౌన్సిల్ సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఫ్యాక్షనిస్టుల పాలననా...?

**- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**




**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 4 (నినాదం న్యూస్)** రాష్ట్రంలో జరుగుతుంది ప్రజా పరిపాలననా...? ఫ్యాక్షనిస్టుల పాలననా...? అని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మల్కాజ్ గిరి బిఆర్ఎస్ పార్లమెంట్ ఇంచార్జి రాగిడి లక్ష్మారెడ్డిలు అన్నారు. బుధవారం నాడు కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గండి మైసమ్మలోని మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా మాజీ మంత్రి హరీష్ రావుపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులపై ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయ్యింది. ఈ సంవత్సర కాలంలో 420 అబద్ధపు హామీలు, ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పి ప్రజలను మోసం చేశారు. రూ.2లక్షల రైతు రుణమాఫీ చేస్తామని, ఏడాది పూర్తయ్యినా ఇచ్చిన 420 హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయమని ప్రశ్నిస్తే రేవంత్ ప్రభుత్వం తప్పుడు కేసులు పెడుతున్నారని, ఎలాంటి ఆధారాలు లేకుండా మాజీ మంత్రి హరీశ్‌రావు కేసులు నమోదు చేయడం సరికాదన్నారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసే ముందు అవతలి వ్యక్తి ఎవరూ? వారి చరిత్ర ఏంటి, విశ్వసనీయత ఏంటీ అని పోలీసులు ఆలోచించాలని కోరారు. చక్రదర్‌గౌడ్ అనే చీటర్ వెళ్లి కేసు పెడితే ఎలాంటి ఆధారాలు లేకున్నా హరీశ్‌రావు లాంటి వ్యక్తిపై కేసు నమోదు చేస్తారా? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రశ్నిస్తే తప్పుడు కేసులు పెట్టడం హాస్యస్పదం అన్నారు. మేము కూడా కేసులు పెడతాం పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేస్తారా? పోలీసుల తీరును ప్రశ్నించారు. కొడంగల్ నియోజక వర్గంలోని కొండారెడ్డిపల్లిలో మాజీ సర్పంచ్ సాయిరెడ్డి తన చావుకు సీఎం రేవంత్‌రెడ్డి, ఆయన సోదరులే కారణం అని నోట్ రాసిపెట్టి ఆత్మహత్య చేసుకున్నాడు. కానీ పోలీసులు ఇప్పటి వరకు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదన్నారు. లగచర్లలో గిరిజనులను ఇబ్బందులకు గురిచేసిన ముఖ్యమంత్రి రేవంత్ సోదరుడు తిరుపతిరెడ్డి పోలీసులు ఎందుకు కేసు నమోదు చేయలేదు. ముఖ్మమంత్రి రేవంత్ రెడ్డి కేసీఆర్, కేటీఆర్, హరీశ రావులను బుల్డోజర్లు ఎక్కిస్తాం అని అంటున్నా పోలీసులు కేసులు నమోదు చేయడం లేదని, 100 రోజుల్లో హామీలన్నీ అమలు చేస్తామని చెప్పింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే కాదా తెలిపారు. రైతు రుణమాఫీ, రైతుబంధు, వృద్ధులకు, వికలాంగులు పింఛన్, మహిళలు 2500, కేసీఆర్ కిట్లు, నిరుద్యోగులకు భృతి, 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. అవన్నీ ఎందుకు ఇవ్వడం లేదని మాజీ మంత్రి హరీశ ప్రశ్నిస్తే వాటికి సమాధానం చెప్పలేక, తప్పుడు కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసం అన్నారు. కోర్టు ఎలాంటి ఆదేశాలు ఇవ్వకుండానే.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలతోనే మాజీ మంత్రి హరీశ్‌రావుపై కేసు నమోదు చేశారు. బీఆర్ఎస్ పార్టీని ఎదుర్కోలేక, ఇచ్చిన హామీలు అమలు చేయలేక, ప్రజలకు మౌళిక సదుపాయలు కల్పించలేక కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చతికల పడిపోయారు. బీఆర్ఎస్ పార్టీ నేతల గొంతు నొక్కాలని చూస్తే ఊరుకునే ప్రసక్తే లేదని వాపోయారు. ఫోన్ ట్యాపింగ్‌కు హరీశ్‌రావుకు ఎలాంటి సంబంధం లేదు.బీఆర్ఎస్ పార్టీ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే.. సమాధానం చెప్పలేకనే.. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారు. తక్షణ మే మాజీ మంత్రి హరీశ్ రావుపై పెట్టిన బూటకపు కేసును తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నామని వివరించారు.

### జీడిమెట్ల ఆర్టీసీ డిపోలో

## ఘనంగా వనభోజన ముగింపు వేడుకలు






**- ఆర్టీసీ ఉద్యోగులు సిబ్బంది అందరూ ఉమ్మడి కుటుంబ సభ్యులు**
**- ఆర్టీసీ మనుగడకు మరింత ఉత్సాహంతో ముందుకు తీసుకెళ్లాలి**
**- సికింద్రాబాద్ రీజినల్ మేనేజర్ ఎం రాజశేఖర్**

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 4 (నినాదం న్యూస్)** ఆర్టీసీలో పనిచేస్తున్న ఉద్యోగులు సిబ్బంది తమ కుటుంబ సభ్యులతో కలిసి సంవత్సరానికి ఒక్కరోజైనా ఆనందంగా గడిపేందుకు ఆర్టీసీ యాజమాన్యం ఏర్పాటు చేసిన కార్తీక మాస వనభోవచన ఉత్సవాలు జీడిమెట్ల ఆర్టీసీ డిపోలో మంగళ బుధవారాల్లో ఘనంగా నిర్వహించారు. కార్తీక మాస వనభోజన ముగింపు కార్యక్రమానికి సికింద్రాబాద్ రీజినల్ మేనేజర్ ఎం రాజశేఖర్, డిప్యూటీ ఆర్ఎం కవితతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆర్ఎం రాజశేఖర్ మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థ, సంస్థలో పని చేసే ప్రతి ఉద్యోగి సిబ్బంది ఉమ్మడి కుటుంబ సభ్యులుగా అభివర్ణించారు. ఉమ్మడి కుటుంబంలోని సభ్యులందరూ ఐకమత్యంతో ఉండి పని చేసినప్పుడే ఆ కుటుంబము బాగుపడిన విధంగా ఆర్టీసీ సమస్త మరింత మనుగడ సాధించేందుకు సంస్థలో పని చేసే ప్రతి ఉద్యోగి, సిబ్బంది సంయమనం పాటిస్తూ ప్రయాణికులతో స్నేహపూర్వకంగా మాట్లాడినప్పుడే సాధ్యమవుతుందన్నారు. ఆర్టీసీ సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి సంస్థ అభివృద్ధికి మరింత ముందు చూపుతో, తమ సొంత ఆస్తి అభివృద్ధికి అదే విధంగా ఆర్టీసీ అభ్యున్నతికి సమిష్టి కృషి చేయాలని సూచించారు. అనంతరం డిప్యూటీ ఆర్ ఎం కవిత మాట్లాడుతూ ఆర్టీసీలో పని చేస్తున్న ప్రతి ఉద్యోగి వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడిపేందుకు సమయాన్ని కేటాయించాలని పేర్కొన్నారు. అందులో భాగంగానే ఆర్టీసీ యాజమాన్యం ఆర్టీసీ ఉద్యోగులతో పాటు వారి కుటుంబ సభ్యులు ఇతర కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడిపేందుకు కార్తీక మాస వనభోజన వేడుకలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. కార్తీక మాస ముగింపు వేడుకల సందర్భంగా జీడిమెట్ల డిపోలో ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఉద్యోగులు వారి భాగస్వాములకు ఆర్టీసీ యాజమాన్యం నిర్వహించిన క్రీడా పోటీలు, పాటలు నృత్యం వంటి పోటీలను నిర్వహించి విజేతలకు రాజశేఖర్ చేతుల మీదుగా మెమెంటోలు బహుమతులను అందజేశారు. కార్తీక మాస వనభోజన ముగింపు ఉత్సవాలలో జీడిమెట్ల ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న ఉద్యోగులు సిబ్బంది వారి భాగస్వాములతో కలిసి హాజరై సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సహపంక్తి భోజనాల సందర్భంగా ఆర్ఎం రాజశేఖర్, డిప్యూటీఆర్ ఎం కవిత, డిపో మేనేజర్ ఆంజనేయులు, ఏ ఎం టి నీలమని, ఓఎస్ సునీత, ఎం ఎఫ్ సందీప్, ఇతర సూపర్వైజర్లు కార్తీక మాసం వనభోజన వేడుకల్లో పాల్గొని ఉద్యోగస్తులు అందరికీ స్వయంగా ఆహార పదార్థాలను వడ్డించారు. చివరగా ఆర్టీసీ సంస్థలో వినూతనంగా కార్తీకమాస వనభోజన వేడుకల ను ఏర్పాటు చేయించిన ఆర్టీసీ ఎండీ సజ్జనార్ కు జీడిమెట్ల ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో అధికారులు, ఉద్యోగస్తులందరూ కృతజ్ఞతలు తెలిపారు.





## సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా బొక్క బాలకృష్ణరెడ్డి



**చేవెళ్ల డిసెంబర్04(నినాదం న్యూస్):** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా మొయినాబాద్ మండలం కనకమామిడి గ్రామానికి చెందిన బొక్క బాలకృష్ణరెడ్డి నియమితులయ్యారు. ఈ శు భసందర్భంగా కొందరు శాలువా కప్పి సన్మానించగా.. మరికొందరు సోషల్ మీడియా వేదికగా శు భాకాంక్షలు చాటారు. సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నియమితులైన బాలకృష్ణరెడ్డి..గతంలో సీనియర్ నాయకుడిగా కొనసాగి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి విశేష కృషి చేశాడు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం తీవ్రంగా కృషి చేశారు. నా ఎన్నిక పట్ల ప్రత్యక్షంగా,పరోక్షంగా సహకరించిన ప్రతివారికి ప్రత్యేక ధన్యవాదములని బాలకృష్ణరెడ్డి తెలిపారు.

## అభివృద్ధి పనులలో రాజిపడే ప్రసక్తి లేదు

**- కార్పొరేటర్ హెచ్చరిక**



**అల్వాల్, డిసెంబర్ 4 (నినాదం న్యూస్)** కాంట్రాక్టర్లతో అధికారులు కుమ్మక్కై నాణ్యత లోపంతో అభివృద్ధి పనులు చేపడుతున్నారని ఆరోపణ నేపథ్యంలో అల్వాల్ డివిజన్‌లోని శ్రీనివాస్ నగర్ కాలనీలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. తదనంతరం ఆమె మాట్లాడుతూ నాణ్యత పరిమాణాలతో కూడిన సీసీ రోడ్డును వేయాలని నాణ్యతలో రాజీ పడేది లేదని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ అభిషేక్, వర్క్ ఇన్స్పెక్టర్ రామారావు, నరేందర్ రెడ్డి, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### ఆటో, టాక్సీ, డ్రైవర్ల న్యాయమైన సమస్యల పరిష్కారానికై

# బంద్‌ను జయప్రదం చేద్దాం

**సిఐటియు ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ**




**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 4 (నినాదం న్యూస్)** ఆటో టాక్సి డ్రైవర్ల న్యాయపరమైన సమస్యల పరిష్కారానికి డిసెంబర్ 7న ఒకరోజు ఆటో బ్యాక్ వ్యాన్ రాష్ట్రవ్యాప్త బంద్‌ను జయప్రదం చేయాలని కుత్బుల్లాపూర్ మండల సిపిఎం కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈఎస్ఐ చౌరస్తాలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కీలుకానీ లక్ష్మణ్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఆటో, ట్యాక్సీ, క్యాబ్ డ్రైవర్లకు ఇచ్చిన హామీల అమలుకై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆటో క్యాబ్ డ్రైవర్లు ఒకరోజు రాష్ట్ర వ్యాప్త బందును విజయవంతం చేసి తమ డిమాండ్ల సాధన కోసం చలో హైదరాబాద్ కు వేలాదిగా తరలి రావాలని కోరారు. గత పది సంవత్సరాల నుండి అధికారంలో ఉన్న ప్రభుత్వాలు ఆటో క్యాబ్ డ్రైవర్ల సమస్యలను పట్టించుకోకపోవడం వలన ఆటో క్యాబ్ డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులకు గురైనారు. ప్రస్తుత ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల మేనిఫెస్టోలో ఆటో క్యాబ్ డ్రైవర్లకు అధికారంలోకి రాగానే సంవత్సరానికి 12000 ఇస్తామని ప్రకటించారు. అదేవిధంగా ఆటో, మోటారు రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటివరకు ఎలాంటి సంక్షేమ పథకాలు అమలు చేయకపోగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించడం ద్వారా రాష్ట్రంలో ఉన్న ఆటో డ్రైవర్ల అందరికీ జీవనోపాధిపై పెద్ద దెబ్బ తగిలింది. నష్టపోయిన డ్రైవర్లను ఆదుకుంటామని రాష్ట్ర ముఖ్యమంత్రి, రవాణాశాఖ మంత్రి పలు సందర్భాలలో చెప్పారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఏర్పడి 12 నెలలు గడుస్తున్న ఆదుకున్న దాఖలాలు లేవు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా ఆటో డ్రైవర్ల జీవనోపాధి దెబ్బ తినడం వలన చాలామంది డ్రైవర్లు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారు. నష్టపోయిన డ్రైవర్లను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని నష్టపోయిన డ్రైవర్ల పక్షాన ఆటో సంఘాలు అనేకమైన ధర్నాలు, ఆందోళనలు నిర్వహించిన ఫలితం లేదన్నారు. హైదరాబాద్ నగరంలో గత 11 సంవత్సరాల నుండి పెరిగిన పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యవసర ధరలకు అనుగుణంగా ఆటో మీటర్ చార్జీలు పెంచాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నది. ఈ మీటర్ చార్జీలు పెంచకపోవడం వలన డ్రైవర్లు తీవ్రంగా నష్టపోయారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఆటో మీటర్ చార్జీలు పెంచి గ్రేటర్ హైదరాబాద్ నగరంలో కొత్త ఆటో పర్మిట్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఓలా, ఉబర్, రాపిడో ద్వారా అక్రమంగా నడిపిస్తున్న టూవీలర్లను నిషేధించాలి. ఆటోలకు థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలి. యాక్సిడెంట్ బీమాను 10 లక్షల కు పెంచి సాధారణ మరణాలకు వర్తింప చేయాలని కీలకండ్ లక్ష్మణ్ ప్రభుత్వాన్ని కోరారు. 50 సంవత్సరాలు నిండిన ఆటో డ్రైవర్లకు వృద్ధాప్య పెన్షన్లు కనీసం 5వేలు ఇవ్వాలి, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 2019 మోటార్ వాహనాల చట్టాన్ని రద్దు చేయాలి, రాష్ట్రంలో ఆటోలకు పార్కింగ్ స్థలాలు కేటాయించాలని సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వం టాక్సీ వాహనాలకు యూనిఫామ్ నిర్ధారణ చేయాలని ఈనెల ఏడో తారీఖున తలపెట్టిన ఆటో బందును జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఆటో యూనియన్ కుత్బుల్లాపూర్ మండల నాయకులు ఎస్కే ఖలీల్ ,వినయ్, సద్దాం, శ్రీనివాస్, యూనిస్, సయ్యద్, మహారాజ్, కాజా తదితరులు పాల్గొన్నారు.

# అంగారికా టౌన్షిప్‌లో అత్యాధునిక సౌకర్యాల కల్పనకు కృషి

- రెండు కోట్ల నిధులతో మట్టి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన
- మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కే. సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్, డిసెంబర్ 4(నినాదం న్యూస్ ) :** అంగారికా టౌన్షిప్ లో అత్యాధునిక సౌకర్యాలు వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సుడా వైస్ చైర్మన్, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పాయ్ తో కలిసి తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీ వద్ద గల అంగారక టౌన్ షిప్ అభివృద్ధి కోసం రూ.2కోట్ల మట్టి రోడ్ల నిర్మాణ పనులకు నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, తాను సుడా చైర్మన్ అయ్యాక స్థానిక ఎమ్మెల్యే సత్యనారాయణ తోపాటు జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ తో సమావేశమై అందరికా టౌన్షిప్ లో లబ్ధిదారులకు వసతులు కల్పించేలా చొరవ తీసుకోవాలని విన్నవించగానే వారు సానుకూలంగా స్పందించి తప్పకుండా అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చూడదామని ఇచ్చిన హామీ ప్రకారం నేడు ఈ బృహత్తర కార్యక్రమం కార్యరూపం దాల్చిందన్నారు.సుడాలో నిలువ ఉన్న నిధుల ద్వారా మట్టి రోడ్ల నిర్మాణం పూర్తి చేసుకొని, భవిష్యత్తులో చేయబోయే పనుల కోసం జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపమన్నారు. 800 మంది లబ్ధిదారుల ఆశలు అమ్ము చేయకుండా వారికి సౌకర్యాలు కల్పించే దిశగా చిత్తశుద్ధితో దామందరం కృషి చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కాగానే సుమారు 20 కోట్లతో పనులను ప్రారంభించేందుకు కసరత్తు చేస్తున్నామన్నారు. లబ్ధిదారుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్లాట్ల వరకు వెళ్లేందుకు మొదటగా రోడ్ల నిర్మాణం పూర్తి చేసుకొని మిగతా పనులన్నింటినీ ప్రణాళిక ప్రకారం పూర్తి చేసేందుకు తాను సుడా చైర్మన్ గా మనకు ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ తో కలిసి పనులను పూర్తి చేయడానికి కృషి చేస్తామన్నారు. ఇందులో ఎలాంటి అపోహలు అపనమ్మకాలు లేవని స్పష్టం చేశారు.

# మంత్రిని కలిసిన టీజీవో సంఘ నాయకులు

- జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి



**కరీంనగర్, డిసెంబర్4 (నినాదం న్యూస్) :** తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ కరీంనగర్ జిల్లా ఎన్నికలల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన టీజీవో సంఘ నాయకులందరూ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమిచ్చి సంఘ సభ్యులను పరిచయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి నూతనంగా ఎన్నికైనటువంటి గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు మడిపల్లి కాళీచరణ్ గౌడ్ ని కార్యదర్శి డా,అరవింద్ రెడ్డి గారిని వారి కార్యవర్గాన్ని అభినందిస్తూ ఉద్యోగులందరూ ప్రభుత్వానికి అండగా ఉంటు రాబోయే రోజుల్లో ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలన్నిటిని ఉద్యోగుల ప్రజలకు అందచేసి ప్రభుత్వానికి ఉద్యోగులకు మంచి పేరు తీసుకురావాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా టిఎన్జీవోల నాయకులు టీజీవో నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి మండలికి శుభాకాంక్షలు తెలిపారు. గత సంవత్సరం నుండి ప్రభుత్వం చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో ప్రభుత్వం సఫలమైందని అదేవిధంగా రైతులకు అండగా ఉంటూ రైతుప్రభుత్వం అని నిరూపించుకోవడంలో సఫలమైందని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంగేం లక్ష్మణరావు, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీ నాగరాజు, లైబ్రేరియన్ రామ్మోహన్, వెంకటేశ్వరరావు, రామచంద్రారెడ్డి, రాజేశ్వరి గడ్డం సుధాకర్, లక్ష్మీనరసింహారావు, రోహిత్ వీణ, మమత, అభినయ్ రెడ్డి, రాజు కొండల్ రెడ్డి, రాజమహేందర్ రెడ్డి, చంద్రకళ రాజశేఖర్ రెడ్డి, రాజశేఖర్, జోయల్ రాకేష్, హమీద్ షా , రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ సభను విజయవంతం చేయండి

- బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు



**జమ్మికుంట, డిసెంబర్ 4 (నినాదం న్యూస్) :** కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు 420 హామీలతో అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తవుతున్న ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తూ ప్రజలను మోసం చేశారని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేయడం కోసం గురువారం సాయంత్రం 4 గంటలకు హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద బిజెపి సభ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సభకు ముఖ్య అతిథిగా కరీంనగర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి రానున్నారని తెలిపారు. కావున బిజెపి నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని సంపత్ రావు ఒక ప్రకటనలో కోరారు.

# ఇల్లంతకుంటలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం

- యువకులను మోసం చేసి, ఉత్సవాలా..
- బీజేవైఎం నాయకుడు మట్ట పవన్ రెడ్డి



**జమ్మికుంట, డిసెంబర్ 4 (నినాదం న్యూస్) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందడం జరిగిందని, దీనికి నిరసనగా బుధవారం బీజేవైఎం ఆధ్వర్యంలో ఇల్లందకుంట మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీజేవైఎం నాయకుడు మట్ట పవన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి అనేకరకాల హామీలు ఇచ్చి అధికారంలోకి రావడం జరిగిందని, ముఖ్యంగా విద్యార్థులకు 5 లక్షల రూపాయలు విద్య భరోసా కింద ఇస్తానని చెప్పడం జరిగిందని, సంవత్సరానికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి, అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా యువకులను తీవ్రంగా మోసం చేశాడని పవన్ రెడ్డి తీవ్రంగా దుయ్యబట్టాడు. ముఖ్యమంత్రి అనే విషయాన్ని మరిచి చిల్లర మల్లర మాటలతో రాష్ట్ర పరువు తీస్తున్నాడని ఆరోపించాడు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఉత్సవాలు జరుపుకోవడం సిగ్గుచేటని చురకంటించాడు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి విద్యార్థులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని పవన్ రెడ్డి డిమాండ్ చేశారు. లేనట్లయితే రాబోయే రోజుల్లో విద్యార్థులను కలుపుకొని బీజేవైఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించాడు.ఈ కార్యక్రమంలో మట్ట పవన్ రెడ్డి,గుత్తికొండ రాంబాబు, మురహరి గోపాల్,చల్ల జగన్ రెడ్డి,చదువు ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోటీ పరీక్షల ఆశావహులకు వీఎన్ఆర్ చేయూత

- బీఏడ్, డీఏడ్ అభ్యర్థుల కై టెట్ ఉచిత కోచింగ్
- టీఎన్జీవో ఫంక్షన్ హాల్‌లో ఘనంగా ప్రారంభించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



**కరీంనగర్, డిసెంబర్ 4(నినాదం న్యూస్) :** విఎన్ఆర్ క్లాసెస్ ఆధ్వర్యంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న బిఈడ్, డీ ఈడ్ అభ్యర్థులకు ఉచిత టెట్ కోచింగ్ తరగతులను నిర్వహిస్తున్నట్లు పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం నగరంలోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నరేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు బాసటగా నిలిచేందుకు విఎన్ఆర్ క్లాసెస్ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ నిర్వహిస్తుమని ఈరోజు నుండి 30 రోజుల పాటు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిపుణులైన అధ్యాపకులచే శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ పరిధిలోని ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించానని పర్యటనలో భాగంగా చాలా మంది నిరుద్యోగులు వారి సమస్యలను తనకు వారి సమస్యలు తన దృష్టికి తీసుకు వచ్చారని వారి అభ్యర్థన మేరకు ఉచితంగా అల్ఫోర్స్ ఈ క్లాస్ యాప్ ను అందజేయగా అందులో ఇప్పటికే 50వేల మంది అభ్యర్థులు రిజిస్టర్ చేసుకున్నారని తెలిపారు అందులో 56 పోటీ పరీక్షలకు సంబంధించి స్టడీ మెటీరియల్ ఉంచినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమం లో కిడ్స్ ట్యుటోరియల్ నిర్వాహకులు సత్యం,టీచర్స్ అకాడమీ నిర్వాహకుడు చందు, రాచమల్ల రాజు, కేశిపెద్ది శ్రీధర్ రాజు, దొగ్గలి శ్రీధర్, సిరిశెట్టి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడిగా రాహుల్



**జమ్మికుంట,డిసెంబర్ 4 (నినాదం న్యూస్) :** గత రెండు నెలల కిందట రాష్ట్రవ్యాప్తంగా ప్రజాస్వామ్యబద్ధంగా యువజన కాంగ్రెస్ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో హుజరాబాద్ నియోజకవర్గ అధ్యక్షునిగా 28 మంది యువకులు పోటీ చేయగా ఆ ఎన్నికల ఫలితాలు యువజన కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిషన్ బుధవారం విడుదల చేయడం జరిగింది. ఈ ఎన్నికల్లో 3228 ఓట్లతో చల్లూరి రాహుల్ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడిగా గెలుపొందడం జరిగింది. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ నా గెలుపుకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు కి,టిపిసిసి ఎస్సీ డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు సంపత్ కి నాయకులకు కార్యకర్తలకు శ్రేయోభిలాషులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో నాకు అప్పగించిన బాధ్యతలను పార్టీ అభివృద్ధి కొరకు యువత సంక్షేమం కోసం పనిచేస్తానని ప్రణవ్ బాబు సూచన మేరకు పార్టీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కష్టపడి పనిచేసి పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తానని రాహుల్ తెలిపారు.

# ఇస్కాన్ టెంపుల్‌కు ఇచ్చిన భూమి ఎందుకు రద్దు చేశారో సీఎం చెప్పాలి

- కాంగ్రెస్ నాయకులకు దేవుళ్ళపై నమ్మకం లేదా కృష్ణుడి మీద ప్రేమ లేదా చెప్పాలి
- బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన 3 ఎకరాల భూమి తిరిగి టెంపుల్‌కు ఇవ్వాలి
- మాజీ సివిల్ సప్లై చైర్మన్, మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్



**కరీంనగర్, డిసెంబర్ 4(నినాదం న్యూస్) :** తెలంగాణ లో అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం అయంలో అన్ని మతాలను సమానంగా చూశామని మాజీ సివిల్ సప్లై చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు. మంగళవారం రోజున హోటల్ తారక్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ, ప్రతి పండగలకు కుల మతాలకు అతీతంగా కానుకలు ఇచ్చాం ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత అన్ని బంధు అయినవి కరీంనగర్ పట్టణం లో ఇస్కాన్ టెంపుల్ నిర్మాణం కొరకు అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం అధ్యతిమికత, దైవ చింతన కొరకు భగవాన్ శ్రీ కృష్ణుని గుడి కట్టడానికి జి ఓ విడుదల చేస్తూ నిధులు కూడ ఇచ్చాం పనులు మొదలు పెట్టాం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి టెంపుల్ నిర్మాణం కొరకు 3 ఎకరాల భూమి ఇచ్చాం. అప్పటి ప్రభుత్వం ఇచ్చిన 3ఎకరాల భూమి ఎందుకు రద్దు చేసారో, సిఎం రేవంత్ రెడ్డి బుధవారం రోజున పెద్దపల్లికి వచ్చే ముందే జావాబు చెప్పలన్నారు. దేవుని పై సిఎం, రాహుల్ గాంధీ కి ప్రేమ లేక రద్దు చేశారా, స్థానిక కాంగ్రెస్ నాయకులకు ఇష్టం లేదా చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వం నో అబ్జెక్షన్ ఇచ్చి ఎందుకు క్యాన్సల్ చేసారో ప్రజలకు చెప్పాలని , అప్పుడు కేసిఆర్ నిధులు ఇస్తే కాంగ్రెస్ నాయకులు గుడిని రాజకీయ కోణంలో చూస్తున్నారని ఎవరు అడ్డు వచ్చిన, గుడి నిర్మాణం కొరకు శ్రీ కృషణి భక్తులను కలుపుకొని నిరసనలు, ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. రద్దు చేసిన 3ఎకరాల భూమి తిరిగి ఇస్కాన్ టెంపుల్ కొరకు ఇచ్చి నిధులు మంజూరు చేయాలని కోరారు. మాజీ మంత్రి హరీష్ రావు పై భూటకపు కేసులు పెట్టి సిఎం బెదిరింపులకు గురి చేస్తున్నారని, బిఆర్ఎస్ శ్రేణుల పై కుట్రలు, బెదిరింపులకు పాల్పడిన భయపడేది లేదని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశం లో గుంజపడుగు హరి ప్రసాద్, కేంసారపు తిరుపతి, పెండ్యాల మహేష్, తుల భాస్కర్ రావు, పలువురు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# ప్రజల్లో పెరుగుతున్న భక్తి భావం

- భారీ సంఖ్యలో అయ్యప్ప దీక్ష తీసుకున్న భక్తులు



**జమ్మికుంట, డిసెంబర్ 4(నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణంలోని శ్రీ అయ్యప్పస్వామి దేవాలయంలో బుధవారం పెద్ద సంఖ్యలో భక్తులు అయ్యప్ప స్వామి మాల ధారణ గావించారు. ఆలయ అర్చకులు గొడవర్తి శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో సుమారు 70 మంది భక్తులు అయ్యప్ప మాలను ధరించి దీక్షను స్వీకరించారు. ఆలయ అర్చకులు ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపి వారికి మాలలు వేశారు. ఇప్పటికే ఆలయ పరిధిలో సుమారు 400 మంది మాల ధారణ చేసినట్లు ఆలయ అర్చకులు తెలిపారు. ఆలయంలో నిత్య లక్ష్మీ గణపతి హోమం తో పాటు మాలదారులకు బిక్ష కార్యక్రమం కొనసాగుతున్నదని శ్రీనివాస శర్మ తెలిపారు.

## కొత్తపల్లిలో ప్రపంచ వికలాంగుల దినోత్సవం

**- కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు**



**కరీంనగర్, డిసెంబర్ 4(నినాదం న్యూస్) :** స్థానిక కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ వికలాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు కౌన్సిలర్ నజియా, బాబా మండల విద్యాధికారి అబ్దుల్ అజీం అలాగే పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శ్రీలత అలాగే ఉర్దూ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆవేద హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు ఆటల, పోటీలు నిర్వహించడం జరిగింది. పిల్లలందరికీ బహుమతులు పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు అతిథులందరికీ మా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన చైర్మన్ ముఖ్యంగా కార్యక్రమంలో భోజనం స్పాన్సర్ చేసినటువంటి శ్రీదేవి సందీప్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. ఇట్టి కార్యక్రమంలో ఐఈఆర్ పి లు నీరజ దీప్తి , ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కౌన్సిలర్ కుటుంబాన్ని పరామర్శించిన ప్రణవ్



**జమ్మికుంట, డిసెంబర్ 4 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు,కౌన్సిలర్ పొనగంటి మల్లయ్య సోదరుడు పొనగంటి బుచ్చయ్య బుధవారం రోజు ఉదయం అనారోగ్య కారణాలతో తుది శ్వాస విడవగా బుచ్చయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్.అనంతరం మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రణవ్ వెంట కౌన్సిలర్ దేశిని సదానందం దేశిని కోటి సాయిని రవి పర్లపల్లి నాగరాజు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# తండ్రి బాటలో తనయుడు

- మృతుల కుటుంబాలను పరామర్శించిన తుమ్మేటి ప్రవీణ్ రెడ్డి





**జమ్మికుంట, డిసెంబర్ 4 (నినాదం న్యూస్) :** దివంగత నేత జమ్మికుంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి అడుగుజాడల్లో అతని కుమారుడు ప్రవీణ్ రెడ్డి నడుస్తున్నాడు. సమ్మిరెడ్డి బ్రతికున్నప్పుడు నియోజకవర్గంలో జరిగే ప్రతి కార్యక్రమానికి ఆయన హాజరై వారికి అండగా నిలబడే వారు. సమ్మిరెడ్డి మృతి తర్వాత ఆయన కుమారుడు ప్రవీణ్ రెడ్డి బుధవారం పలు మృతుల కుటుంబాలను పరామర్శించి వారిని ఓదార్చారు. జమ్మికుంట పట్టణంలో ఇటీవల మృతి చెందిన మాజీ ఎంపీపీ యెబుషి రామస్వామి మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు, బుధవారం జమ్మికుంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ప్రస్తుత కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్య సోదరుడు బుధవారం మృతి చెందగా వారి అంతిమయాత్రలో పాల్గొని మల్లయ్య కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే వీణవంక మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్ల కొండాల్ రెడ్డి తండ్రి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రవీణ్ రెడ్డి ని చూసి తండ్రికి తగ్గ తనయుడు అని కొనియాడారు.

# వ్యాసరచన పోటీలో పారమిత విద్యార్థుల ప్రతిభ



**కరీంనగర్, డిసెంబర్ 4(నినాదం న్యూస్) :** ప్రజా పరిపాలన వారోత్సవాలలో భాగంగా ప్రపంచ వన్యప్రాణి సంరక్షణ దినాన్ని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా లోని రాజీవ్ గాంధీ డీర్ పార్క్ లో అల్గునూర్ లోని పారమిత వరల్డ్ స్కూల్లో 8, 9వ తరగతి విద్యార్థిని,విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ అనే అంశం పై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. దీనిలో పారమిత వరల్డ్ పాఠశాలకు చెందిన కె. హర్ష తొమ్మిదవ తరగతి మొదటి బహుమతి, కే. నాని తొమ్మిదవ తరగతి రెండవ బహుమతి సూర్యతేజ 8వ తరగతి మూడవ బహుమతి గెలుపొందారు. వీరికి డీఎఫ్ఓ కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లా శ్రీమతి సిహెచ్ బాలమణి ఐఎఫ్ఎస్ ఫారెస్ట్ ఆఫీసర్ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ శౌకత్ హుస్సేన్, డిప్యూటీ రేంజర్ ఆనంద్ కుమార్, అటవీశాఖ సిబ్బంది పారమిత వరల్డ్ స్కూల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది. గెలుపొందిన విద్యార్థులను అభినందిస్తూ పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఈ ప్రసాద్ రావు ప్రతి విద్యార్థి తన వంతుగా కనీసం 10 మొక్కలను నాటాలని సూచించారు. ఈ కార్యక్రమములో పాఠశాల డైరెక్టర్ వి.యు.ఎం ప్రసాద్, ప్రిన్సిపాల్ ఎం. శ్రీకర్, పాఠశాల ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు పాల్గొని విజేతలను అభినందిస్తూ, తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# యువజన కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షులుగా పంజాల కృపసాగర్ ఎన్నిక



**కరీంనగర్, డిసెంబర్ 4(నినాదం న్యూస్) :** కరీంనగర్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా పంజలా కృపసాగర్ ఎన్నికైన్నారు ఈ సంవత్సరం ఆగస్టు లో జరిగిన ఈ ఎన్నికలు ఆన్లైన్ లో జాతీయ యువజన కాంగ్రెస్ ఎన్నికలు నిర్వహించిగా ఈ ఎన్నికల లో మంత్రి పొన్నం ఆసిస్సుల తో పోటీ చేసిన కృప సాగర్ ఓటు హక్కు పొందిన ప్రతి యువకులు ఓటు వేసే అవకాశం కల్పించింది. ఈ ఎన్నికల లో గెలుపొందిన కృపసాగర్ మాట్లాడుతూ, నన్ను ఓటువేసి గెలిపించిన ఓటర్లకు, యువజన కాంగ్రెస్ సభ్యులకు, కాంగ్రెస్ పార్టీకి ధన్యవాదములు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పటిష్టత కు యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.


# చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లో రాణించాలి



**జమ్మికుంట, డిసెంబర్ 4 (నినాదం న్యూస్) :** చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లో ను రాణించాలని మాంటిస్సోరి అకాడమిక్ డైరెక్టర్ విష్ణుమహంతి భరత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని మాంటిస్సోరి పాఠశాలలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమానికి హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న నిమ్మటూరి మిథున ఏడవ తరగతి చదువుతున్న మాటూరి అవిఘ్నలు రాష్ట్రస్థాయి హాకీ పోటీలలో కరీంనగర్ జిల్లా జట్టులో రాణించి విజయం సాధించడం అభినిందనీయమని,వీరు ఈనెల 8 నుంచి 14 వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని మాండుసర్ లో జరిగే జాతీయ స్థాయి బాలికల అండర్ 14 హాకీ క్రీడా పోటీల్లో ఎంపికైనందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు.అలాగే ప్రతి విద్యార్థి వారిని ఆదర్శంగా తీసుకొని చదువుల్లో రాణిస్తూనే క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గీతాషాజు, డైరెక్టర్స్ షాజూ థామస్, గంద్ర సుధాకర్ రెడ్డి, నూకల శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.


## స్కిప్పింగ్ అంటే
# పిల్లల ఆటే కాని ...!

స్కిప్పింగ్ అంటే చిన్న పిల్లలు ఆడే ఆట మాత్రమే అని ఇప్పటికీ కొందరు అనుకుంటూ ఉంటారు. అందుకే వ్యాయామాల్లో కొందరు తాడాటను తేలిగ్గా తీసుకుంటారు. అయితే, స్కిప్పింగ్ చాలా ప్రభావవంతమైన వ్యాయామం. దీనివల్ల పూర్తి ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. తాడు తగలకుండా ఎగురుతూ చేసే ఈ స్కిప్పింగ్‌లో చాలా అవయావాలను ఉపయోగించాల్సి వస్తుంది. ఇదో ఫుల్ బాడీ వర్కౌట్ అవుతుంది.



### బరువు తగ్గేందుకు భేష్

స్కిప్పింగ్ చేయడం వల్ల శరీరంలో జీవక్రియ మెరుగ్గా అవుతుంది. దీనివల్ల క్యాలరీలు ఎక్కువగా బర్న్ అవుతాయి. దీంతో బరువు తగ్గేందుకు ఈ స్కిప్పింగ్ చాలా ఉపయోగపడుతుంది. స్కిప్పింగ్?లో కాళ్లు, చేతులు, నడుము, భుజాలతో పాటు శరీరంలోని చాలా కండరాలు ఇన్వాల్వ్ అవుతాయి. శరీరంలో పేరుకుపోయిన కొవ్వు కరిగేందుకు స్కిప్పింగ్ ఉపయోగపడుతుంది. బరువు తగ్గాలని అనుకునే వారి వారు వర్కౌట్లలో స్కిప్పింగ్?ను తప్పకుండా చేర్చుకోవాలి.



### గుండెకు చాలా మంచిది

స్కిప్పింగ్‌లో గెంతడం ప్రధానంగా ఉంటుంది. తాడు తగలకుండా ఓ లయ ప్రకారం వేగంగా ఎగరాల్సి ఉంటుంది. ఇలా జంప్ చేస్తుండటంతో గుండె కొట్టుకునే వేగం పెరుగుతుంది. దీంతో గుండెకు ఆక్సిజన్ మెరుగ్గా అందుతుంది. దీనివల్ల గుండె ఆరోగ్యానికి మేలు జరగుతుంది. గుండె పనితీరు మెరుగు పడుతుంది. గుండె కండరాలకు పోషకాల సరఫరా బాగా అవుతుంది. స్కిప్పింగ్ డైలీ చేయడం వల్ల గుండె వ్యాధుల రిస్క్ తగ్గుతుంది.

### స్టామినా పెరుగుతుంది

స్కిప్పింగ్ వల్ల బాడీ స్టామినా బాగా పెరుగుతుంది. అవయవాల పనితీరు అధికం అవుతుంది. ఊపిరితిత్తుల సామర్థ్యం కూడా పెరుగుతుంది. శరీరంలో రక్తప్రసరణ మెరుగ్గా అవుతుంది. దీంతో శరీరం చాలా చురుగ్గా మారుతుంది.

### కండరాల దృఢత్వం

స్కిప్పింగ్ చేయడం కండరాలకు చాలా మేలు చేస్తుంది. స్కిప్పింగ్ రెగ్యులర్‌గా చేస్తే కాళ్లు, తొడలు, చేతులతో పాటు చాలా భాగాల్లో కండరాల దృఢత్వం పెరుగుతుంది. కండరాల శక్తి అధికం అవుతుంది.

### ఎముకల కోసం..

స్కిప్పింగ్ చేయడం వల్ల ఎముకల బలానికి చాలా తోడ్పడుతుంది. జంపింగ్ చేయడం కటి ఎముకల సాంద్రత మెరుగవుతుంది. ముఖ్యంగా మహిళలకు ఈ విషయం ఉపయోగకరంగా ఉంటుంది. ఎముకల దృఢత్వం పెరిగేందుకు స్కిప్పింగ్ ఎంతో సహకరిస్తుంది.

### ఒత్తిడి నుంచి ఉపశమనం

స్కిప్పింగ్ చేయడం వల్ల మానసిక ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుంది. మానసిక ఒత్తిడి తగ్గుతుంది. స్కిప్పింగ్ చేసే సమయంలో పూర్తి శ్రద్ధ తాడు తగలకుండా ఎగరడంపై ఉంటుంది. ఏకాగ్రత అంతా దానిపైనే పెడతారు. మానసిక ఒత్తిడి, ఆందోళన తగ్గేందుకు ఇది ఉపకరిస్తుంది. జ్ఞాపకశక్తి పెరిగేందుకు కూడా స్కిప్పింగ్ తోడ్పడుతుంది.



## బఠానీలే కదా అని
# లైట్ తీసుకుంటున్నారా?

అవని

పచ్చి బఠానీలు వంటకాల్లో రుచికి మాత్రమే చాలా మంది అనుకుంటుంటారు. వీటిలో పెద్దగా పోషకాలు ఏమీ ఉండవనుకుంటూ లైట్?గా తీసుకుంటుంటారు. అందుకే వీటిని విడిగా చాలా మంది తినరు. అలాగే, స్పెషల్ వంటకాల్లో తప్ప చాలా మంది రెగ్యులర్‌గా వాడరు. అయితే, కాయధాన్యాలకు చెందిన ఈ పచ్చిబఠానీల్లో కీలకమైన విటమిన్స్, మినరల్స్ సహా పోషకాలు మెండుగా ఉంటాయి. తప్పకుండా ఆహారంలో వీటిని తీసుకుంటే ఆరోగ్యానికి ప్రయోజనాలు కలుగుతాయి.





### క్యాన్సర్ రిస్క్ తగ్గిస్తుంది

పచ్చి బఠానీల్లో యాంటీఆక్సిడెంట్లు చాలా ఎక్కువగా ఉంటాయి. సాపోనిన్స్ కూడా అధికం. అందుకే వీటిని తరచూ తింటే క్యాన్సర్ కారకాలను అడ్డుకునేందుకు సహకరిస్తాయి. క్యాన్సర్ వచ్చే రిస్కును పచ్చి బఠానీలు తగ్గించగలవు. అందుకే పూర్తిస్థాయి ఆరోగ్యానికి మేలు చేసే బఠానీలను రెగ్యులర్‌గా ఆహారాల్లో తీసుకోవాలి. ఉడికించుకొని నేరుగా కూడా తినొచ్చు.

### రోగ నిరోధక శక్తి మెరుగు




పచ్చి బఠానీల్లో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సీ పుష్కలం. అందుకే వీటిని తినడం వల్ల శరీరంలో రోగ నిరోధక వ్యవస్థకు మేలు జరుగుతుంది. రోగాలతో శరీరం పోరాడే శక్తిని ఈ బఠానీలు పెంచగలవు. అందుకే ప్రతీ రోజు ఆహారంలో పచ్చి బఠానీలు తింటే ఆరోగ్యంగా ఉండేలా తోడ్పడతాయి.

### పచ్చి బఠానీలో పోషకాలు ఇలా..

పచ్చి బఠానీల్లో విటమిన్ ఏ, విటమిన్ సీ, విటమిన్ బీ6, విటమిన్ కే, ఐరన్, కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, ప్రోటీన్, ఫోలేట్, ఫైబర్ లాంటి కీలకమైన పోషకాలు ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయి.

### జీర్ణం, బరువు తగ్గడం



పట్టి బఠానీలు తినడం వల్ల జీర్ణవ్యవస్థ కూడా మెరుగవుతుంది. ఆహారం త్వరగా జీర్ణయ్యేందుకు ఇవి తోడ్పడతాయి. ఇందులోని ఫైబర్ దీనికి సహకరిస్తుంది. పేరుల వ్యాధుల రిస్కును కూడా పచ్చి బఠానీలు తగ్గిస్తాయి. కడుపులో మంచి చేసే బ్యాక్టీరియాను పెంచగలవు. జీర్ణక్రియను మెరుగుపరిచి బరువు తగ్గేందుకు కూడా బఠానీలు ఉపకరిస్తాయి. క్యాలరీలు తక్కువగా ఉండడం వల్ల వెయిట్ లాస్ డైట్?లనూ వీటిని తీసుకోవచ్చు.

### బ్లడ్ షుగర్ లెవెల్స్ నియంత్రణ



శరీరంలో బ్లడ్ షుగర్ లెవెల్స్ నియంత్రణలో ఉండేందుకు కూడా పచ్చి బఠానీలు సహకరిస్తాయి. వీటిలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. ఫైబర్, ప్రోటీన్ పుష్కలంగా ఉంటాయి. దీంతో ఇవి తింటే రక్తంలో షుగర్ లెవెల్స్ ఒకేసారి ఎక్కువగా పెరగవు. చక్కెర స్థాయి అదుపులో ఉండేలా కూడా ఇవి తోడ్పడతాయి. అందుకే డయాబెటిస్ ఉన్న వారు కూడా వీటిని తినొచ్చు.

### గుండెకు మేలు



రెగ్యులర్‌గా వచ్చి బఠానీలు తింటే గుండె సమస్యలు లాంటి దీర్ఘకాలిక వ్యాధుల రిస్క్ తగ్గుతుంది. వీటిలో మెగ్నీషియం, పొటాషియం లాంటి ఆరోగ్యకరమైన మినరల్స్ ఉంటాయి. ఫైబర్ మెండుగా ఉంటుంది. దీంతో శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గేందుకు బఠానీలు తోడ్పడతాయి. విటమిన్ సీ కూడా ఇందుకు సహకరిస్తుంది. దీంతో గుండె ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. గుండె వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది. అందుకే వీలైనంత మేర బఠానీలను రోజువారి ఆహారం తీసుకుంటే ఆరోగ్యం మెరుగ్గా ఉండేందుకు ఉపకరిస్తాయి.




## NINADAM
# MARKET


# ఇండియన్ నేవీ చేతికి అత్యంత శక్తివంతమైన డ్రోన్..

అదానీ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ కంపెనీ తయారు చేసిన దృష్టి-10 స్టార్లైనర్ డ్రోన్ను భారత నావికాదళం అందుకుంది. అదానీ సరఫరా చేసిన రెండో డ్రోన్ ఇది. సముద్రంలో కదులుతున్న నౌకలపై నిఘా ఉంచేందుకు, సముద్ర రంగం భద్రతకు ఈ డ్రోన్లు ఉపయోగపడతాయి. జనవరి 2024లో, మొదటి విజన్-10 స్టార్లైనర్ డ్రోన్ నేవీకి డెలివరీ చేశారు. భారత సైన్యం కూడా ఈ డ్రోన్లను అందుకుంది.. అదానీ డిఫెన్స్ ఏరోస్పేస్ కంపెనీ, ఇజ్రాయెల్ ఎల్బిట్ సిస్టమ్స్ కంపెనీతో కలిసి దృష్టి-10 (Drishti-10) స్టార్ లైనర్ డ్రోన్ను తయారు చేసింది. ఇది ప్రాథమికంగా ఎల్బిట్ సిస్టమ్స్ హెర్మేస్-900 డ్రోన్ భారతీయ వెర్షన్... దృష్టి-10 స్టార్లైనర్ డ్రోన్ ఎల్బిట్ సిస్టమ్స్ ద్వారా ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొంటుంది.. ప్రపంచంలోని అత్యంత శక్తివంతమైన డ్రోన్లలో హీర్మేస్-900 ఒకటి. హీర్మేస్-900 అత్యంత శక్తివంతమైన డ్రోన్ గా గుర్తించబడింది. దీని తర్వాత MQ-9 రీపర్, గ్లోబ్ హాక్, బోయిరాక్టార్ TB2, వింగ్ లూంగ్-2 ఉన్నాయి. ఇది 30,000 అడుగుల ఎత్తుకు చేరుకోగలదు. 36 గంటలపాటు నిరంతరంగా దీనిని ఉపయోగించవచ్చు.. దాదాపు ఒక టన్ను బరువున్న ఈ డ్రోన్ దాదాపు 450 కిలోల పేలోడ్తో పనిచేస్తుంది. సముద్ర ప్రాంతం.. సరిహద్దులను కాపాడేందుకు, శత్రువులపై నిఘా ఉంచేందుకు, భద్రతను పెంచేందుకు ఈ డ్రోన్ ఎంతగానో ఉపయోగపడుతుంది. అదే డ్రోన్ను ఇజ్రాయెల్ కంపెనీతో కలిసి అదానీ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ భారతదేశంలో తయారు చేస్తోంది. ఇది హైదరాబాద్ లోని ఫ్యాక్టరీలో తయారవుతోంది. చేస్తోంది. ఇది హైదరాబాద్ లోని ఫ్యాక్టరీలో తయారవుతోంది. జూన్లో, భారత సైన్యం దృష్టి-10 డ్రోన్ను అందుకుంది. ఇది భారతదేశం-పాకిస్తాన్ సరిహద్దులో నిఘా కోసం ఉపయోగిస్తున్నారు. అదేవిధంగా, జూన్ లో సైన్యం మరో డ్రోన్ను కూడా అందుకుంది. ఇలా భారత సైన్యం మొత్తం నాలుగు డ్రోన్లను అందుకోనుంది. సరికొత్త స్పెసిఫికేషన్లతో.. UAV సిస్టమ్ ఎయిర్వర్థినెస్ కోసం NATO STANAG 4671 (ప్రామాణిక ఒప్పందం 4671) సర్టిఫికేషన్తో ఉన్న ఏకైక ఆల్-వెదర్ మిలిటరీ



ప్లాట్ఫామ్ తోపాటు.. గగనతలంలో ఎక్కడికైనా ఎలాంటి పరిస్థితుల్లోనైనా ప్రయాణించడానికి వీలుగా ఉంటుంది. MALE ప్లాట్ఫామ్ ఇటువంటి అధునాతన పేలోడ్ సూట్లు.. విభిన్న సామర్థ్యాలు ఉన్నాయి.. ఇది భారతీయ నావికాదళం సముద్ర నిఘాలో ఆధిపత్యం చెలాయించడానికి వీలుపల్పిస్తుందని భద్రతా బలగాలు పేర్కొంటున్నాయి. MALE అంటే మీడియం ఆల్టిట్యూడ్ లాంగ్ ఎండ్యూరెన్స్.. ఇది 10,000 నుంచి 30,000 అడుగుల ఎత్తులో ప్రయాణించగల ఒక రకమైన మానవరహిత వైమానిక వాహనం UAV. MALE UAVలు సాధారణంగా నిఘా.. భద్రత కోసం ఉపయోగిస్తారు..

## వరుసగా నాలుగో రోజు..
# లాభాల్లో సూచీలు..



దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా నాలుగో రోజు లాభాల్లో ముగిశాయి. బ్యాంకింగ్, రియల్టీ స్టాక్స్ కొనుగోళ్లతో మార్కెట్లు లాభపడ్డాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 81,036.22 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. మధ్యాహ్నం వరకు ఒక్కసారిగా పడిపోయింది. తిరిగి కోలుకొని చివరకు లాభాల్లో ముగిసింది. ఇంట్రాడేలో 80,630.53 పాయింట్ల కనిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. గరిష్ఠంగా 81,245.39 పాయింట్ల వరకు పెరిగింది. చివరకు 110.58 పాయింట్ల లాభంతో 80,956.33 వద్ద స్థిరపడింది. ఇక నిఫ్టీ 10.30 పాయింట్లు పెరిగి 24,467.45 వద్ద ముగిసింది.

ట్రేండింగ్‌లో దాదాపు 2,307 షేర్లు పురోగమించగా, 1,507 షేర్లు పతనమయ్యాయి. మరో 95 షేర్లు మాత్రం మారలేదు. నిఫ్టీలో హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, అపోలో హాస్పిటల్స్, ఎన్‌టీపీసీ, బజాజ్ ఫిన్‌సర్వ్ టాప్ గెయినర్స్‌గా నిలిచాయి. భారతీ ఎయిర్‌టెల్, సిప్లా, బజాజ్ ఆటో, టాటా మోటార్స్, అదానీ పోర్ట్స్ నష్టపోయాయి. సెక్టోరల్ ఫ్రంట్‌లో ఆటో, ఎఫ్‌ఎంసీసీ ఒక్కొక్కటి 0.7శాతం క్షీణించగా.. ఐటీ, మీడియా ఒక్కొక్కటి 0.5 శాతం, రియాల్టీ, పీయూఎస్ బ్యాంక్ రంగాల షేర్లు 2శాతానికి పైగా లాభపడ్డాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ దాదాపు ఒకశాతం లాభపడగా.. స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.6 శాతం పెరిగింది

# జీఎస్టీలో కొత్తగా మరో శ్లాబ్..

జీఎస్టీలో కొత్తగా మరో శ్లాబ్ను తెచ్చే యోచనలో ఉంది కేంద్రం. సిన్ ప్రొడక్ట్స్ పేరుతో ఒక కేటగిరీని తయారుచేస్తుంది. ఈ ప్రొడక్ట్స్ పై కొత్తగా 35% జీఎస్టీ విధించేలా ప్రణాళికలు రూపొందిస్తుంది.తాజాగా జరిగిన జీఎస్టీ- గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ భేటీలో ఈ మేరకు ప్రతిపాదనలు వచ్చారు. మరింత మేధోమథనం తర్వాత కౌన్సిల్కి ప్రపోజల్ పంపే అవకాశం ఉంది. ఈనెల 21న జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో దీనిపై కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది.ఇక్కడే మీకో డౌట్ వచ్చి ఉంటుంది. సిన్ ప్రొడక్ట్స్ అంటే ఏంటీ అని. ఇందుకు ఉదాహరణగా సిగరెట్లు లాంటి పొగాకు ఉత్పత్తులు, కూల్డ్రింక్లను చెప్పుకోవచ్చు.ఇప్పటివరకూ వీటిపై 28% జీఎస్టీ అమలవుతోంది. గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ అభిప్రాయాలను కౌన్సిల్ ఓకే చెస్తే ఇకపై ఆ ఉత్పత్తులపై 35% జీఎస్టీ ఉంటుంది. ఈ శ్లాబ్ ఇప్పటివరకూ లేదు. సిన్ ప్రొడక్ట్స్ అని కేటగిరి తయారు చేసి దానికి ఈ ట్యాక్స్ అప్లై చెయ్యబోతున్నారు.ఇక మిగతా శ్లాబుల్లోనూ కాస్త మార్పులు చేర్పులు ఉండే అవకాశం ఉంది. ప్రస్తుతానికి దేశంలో 5%, 12%, 18%, 28% చొప్పున నాలుగు రకాలుగా జీఎస్టీ ఉంది. తాజా మార్పుల జాబితాలో కాస్టీ డ్రస్లు, కార్లు, షూస్, వాచ్లు లాంటివి.



ప్రస్తుతానికి దేశంలో 5%, 12%, 18%, 28% చొప్పున నాలుగు రకాలుగా జీఎస్టీ ఉంది. తాజా మార్పుల జాబితాలో కాస్టీ డ్రస్లు, కార్లు, షూస్, వాచ్లు లాంటివి ఉండబోతున్నాయి. ఉదాహరణకు ఇప్పటివరకూ మనం ఏ షర్ట్ కొన్నా దానికి 5% మాత్రమే జీఎస్టీ ఉంది.

# ఏడాది చివరిలో స్క్రాంబ్లర్ బైక్ పై అదిరే ఆఫర్..

దీపావళి సమయంలో కొత్త వాహనాన్ని కొనుగోలు చేయని వారికి ఇదే మంచి అవకాశం. ట్రయంఫ్ కంపెనీ భారతీయ బజాజ్ తో కలిసి రూపొందించిన స్క్రాంబ్లర్ 400ఎక్స్ మోడల్ పై ఈ ఆఫర్ ఉంది. దీనిలో భాగంగా దాదాపు రూ.12,500 విలువైన యాక్సెసరీలను అందిస్తోంది. డిసెంబర్ చివరి వరకూ మాత్రమే ఈ అవకాశం ఉంది. స్క్రాంబ్లర్ 400ఎక్స్ మోటారు సైకిల్‌ను డిసెంబర్‌లో కొనుగోలు చేసిన వారికి రూ.12,500 విలువైన యాక్సెసరీలు అందిస్తారు. వీటిలో కోటెడ్ విండ్ స్కీన్, హై మడ్ గార్డ్, లగేజ్ ర్యాక్ కిట్ తో పాటు ట్యాంక్ ప్యాడ్ ఉంటాయి. అదనంగా ట్రయంఫ్ టీ షర్టును కూడా పొందవచ్చు. ట్రయంఫ్ బైక్ ఆఫ్ రోడ్ రైడింగ్ కు చాలా అనుకూలంగా ఉంటుంది. దీనిలో 398.15 సీసీ లిక్విడ్ కూల్డ్ ఇంజిన్ ఏర్పాటు చేశారు. దాని నుంచి 39.5 బీహెచ్ పీ పవర్, 37.5 ఎన్ ఎం టార్కు విడుదల అవుతుంది. ఇంజిన్ కు 6 స్పీడ్ గేర్ బ్యాక్స్ జత చేశారు. అలాగే ఈ మోడల్ ప్లాట్ ఫాం ఆధారంగా రూపుదిద్దుకున్న స్పీడ్ 400 లో కూడా ఇదే ఇంజిన్ ఆప్షన్ ఉంది. అన్ని రకాల రోడ్లపై స్క్రాంబ్లర్ 400ఎక్స్ చాలా సులభంగా పరుగులు తీస్తుంది. బైక్ ముందు భాగంలో 43 మిమీ అప్ సైడ్ డైన్ ఫోర్కులు, వెనుక వైపు మోనోషాక్ సస్పెన్షన్ సెటప్ అమర్చారు. ముందు చక్రం 19, వెనుక చక్రం 17 అంగుళాలు ఉంటుంది. ప్రయాణ సమయంలో వేగాన్ని అదుపు చేసేందుకు ముందు, వెనుక భాగాలలో డిస్క్ బ్రేక్ సెటప్ ఉంది. బ్లాక్ / సిల్వర్ ఐస్, మాట్ ఖాకీ గ్రీన్ / ఫ్యూజన్ వైట్, కార్నివాల్ రెడ్ / ఫాంటమ్ బ్లాక్ రంగులలో విడుదలైంది. ఇటీవలే పెరల్ మెటాలిక్ వైట్ అనే కొత్త రంగులో పరిచయం చేశారు. ట్రయంఫ్ కంపెనీ నుంచి విడుదలైన స్క్రాంబ్లర్ 400ఎక్స్, స్పీడ్ 400 మోటారు సైకిళ్ల మధ్య కొన్ని తేడాలున్నాయి. స్క్రాంబ్లర్ 400 ఎక్స్ బైక్ హెడ్ లైట్ గ్రిల్, బార్ ఎండ్ లకు బదులుగా సాధారణ అద్దాలు, నకిల్ గార్డులు, బాష్ ప్లేట్లు, విగ్జాస్ట్, ఫ్రంట్ వీల్ తో అందుబాటులోకి వచ్చింది.



సస్పెన్షన్ మెరుగ్గా ఉంటుంది. రైడర్లకు ఉపయోగపడేలా డ్యూయల్ చానల్ ఏటీఎస్ సిస్టమ్ ఉంది. ఇయర్ ఎండ్ ఆఫర్ తో దీని కొనుగోళ్లు భారీగా పెరిగే అవకాశం ఉందని కంపెనీ భావిస్తోంది.

# వంద శాతం రైతు రుణమాఫీ చేయాలి

- సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు,





**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 4 (నినాదం న్యూస్) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండల కేంద్రంలో బుధవారం సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు రుణమాఫీ కానీ రైతులతో కలిసి తాహసిల్దార్ కార్యాలయం ముందు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూరు శాతం రెండు లక్షల లోపు రుణమాఫీ పూర్తయిందని అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు.కౌటాల మండలం ముత్యంపేట గ్రామీణ బ్యాంకులో 40 శాతం మందికి కూడా రుణమాఫీ పూర్తి కాలేదని, అలాగే ముఖ్యమంత్రి సొంత గ్రామం కొండారెడ్డిపల్లెలో కూడా పూర్తిస్థాయి రుణమాఫీ కాలేదని నిరూపించడానికి సిద్ధమని ఆయన అన్నారు. వెంటనే విజయోత్సవాల పేరిట సమయం వృధా చేయకుండా ప్రజా సంక్షేమం మరియు అభివృద్ధిపై దృష్టి పెట్టాలని కాంగ్రెస్ నాయకులకు హితవు పలికారు. అనంతరం ఆయన బెజ్జూర్ మండల కేంద్రంలోని బాలికల ఆశ్రమోన్నత పాఠశాలను సందర్శించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆయన సిబ్బందికి సూచించారు. పదో తరగతి విద్యార్థులు చదువులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆయన సూచించారు. అదేవిధంగా చింతల మానేపల్లి మండల కేంద్రంలో ఎమ్మెల్సీ దండేవిట్టల్ తో కలిసి కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల భాజపా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్దపల్లిలో కంపించిన భూమి

**పెద్దపల్లి, డిసెంబర్ 4(నినాదం) :** పెద్దపల్లి జిల్లా కేంద్రంతో పాటు నియోజక వర్గంలో కొన్ని సెకండ్ల పాటు భూమి కంపించింది.ఉదయం 7.27నిమిషాలకు10 సేకండ్లు భూమి కంపించడంతో ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు.జిల్లా కేంద్రంతో పాటు మండలంలోని కొన్ని గ్రామాలు కొన్ని సెకండ్ల పాటు భూమి కంపించింది. కొందరు బయంతో పరుగులు తీసారు.

## నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో ఆటల పోటీలు

**ధర్మారం డిసెంబర్ 4 (నినాదం న్యూస్) :** నెహ్రూ యువ కేంద్రం పెద్దపల్లి ఆధ్వర్యంలో శుక్రవారం రోజున నా బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ ధర్మారం మండలంలో నిర్వహించ తలపెట్టిన వాలీబాల్ కబడ్డీ టెన్నిస్ మరియు రన్నింగ్ పోటీలు జరుగుతాయని ఈరోజు నుండి ఆయా రంగాలలో ఆసక్తి ఉన్న అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, నిర్వాహకులు కోరుతున్నారు. మండలంలో ప్రతి ఒక్క క్రీడాకారుడు ఈ ఆటలలో పాల్గొని నెహ్రూ యువ కేంద్రం తరపున మెడల్స్ మరియు సర్టిఫికెట్స్ ప్రధానం చేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. నేటి నుండి 7993604489. ద్వారా కాల్ చేసి అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు.

## యువజన కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా పంజాల అరవింద్ గౌడ్



**జమ్మికుంట, డిసెంబర్ 4 (నినాదం న్యూస్) :** హుజూరాబాద్ మండలంలోని చెల్పూర్ గ్రామానికి చెందిన పంజాల అరవింద్ గౌడ్ ఇటీవల కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం జాతీయ యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రానికి ఎన్నికలు నిర్వించగా హుజూరాబాద్ అధ్యక్ష పదవికి 12 మంది పోటీ పడగా అందులో భారీ మెజార్టీ తో అరవింద్ గౌడ్ గెలుపొందారు. యువజన కాంగ్రెస్ మండల కమిటీ వైస్ ప్రెసిడెంట్ మేకల రాజ్ కుమార్ రెనికుంట్ల సందీప్ వైస్ ప్రెసిడెంట్ ఎస్సీ ఎస్టీ చల్లూరి విష్ణు వర్ధన్ వైస్ ప్రెసిడెంట్ ఓ బి సి సంపంగి అరుణ్ కుమార్ వైస్ ప్రెసిడెంట్ (మైనార్టీ) సాయిద్ సమీ ఓపెన్ కేటగిరి జనరల్ సెక్రటరీ పంజాల రాజు ఎర్రంశెట్టి అజయ్ సెక్రటరీ గంట కిరణ్ రెడ్డి అయినట్టు ఈ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అరవింద్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా పార్టీ శ్రేయస్సు పై పనిచేస్తున్న నన్ను ఇంత భారీ మెజారిటీతో గెలిపించిన యువకులకు యువకులకు కృతజ్ఞుడిగా ఉంటానని తెలుపుతూ గతంలో మండల అధ్యక్షుడుగా సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా మొదలైన ప్రస్థానం నేడు యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో నా గెలుపుకి కృషి చేసిన మిత్రులందరికీ ధన్యవాదాలు అని అన్నారు అరవింద్ గెలుపు పట్ల కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తూ అరవింద్ కి శుభాకాంక్షలు తెలిపారని వారు చెప్పారు.



ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య ఆదేశం మేరకు డి జి ఎం పర్సనల్ ఎస్ అనిల్ కుమార్ సూచనల మేరకు నిన్న జిడికె 7 ఎల్ఈపి గని లో ప్రమాదవశాత్తు మరణించిన టి. సత్యానారాయణ భార్య అరుణ కు స్పెషల్ ఎక్గ్రేషియా 15 లక్షల చెక్కును ఎక్గ్రేషియా 90 వేల చెక్కును యూనియన్ ప్రతినిధుల సమక్షంలో అందించారు.ఈ కార్యక్రమం లో డివైపిఎం శ్యామ్ ప్రసాద్,ఏరియా బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, యూనియన్ నాయకులు శ్యామ్సన్ సమక్షంలో సత్యనారాయణ కుటుంబ సభ్యులు టి అరుణ కు అందించడం జరిగింది..

## బీఆర్ఎస్, బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టులు



**సుల్తానాబాద్, డిసెంబర్ 04 (నినాదం న్యూస్):** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బుధవారం జరగబోయే ముఖ్యమంత్రి బహిరంగ సభ నేపథ్యంలో బి ఆర్ ఎస్ పార్టీ, బీజేపీ పార్టీల నాయకులను ముందస్తు పోలీసులు అరెస్టు చేశారు.నాయకులు మాట్లాడు తూ మీరు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకలు అమ లు చేయాలి అని ప్రశ్నించితే అక్రమ అరెస్టు చేయ డంమే మీ ప్రజాపాలన అని,మీరు ఎన్ని అరెస్టు చే సిన మేము మీరు ఇచ్చిన ఆరు గ్యారంటీ, 420 ప థకలుఅమలుఅయ్యేవరకు అలాగే జిల్లా వ్యాప్తం గా తాజా మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లుల వి డుదల గురించి ముఖ్యమంత్రి కి వినతి పత్రం ఇ వ్వడానికి వెళ్తున్న తాజా మాజీ సర్పంచులను అ క్రమంగాఅరెస్టుచేయడం ఏంటి అని ప్రశ్నించారు.

# అభివృద్ధి పనులకు నిధులు మంజూరు..

## - ఆనందంలో ఉదయ్ నగర్ కాలనీ వాసులు

- బైపాస్ రోడ్డుకు 82 కోట్లు.
- వంద పడకలకు 51 కోట్ల నిధులు
- పెద్దపల్లి ప్రజల చిరకాల వాంఛ బస్ డిపో



**పెద్దపల్లి రూరల్ డిసెంబర్ 4(నినాదం) :** పట్టణంలోని ఉదయ్ నగర్ కాలనీలోని పండుగ వాతావరణం నెలకొంది. పెద్దపల్లి బైపాస్ రోడ్డు నిర్మాణానికి 82 కోట్లు నిధులు విడుదల,100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి 51 కోట్ల నిధులు మంజూరు చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం ఉదయ నగర్ కాలనీవాసులు కుక్క సౌజన్య ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేసినారు.ఈ సందర్భంగా కుక్క సౌజన్య మాట్లాడుతూ,పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రజల చిరకాల వాంఛ బస్ డిపో మంజూరుకు ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు చొరవ తీసుకొని మంత్రులను ఒప్పించి పెద్దపల్లి జిల్లా అభివృద్ధి పనులకు అత్యధిక నిధులు కేటాయించినందుకు పట్టణంలోని ఉదయ నగర్ కు చెందిన ,మహిళలు వార్డు సభ్యులు పెద్దపెల్లి విజయ రమణకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు మహిళలు కాంగ్రెస్ నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# విద్యార్థి నేతల అరెస్టు

- ఏబీవీపీ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ రాజశేఖర్



**పెద్దపల్లి, డిసెంబర్04(నినాదం) :** రాష్ట్రంలో సభలు,సమావేశాలకు హాజరు కావడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భయపడుతున్నారని, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ విమర్శించారు.నిరుద్యోగుల విజయోత్సవ సభ నేపథ్యంలో బుధవారం ముఖ్యమంత్రి పెద్దపల్లి కేంద్రానికి రానుండటంతో స్థానిక ఏ.బి.వి.పి.నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ, జిల్లాలోని ఏ.బీ.వీ.పీ.నాయకులను అర్ధరాత్రి ముందస్తు అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.విద్యారంగ సమస్యలను పరిష్కరించకుండా ప్రశ్నించే గొంతులను నొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రైవేట్ పాఠశాలలకు సెలవు ప్రకటించి మరీ పాఠశాల బస్సులను ముఖ్యమంత్రి సమావేశాలకు తరలించడం ఏంటని ప్రశ్నించారు. జిల్లా విద్యాధికారి తీరు వివాదస్పదంగా ఉందని,ఒకవేళ రాజకీయాలు చేయదలుచుకుంటే ఉద్యోగానికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోవాలని సూచించారు.ప్రభుత్వ నిరంకుశత్వ ధోరణిపై అలుపెరుగని ఉద్యమాలు చేస్తామని రాజశేఖర్ ప్రకటించారు. అరెస్టయిన వారిలో నగర కార్యదర్శి అజయ్, బిజెపి నాయకులు వేల్పుల రమేష్, కుక్క వంశీ తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ వహించాలి

- డిప్యూటీ కార్యదర్శి డీ.ఎస్ వెంకన్న







**మంథని డిసెంబర్ 4 (నినాదం న్యూస్) :** విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ వహించి ఉత్తమ ఫలితాలు సాధించాలని గిరిజన సంక్షేమ గురుకుల డిప్యూటీ సెక్రెటరీ డిఎస్ వెంకన్న అన్నారు. బుధవారం మంథని మున్సిపల్ పరిదిలో గిరిజన సంక్షేమ జూనియర్ కళాశాల లో ప్రెషర్స్ డే సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వము విద్యార్థులకు డైట్ చార్జీలు పెంచడం వల్ల నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్నామని, విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ చూపాలని కళాశాలకు తల్లిదండ్రుల పేరు ప్రఖ్యాతలు నిలబెట్టాలని ఆయన పేర్కొన్నారు.వచ్చే విద్యా సంవత్సరం నుండి మంథని జూనియర్ కళాశాల కు రెండు ఒకేషనల్ గ్రూపులు పెంచుతున్నామని దీనితో ఈ ప్రాంత విద్యార్థులు న్యాయం జరుగుతుందని డిప్యూటీ కార్యదర్శి వివరించారు. అధ్యాపకులు ఉత్తమమైన విద్య అందించి పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వాలని ఆయన చెప్పారు. కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ తోడేంగ శ్రీలత మాట్లాడుతూ విద్యార్థులు అధ్యాపకుల సూచనలు పాటించి కళాశాలను ప్రథమ స్థానంలో నిలపాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన చదువు ఉన్నత శిఖరాలకు చేరుస్తుందని వారు అన్నారు. ఎవరి జీవితాలకు వారే బాధ్యులవుతారని కేవలం చదువు వల్లనే కలను సహకారం చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో లైజన్ ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాల్, డిప్యూటీ వార్డెన్ సుహానా, అధ్యాపకులు సువర్ణ,శైలజ, అరుణశ్రీ, రజిత, పిడి శ్వేత,అనిత, మరియు బోధినేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.అనంతరం గిరిజన సంక్షేమ గురుకుల డిప్యూటీ సెక్రటరీ డిఎస్ వెంకన్న ను అధ్యాపకులు ఘనంగా సన్మానించారు.

# ప్రతీ మహిళ కోటీశ్వరులు కావాలి

- అదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం
- ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి






**చౌటుప్పల్, డిసెంబరు4 (నినాదంన్యూస్):** తెలంగాణలో ప్రతి ఆడపడుచు కోటీశ్వరురాలు కావాలన్న లక్ష్యంతో తమ ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేస్తోందని మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. చౌటుప్పల్ పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయంలో బుధవారం ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మెప్మా ఆధ్వర్యంలో 15 మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాల కింద 1 కోటి 50 లక్షలను అందజేశారు. చౌటుప్పల్ పట్టణంలో ఉన్న 50 మంది వీధి వ్యాపారులకు ఒక్కొక్కరికి 50,000 చొప్పున 25, 50000 రూపాయల రుణ సదుపాయ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మహిళలను లక్షాధికారి చేసే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ పనిచేస్తోందని అన్నారు. కుటుంబంలో మహిళ బలంగా ఉంటే ఆ కుటుంబం మొత్తం బాగుంటుందని, మహిళలకు నెలకు 2500 ఇచ్చే హామీకి తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసం వల్ల కొంత ఆలస్యం అవుతుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని, వారికి ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని ఆయన తెలిపారు. మహిళా శక్తి భవనం వేయి గజాల్లో కట్టిస్తానని అన్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపులను మూసివేయించే బాధ్యత మహిళలే తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కమీషనర్ కె.నరసింహ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పబ్బు రాజు, ఉబ్బు వెంకటయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రాసేనా రెడ్డి, మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, టౌన్ అధ్యక్షుడు సుర్వి నరసింహా గౌడ్, పాలక వర్గం సభ్యులు,మేనేజర్ శ్రీధర్ రెడ్డి,మెప్మా టీఎంసీ, బి.కవిత, ఆర్పీలు,సంఘ సభ్యులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు,వీధి వ్యాపారులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా స్వల్ప భూకంపం

- రెండు సెకన్ల పాటు కంపించిన భూమి
- ఇండ్ల నుంచి బయటకు వచ్చిన జనం




**ములుగు ప్రతినిధి. (నినాదం):** జిల్లా వ్యాప్తంగా స్వల్ప భూకంపం సంబవించింది. బుధవారం ఉదయం 7.27గంటల సమయంలో రెండు సెకన్ల పాటు భూమి కంపించింది. అయితే ములుగు జిల్లా మేడారం కేంద్రబిందువుగా భూకంపం సంబవించినట్లు అధికారులు నిర్ధారించారు. మేడారం పరిసర ప్రాంతాల్లో మూడు మాసాల క్రితం బీకర గాలులకు వేలాది చెట్లు నేలమట్టమైన ప్రాంతమే భూ కంపానికి కేంద్ర బిందువుగా మారిందనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఉదయం భూమి కొన్ని సెకన్ల పాటు కంపించడంతో జిల్లాలోని ప్రజలు భయభ్రంతులకు గురై ఇండ్ల నుంచి బయటకు వచ్చారు. ఈక్రమంలో జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైనట్లు జిల్లా కలెక్టర్ ప్రకటన జారీ చేశారు. కాగా మేడారం అడవుల్లో గతంలో బీకర గాలులకు చెట్లు నేలమట్టమైన ప్రాంతాన్ని డీఎఫ్ఓ రాహుల్ కిషోర్ జావేద్, ఎఫ్డీఓ రమేష్‌లు పరిశీలించారు.

# బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు తక్షణమే ఆపాలి

- జిల్లా కేంద్రంలో హిందూ ధర్మపరిరక్షణ సమితి శాంతిర్యాలీ



**ములుగు ప్రతినిధి, (నినాదం):** బంగ్లాదేశ్‌లోని హిందువులపై దాడులను తక్షణమే ఆపివేయాలని హిందు ధర్మ పరిరక్షణ సమితి డిమాండ్ చేశారు. బుధవారం ములుగు జిల్లా కేంద్రంలో బంగ్లాదేశ్ హిందువులకు మద్దతుగా స్థానిక రామాలయం నుండి ప్రధాన రహదారికి ఇరువైపులా హిందూ ధర్మ పరిక్షణ సమితి ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హిందు ధర్మ పరిరక్షణ సమితి సభ్యులు కొండి సాంబశివుడు, గంద్రకోట కుమార్. వాంకుడోత్ జ్యోతి మాట్లాడుతూ హిందువులపై దాడులను అరికట్టి ఇస్కాన్ స్వామీజీలను వెంటనే విడుదల చేయాలని కోరారు. హిందువులు దాడి చేయడం ప్రారంభిస్తే ప్రపంచంలో ఏ ఒక్కరు మిగలరు అని కూడా వారు హెచ్చరించారు. చాలా సంవత్సరాల నుండి బంగ్లాదేశ్‌లో హిందువులపై అనేక దాడులు జరుగుతూనే ఉన్నాయని, హిందూ దేవాలయాలను ద్వంసం చేయడం, హిందూ మహిళలను అవమానపరచడం లాంటి వేలాది ఆకృత్యాలు ఇప్పటివరకు జరుగుతూనే ఉన్నాయన్నారు. గత కొన్ని నెలల క్రితం రిజర్వేషన్ల పేరుతో ఇస్లామిక్ అల్లరి మూకలు బంగ్లాదేశ్ లో హిందువులపై అనేక హింసాత్మక ఘటనలకు పాల్పడడంతో ప్రధానమంత్రి షేక్ హసీనా దేశం విడిచి భారతదేశం రావలసిన పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. ఇదే అదునుగా భావించిన ఇస్లామిక్ ఉగ్ర మూకలు హిందువులపై దాడులు హిందూ మహిళలపై ఆకృత్యాలు కొనసాగిస్తూ హిందువులను పూర్తిగా నిర్వీర్యం చేసి ఇస్లామిక్ రాజస్థాపన దిశగా అడుగులు వేస్తున్నారని వారన్నారు. హిందువుల పక్షాన పోరాడుతున్న ఇస్కాన్ స్వామీజీ కృష్ణ ప్రభుదాస్, శ్యామ్ దాస్ ప్రభువులను అక్కడి పోలీసులు అరెస్టు చేశారని స్వామీజీల పక్షాన వాదనలు వినిపించిన లాయర్ పై అతి కిరాతకంగా అల్లరి మూకల దాడి చేశాయని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా బంగ్లాదేశ్‌లోని హిందువులపై దాడులు ఆపివేయాలని వారు పేర్కొన్నారు. ఈ ర్యాలీలో హిందూ సంస్థల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# విజ్ఞాన యాత్రల పేరుతో కోట్ల రూపాయల దోపిడిని అరికట్టాలి


- చిన్నపిల్లల సెంటిమెంట్‌ను వాడుకుని సొమ్ము చేసుకుంటున్న విద్య సంస్థలు
- ఫిట్నెస్ లేని బస్సులలో చిన్న పిల్లలను హైదరాబాద్‌కు తీసుకు వెళ్తున్నారు..
- గుంజపడుగు హరిప్రసాద్ బీసీ కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు



**కరీంనగర్, డిసెంబర్ 4(నినాదం న్యూస్) :** ఆల్ఫోర్స్ విద్యాసంస్థ చేసే దోపిడిని అరికట్టాలని బీసీ కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్ కరీంనగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అల్ఫోర్స్ విద్య సంస్థ విజ్ఞాన యాత్రల పేరు మీద ప్రతి విద్యార్థి దగ్గర రెండు వేల ఒక వంద రూపాయలు వసూలు చేస్తుందని ఒక్క బస్సులో 60 మందికి పైగా విద్యార్థులను ఎక్కించి వారి దగ్గర నుండి 2100 అంటే ఒక బస్సుకు దాదాపు ఒక లక్ష ముప్పై వేల రూపాయలు వసూలు చేస్తుందని ఇలా ప్రతి సంవత్సరం వందలాది బస్సులను హైదరాబాద్ కు తీసుకెళ్లి తూతూ మంత్రంగా విజ్ఞాన యాత్రలు జరిపి ప్రతి ట్రిప్పులో 50 లక్షల రూపాయలకు పైగా ఆల్ఫోర్స్ విద్యా సంస్థ విద్యార్థుల తల్లిదండ్రుల నుండి ముక్కుపిండి వసూలు చేస్తుందని గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.ప్రతి సంవత్సరం ఈ విధంగానే విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర విజ్ఞాన యాత్ర పేరు మీద పేదల రక్తం తాగుతుందని అన్నారు. కోట్లాది రూపాయలు ఈ 15 రోజుల లోపలనే ఆల్ఫోర్స్ విద్యాసంస్థల యాజమాన్యం పిల్లల దగ్గర నుండి వసూలు చేసి ఆ డబ్బులను ఎమ్మెల్సీ ఎన్నికలకు ఖర్చు చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారని వారు అన్నారు.పిల్లలను మానసికంగా హింసిస్తే వారు విజ్ఞాన యాత్ర ఫీజు కడదామని పోతే టర్మ్ ఫీజు కూడ ఇప్పుడే కట్టాలి టర్మ్ ఫీజు ముందస్తుగా కడితేనే మీ పిల్లలను విజ్ఞాన యాత్రకు తీసుకుపోతాం అని చెప్పి పిల్లల తల్లిదండ్రుల దగ్గర దోపిడి చేస్తుంది.విజ్ఞాన యాత్ర పేరుతో పిల్లలను ఫిట్నెస్ లేని స్కూల్ బస్సులలో హైదరాబాద్ దాక తీసుకెళ్తున్నారు. ఫిట్నెస్ లేని బస్సులలో పిల్లలను హైదరాబాదుకు తీసుకు వెళ్లడం అంటే వాళ్ల ప్రాణాలతో చెలగాడం ఆడటమే అవుతుంది పిల్లల ప్రాణాలతో ఆల్ ఫోర్స్ విద్యాసంస్థ చెలగాటం మాడుతుంది జిల్లా రవాణా శాఖ అధికారి ఈ ఆల్ఫోర్స్ విద్యాసంస్థలకు ఉన్న బస్సుల పైన కూడ దృష్టి పెట్టి హైదరాబాద్ కు పర్మిట్ లేకుండా ప్రతి వారం 50 బస్సులకు పైగా పోతున్నాయి అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బీసీ కుల సంఘాల నాయకులు శ్రీరాముల రమేష్, తుల భాస్కరరావు, గర్షకుర్తి విద్యాసాగర్, పొన్నం అనిల్ గౌడ్, రయికంటి కిరణ్, జయంత్ తదితరులు పాల్గొన్నారు.

# మేడారంలో ప్రకృతి ప్రకోపం

## లక్ష చెట్లు విరిగినా...95 రోజుల్లో భూకంపం




**హైదరాబాద్, (నినాదం న్యూస్) :** పచ్చని తాడ్వాయిపై ప్రకృతి కన్నెర్ర చేసినట్లు ఉంది. సుమారు లక్ష చెట్లు కూలిన .. 95 రోజుల్లోనే.. ఆ ప్రాంతం మళ్లీ ప్రకృతి ప్రకోపానికి గురైంది. ఈ ఏడాది ఆగస్టు 31వ తేదీన వచ్చిన వర్షం, ఈదురుగాలులతో.. మేడారం అడవుల్లో సుమారు 85 వేల చెట్లు కూలాయి. దాంట్లో భారీ వృక్షాలు ఉన్నాయి. సుమారు 50 నుంచి వంద ఏండ్ల నాటి మహావృక్షాలు కూడా ఆ నాటి ప్రకృతి ప్రకోపానికి నేలరాలాయి. అయితే ఇవాళ ఆ ప్రాంతమే కేంద్రంగా భూకంపం సంభవించింది. ములుగు జిల్లాలోని మేడారం కేంద్రంగా 5.3 తీవ్రతతో భూమి కంపించింది. భూమిలో సుమారు 40 కిలోమీటర్ల లోతులో భూకంప తీవ్రత నమోదు అయ్యింది. తాడ్వాయి అడవుల్లో ఆగస్టు 31న జరిగిన ప్రకృతి బీభత్సం కారణంగా రూ.152.64 కోట్ల నష్టం వాటిల్లిందని అటవీ అధికారులు ఇటీవల అంచనా వేశారు. ఆ నాటి భారీ వర్షానికి బలమైన గాలులు తోడు కావడంతో తాడ్వాయి, ఏటూరునాగారం, గోవిందరావుపేట మండలాల్లోని అడవులకు తీవ్ర నష్టం కలిగింది. 332.02 హెక్టార్లలో 85,125 చెట్లు కూలిపోవడమో, విరిగిపోవడమో జరిగిందని అధికారులు డ్రోన్ ఫొటోలు, వీడియోల ద్వారా అంచనా వేశారు. ములుగు జిల్లాలో జరిగిన ప్రకృతి విపత్తుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సెప్టెంబర్ 11వ తేదీన తన ట్విట్టర్ అకౌంట్‌లో ఓ వీడియోను పోస్టు చేశారు. సుమారు లక్షకుపైగా చెట్లు మేడారం అడవుల్లో కూలాయని, వాతావరణ మార్పులు, పర్యావరణ సమస్యలను పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని ఆ ట్వీట్‌లో ఆయన తెలిపారు. ప్రకృతి విపత్తులను అడ్డుకోవాలంటే కలిసికట్టుగా పర్యావరణ సంరక్షణ చేపట్టాలని ఆయన ఆ ట్వీట్‌లో కోరారు. గోదావరి నది సమీపంలో ఉన్న ఈ అటవీ ప్రాంతంపై ప్రకృతి ప్రభావం ఎలా ఉందో శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. నదీ పరివాహక ప్రాంతానికి సమీపంలోనే బొగ్గు గనులు కూడా ఉన్నాయి. దీంతో భూగర్భ నిపుణులు ఈ ప్రాంత సెసిమిక్ యాక్టివిటీపై లోతుగా అధ్యయనం చేయాల్సి ఉంటుందని అంచనా వేస్తున్నారు.

## వైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో

# అన్నప్రసాద వితరణ ప్రారంభం

- మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్యకు నివాళులు అర్పించిన మంత్రి
- రాష్ట్ర రవాణా బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్




**కరీంనగర్, డిసెంబర్ 4(నినాదం న్యూస్):** కరీంనగర్ ఆర్య వైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో లో మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య మూడవ వర్ధంతి సందర్భంగా టవర్ సర్కిల్‌లో రోశయ్య చిత్రపటానికి నివాళులు అర్పించిన రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు,అనంతరం ఆర్య వైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పేదలకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు.కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంటు ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ,కరీంనగర్ అసెంబ్లీ ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్ ఇతర ముఖ్య నేతలు వైద్యుల అంజన్ కుమార్ ఎస్ఆర్ శేఖర్, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, రాచర్ల పద్మ, ముక్క భాస్కర్, జొన్నల రమేష్, ప్యాటా రమేష్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి ఎండి తాజ్ కోడాల రాహుల్ పులి ఆంజనేయులు గౌడ్ పడాల రాహుల్ శ్రావణ్ నాయక్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి అబ్దుల్ చర్ల పద్మ రెహమాన్ మల్లికార్జున రాజేందర్ ఆకారం భాస్కర్ రెడ్డి హర్ష మల్లేశం బోనాల శ్రీనివాస్ మూల రవీందర్ రెడ్డి కామ్రెడ్డి రాంరెడ్డి వెన్న రాజ మల్లయ్య కర్ర రాజశేఖర్ లింగంపల్లి బాబు ఆకుల ప్రకాష్ పొడి శెట్టి భూమయ్య మేకల నరసయ్య దన్ను సింగ్ చాడకొండ బుచ్చిరెడ్డి మార్షల్ కాసెట్టి శ్రీనివాస్ దీకొండ శేఖర్ హాజీ అందశంకర్ ఇమ్రాన్ శిల్ప వాకర్ శివయ్య శ్రీరాముల రమేష్ సిరిపురం నాగరాజు రాచకొండ ప్రభాకర్ జీడి రమేష్ వాసిమూ కోడూరు రవీందర్ గౌడ్ రాజకుమార్ కుంభాల రాజకుమార్ నెల్లి నరేష్ మంగళ విద్యాసాగర్ రూపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి సరళ రతన్ రాజు నాగుల సతీష్ పర్వత మల్లేశం గందకల్పన సుంకర గణపతి ఖాజా ఖాన్ హసీనా తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దారులు అటువైపే

- కదం తొక్కిన కాంగ్రెస్ శ్రేణులు
- ప్రణవ్ ఆధ్వర్యంలో భారీగా తరలిన హుజురాబాద్ ప్రజలు
- పెద్దపల్లిలో కాంగ్రెస్ యువ వికాస సభ
- ఉత్సాహంగా సభకు తరలివచ్చిన యువత, రైతులు



**జమ్మికుంట, డిసెంబర్ 4 (నినాదం న్యూస్):** ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పనులు తెలుపుతూ,నిరుద్యోగులు, రైతుల గురించి ఆలోచించి అటు నిరుద్యోగులకు భరోసా ఉద్యోగ నియామక పత్రాలు అందజేస్తూ,రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ అన్నారు.బుధవారం పెద్దపల్లిలో జరిగిన యువ వికాస సభకు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, జమ్మికుంట పట్టణంలోని కొత్తపల్లిలో జెండా ఊపి బస్సులను ప్రారంభిం చారు. ఈ సభకు పెద్దఎత్తున హుజురాబాద్ నుండి యువత, రైతులు, కాంగ్రెస్ శ్రేణులు బయలుదేరారు. ఈ సభతో కాంగ్రెస్ పార్టీలో మరింత జోష్ పెరిగింది. నిరుద్యోగులకు యాభై ఐదు వేల పై చిలుకు ఉద్యోగాలు ఇచ్చామని, రైతులకు రుణమాఫీ, బోనస్ ఇస్తూ మరింత బాధ్యతగా ముందుకు వెళ్తామనీ ఈ సభ ద్వారా స్పష్టమైందని తెలిపారు.రానున్న నాలుగేళ్లలో మరింత బాధ్యతగా పనిచేస్తామని తెలిపారు. పెద్దపల్లిలో నిర్వహించే సీఎం రేవంత్ రెడ్డి యువ వికాస సభకు నియోజకవర్గం నుండి భారీ ఎత్తున యువకులు కార్యకర్తలు నాయకులు స్వచ్ఛందంగా తరలి వెళ్లారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో సీఎం సభాస్థలికి తరలి వెళ్లారు. ప్రణవ్ బాబు నాయకత్వం వర్ధిల్లాలి జై కాంగ్రెస్ జై రేవంత్ జై పొన్నం నినాదాలతో నియోజకవర్గం దద్దరిల్లింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పత్తి కృష్ణారెడ్డి దేశిని కోటి సాయిని రవి పూదరి రేణుక శివకుమార్ గౌడ్ ఇల్లంతకుంట మండలం నుండి ఇంగిలే రామారావు సలీం వంగ రామకృష్ణ కనుమల రామకృష్ణ హుజురాబాద్ నుండి మండల అధ్యక్షుడు కొల్లూరు కిరణ్ మహిళా అధ్యక్షురాలు పుష్పలత ఇల్లంతకుంట మహిళా అధ్యక్షురాలు కోడెం రజిత కాంగ్రెస్ పార్టీ నాయకులు దొంత రమేష్ సోషల్ మీడియా వారియర్స్ మిడిదొడ్డి రాజు పాతకాల అనిల్ సామల రాజిరెడ్డి పాల్గొన్నారు.




# నెరవేరిన ఏజెన్సీ ప్రజల చిరకాల స్వప్నం...

### ఏటూరు నాగారంకు ఆర్టీసీ డిపో మంజూరు - ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం - హర్షం వ్యక్తం చేసిన మంత్రి సీతక్క

**ములుగు ప్రతినిధి, (నినాదం):** ఏజెన్సీ ప్రజల చిరకాల స్వప్నం ఎట్టకేలకు నెరవేరిందని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. ములుగు జిల్లా ఏటూరు నాగారంకు ఆర్టీసీ బస్ డిపో మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం సచివాలయంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రవాణా శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్‌లను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ములుగు జిల్లా ఏర్పాటైన తర్వాత ఏజెన్సీ ప్రాంతంలో ఆర్టీసీ డిపో ఏర్పాటుపై ప్రభుత్వానికి విన్నవించిన వెంటనే మంజూరీ చేసిందన్నారు. ఈ మేరకు బస్ డిపో మంజూరీ చేసినట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, అతితర్వలోనే ఆర్టీసీ బస్ డిపో నిర్మాణానికి శంఖుస్థాపన జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఏజెన్సీ ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఆర్టీసీ బస్ డిపో మంజూరీ చేయడం సంతోషంగా ఉందని, మారుమూల ప్రాంతాలకు రవాణా వ్యవస్థ మెరుగుపడి ప్రజల ఇబ్బందులు తొలగిపోతాయని ఆమె పేర్కొన్నారు. ఆమె వెంట ములుగు డిసిసి అధ్యక్షులు పైడాకుల అశోక్‌తో పాటు తదితరులు ఉన్నారు.



# జాట్ మాస్ ఫీస్ట్

## గోపీచంద్, సన్నిడియోల్ ఇంట్రెస్ట్ న్యూస్



టాలీవుడ్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని బీటౌన్ డెబ్యూ ఇస్తున్నాడని తెలిసిందే. బాలీవుడ్ స్టార్ యాక్టర్ సన్నీడియోల్ హీరోగా ఎస్‌డీజీఎంగా రాబోతున్న ఈ చిత్రానికి జాట్ టైటిల్‌ను ఫైనల్ చేశారు. మైత్రీ మూవీ మేకర్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. ఇప్పటికే మాస్ ఫీస్ట్ లోడింగ్ అంటూ మేకర్స్ లాంచ్ చేసిన అనౌన్స్‌మెంట్ పోస్టర్ ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది. బుధవారం సాయత్రం 4:05 గంటలకు ఎక్జయిటింగ్, భారీ అనౌన్స్‌మెంట్ అంటూ కొత్త లుక్ విడు దల చేశారు. ఈ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ మూవీలో బీటౌన్ స్టార్ యాక్టర్ రణ్‌దీప్ హుడా కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ మూవీకి టాలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ థమన్ సంగీతం అందిస్తున్నారు. రిషి పంజాబి సినిటోగ్రాఫర్ కాగా.. అవినాష్ కొల్ల ప్రొడక్షన్ డిజైనర్‌గా పని చేస్తున్నారు. కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ సినిమాకు సంబంధించి మరిన్ని వివరాలపై మేకర్స్ రాబోయే రోజుల్లో క్లారిటీ ఇవ్వనున్నారు.

### డౌట్ ఎందుకు..?

## నేను ఆ బ్యాచ్ కాదు..

### నెటిజన్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చిన నిధి అగర్వాల్



నిధి అగర్వాల్ 2014 యమహా ఫాసినో మిస్ దివాలో ఫైనల్స్ వరకి వచ్చింది. ఆతర్వాత 2017లో టైగర్ ష్రాఫ్ హీరోగా వచ్చిన మున్నా మైఖేల్ నిధి అగర్వాల్ తొలిచిత్రం. 2018లో సవ్యసాచి సినిమాతో తెలుగు సినిమారంగంలోకి ప్రవేశించింది. బాలీవుడ్ నుంచి చాలా మంది హీరోయిన్స్ టాలీవుడ్‌లో సినిమాలు చేసిన విషయం తెలిసిందే.. అలా వచ్చిన వారిలో నిధి అగార్వల్ ఒకరు. బాలీ వుడ్‌లో మున్నా మైఖేల్ అనే సినిమాలో నటిం చింది ఈ అమ్మడు. ఆతర్వాత 2018లో వచ్చిన సవ్యసాచి సినిమాతో తెలుగులోకి అడు గుపపెట్టింది. అక్కినేని యంగ్ హీరో నాగ చైతన్య నటించిన ఈ సినిమా ఆశించిన స్థాయి లో విజయం సాధించలేకపోయింది. ఆతర్వాత నాగచైతన్య తమ్ముడు అఖిల్ తో కలిసి సినిమా చేసింది. వెంకీ అట్లూరి దర్శకత్వంలో మిస్టర్ మజ్ను సినిమాలో నటించింది. కానీ ఈ సినిమా కూడా నిరాశపరిచింది. ఇక 2019లో వచ్చిన ఇస్మార్ట్ శంకర్ సినిమాతో హిట్ అందుకుంది. పూరిజ గన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో నిధి తన అందాలతో ఆకట్టుకుంది. ఈ సినిమాలో తన నటనతో పాటు అందంతోనూ ఆకట్టుకుంది ఈ అమ్మడు. ఇస్మార్ట్ శంకర్ సినిమా తర్వాత ఈ చిన్నదనికి వరుస అవకాశాలు వచ్చాయి. అలాగే తమిళ్ లోనూ అవకాశాలు అందుకుంది. తమిళ్ లో శింబు, జయం రవి సరసన సినిమాలు చేసింది ఈ అమ్మడు. అలాగే మహేష్ బాబు మేనల్లుడు అశోక్ సిని మాలో నటించింది. ఇక ఇప్పుడు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సినిమాలో అవకాశం అందుకుంది. హరి హరవీరమల్లు సినిమాలో ఈ ముద్దుగుమ్మ నటిస్తుంది. ఇదిలాఉంటే తాజాగా నిధి అగర్వాల్ నెటిజన్ కు దిమ్మతిరిగే కౌంటర్ ఇచ్చింది.






# ఎప్పుడొచ్చామన్నది కాదు అన్నయ్యా..

## పవన్‌తో డైరెక్టర్ సుజిత్ ఓజీ సినిమా



ఎప్పుడొచ్చామన్నది కాదు అన్నయ్యా.. పోకిరి సినిమాలోని ఈ డైలాగ్ ఎంత పాపులర్ అయ్యిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. చాలా రోజుల తర్వాత ఈ డైలాగ్‌ను మరోసారి గుర్తు చేస్తున్నాడు యంగ్ డైరెక్టర్ సుజిత్. ఏ సినిమా అప్‌డేట్ అయినా షేర్ చేసే ప్లాట్ ఫాంలలో ప్రత్యేకించి చెప్పుకోవాల్సింది సోషల్ మీడియా. ఇటీవల కాలంలో సాధారణంగా హీరోలు, డైరెక్టర్లు తమ తమ సినిమాలకు సంబంధించిన అప్‌డేట్స్‌ను నెట్టింట షేర్ చేస్తూ అభిమానులను ఖుషీ చేస్తుంటారని తెలిసిందే. అయితే నెట్టింట (ఎక్స్‌లో)అకౌంట్ లేకున్నా సూపర్ క్రేజ్ ఉన్న అతికొద్ది యువ దర్శకుల్లో టాప్‌లో ఉంటాడు సుజిత్. రన్ రాజా రన్ సినిమాతో డైరెక్టర్‌గా ఎంట్రీ ఇచ్చిన ఈ తెలుగు దర్శకుడు ప్రభాస్‌తో సాహో తెరకెక్కించి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచాడు. ప్రస్తుతం పవన్ కల్యాణ్‌తో ఓజీ తెరకెక్కిస్తూ హాట్ టాపిక్‌గా నిలుస్తున్నాడు. మొత్తానికి ఫైనల్‌గా అభిమానులతో నేరుగా టచ్‌లోకి వచ్చేందుకు ట్విటర్‌లోకి ఎంట్రీ ఇచ్చేశాడు సుజిత్. ఎక్స్ అకౌంట్ కవర్‌ఫొటోపై ఓజీ స్టిల్‌ను పెట్టుకొని అభిమానుల్లో నయా జోష్ నింపుతున్నాడు సుజిత్. ఈ సందర్భంగా సుజిత్‌కు గ్రాండ్ వెల్‌కమ్ చెబుతున్నారు మూవీ లవర్స్, నెటిజన్లు. ఇంతకీ ఎక్స్ ఖాతాలో సుజిత్ ఫస్ట్ పోస్ట్ ఏం పెడతాడన్నది మాత్రం సస్పెన్స్‌లో పెట్టేశాడు. ఇదిలా ఉంటే మరోవైపు ఓజీ సినిమాతో ఎప్పుడొచ్చామన్నది కాదు అన్నయ్యా.. బుల్లెట్టు దిగిందా లేదా అనే డైలాగ్‌ను ఫుల్ ఫిల్ చేస్తాడని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు మూవీ లవర్స్.

## నెత్తుడి పిడికిలి బిగించిన చిరంజీవి

### శ్రీకాంత్ ఓదెలతో సినిమాకు గ్రీన్ సిగ్నల్

సినిమా నినాదం



ప్రస్తుతం విశ్వంభర సినిమాతో బిజీగా ఉన్నాడు టాలీవుడ్ స్టార్ యాక్టర్ చిరంజీవి. సోషియా ఫాంటసీ నేపథ్యంలో వస్తోన్న ఈ సినిమా షూటింగ్ దశలో ఉండగా.. మరోవైపు దసరా ఫేం శ్రీకాంత్ ఓదెలతో సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశాడు. అలా అప్‌డేట్ ఇచ్చేశారో లేదో..? సినిమా ఉండబోతుందోనని ఎక్జయిటింగ్‌గా ఎదురు చూస్తున్న అభిమానులకు స్టన్నింగ్ ఫొటోతో క్లారిటీ ఇచ్చేశాడు డైరెక్టర్.మెగాస్టార్ చిరంజీవితో పిడికిలి బిగించిన స్టిల్‌ను షేర్ చేశాడు. బ్యాక్‌డ్రా ప్‌లో చిరు, శ్రీకాంత్ ముఖాలను కనిపించకుండా.. నెత్తుటితో పిడికిలి బిగించిన స్టిల్‌ను హైలెట్ చేస్తూ తీసిన ఫొటోను ఎక్స్‌లో పోస్ట్ చేశాడు. సినిమా వయోలెన్స్‌గా (హింసాత్మకంగా) ఉండబోతుందని ట్వీట్ చేశాడు. ఒక్క స్టిల్‌తో సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తున్నాడు. శ్రీకాంత్ ఓదెల ఓ వైపు నానితో రెండో సినిమాను డైరెక్ట్ చేస్తూనే.. మరోవైపు మెగాస్టార్ సినిమాను లైన్‌లో పెట్టి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తున్నాడు. హై బడ్జెట్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ మూవీని ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మించబోతున్నారు. ఈ ప్రాజెక్టులో చిరంజీవిని చాలా ఫ్రెస్ లుక్‌తో నయా అవతార్‌లో చూపించబోతున్నాడట.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741